తెలుగు జాతీయ దినపత్రిక


# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ : fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

9-9-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 221 పేజీలు : 10+4 వెల : 6.50

## ప్రపంచానికి స్వస్థత, సామరస్యత, విశ్వాసం అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ

G20 भारत 2023 INDIA

वसुधैव कुटुम्बकम्

ONE EARTH • ONE FAMILY • ONE FUTURE

భారతదేశ G20 అధ్యక్షతన, **60 కి పైగా ప్రదేశాల్లో దాదాపు 200 సమావేశాలు జరిగాయి,** తిరిగి అభివృద్ధిని ప్రపంచ ఎజెండాలో తెర పైకి తీసుకువచ్చాయి.

ప్రపంచానికి ఉజ్వల భవిష్యత్తును అందించేందుకు ఇప్పుడు, **20 సభ్య దేశాల, 9 అతిథి దేశాల, 14 అంతర్జాతీయ సంస్థల,** నాయకులు, ప్రతినిధులు, అధిపతులు న్యూఢిల్లీలోని G20 శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనేందుకు వచ్చారు.

- **ఒకే భూమిగా హరిత కార్యక్రమాలను ప్రోత్సహించడం**
- **ఒకే కుటుంబంగా సమ్మిళిత వృద్ధిని ప్రోత్సహించడం**
- **ఒకే భవిష్యత్తు దిశగా సాంకేతికను సమన్వయం చేయడం**

"మానవాళి శ్రేయస్సే పరమావధిగా ప్రపంచీకరణకు కొత్త నమూనాను రూపొందించడానికి మనం కలిసికట్టుగా పని చేద్దాం."


**శ్రీ నరేంద్ర మోదీ,** భారత ప్రధాన మంత్రి



CBC 14126/13/0005/2324



శుక్రవారం ఢిల్లీ వచ్చిన బంగ్లా ప్రధాని హసీనాకు స్వాగతం పలుకుతున్న కళాకారులు



శుక్రవారం ప్రధాని మోడీతో భేటీ అయిన మారిషస్‌ప్రధాని ప్రవింద్ జగన్నాథ్

# జి-20కి అంతా రెడీ

>> ఫోసా, టర్కీ అధ్యక్షుడు రిసిప్ తయ్యిప్ ఎర్డోగాన్‌లు భారత్‌కు చేరుకున్నారు. కాగా ఈసదస్సుకు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ హాజరుకావడంలేదు. చైనా బృందానికి ప్రీమియర్ లీక్వియాంగ్ నేతృత్వంవహిస్తున్నారు. అలాగే వ్లాదిమిర్‌పుతిన్‌కూడా ఈ సదస్సుకు హాజరుకావడంలేదు. అంతర్జాతీయ కోర్టు ఆయనపై జారీచేసిన అరెస్టు వారంట్ ఇందుకు కారణమని తెలుస్తోంది. పుతిన్‌కు బదులుగా రష్యా విదేశాంగమంత్రి సెర్గీ లావ్రోవ్ పాల్గొంటున్నారు. స్పెయిన్ అధ్యక్షుడు పెడ్రో సాంచెజ్‌కు కోవిడ్ సోకడంతో రావడంలేదని ధృవీకరించారు. మెక్సికో అధ్యక్షుడు ఆండ్రెస్ మాన్యుయెల్ లోపెజ్‌ఒబ్రడార్‌కూడా రావడంలేదు. జి20 సభ్యదేశాల ప్రతినిధులతో పాటు ఈసారి ప్రత్యేక ఆహ్వానితులుగా బంగ్లాదేశ్, నెదర్లాండ్స్, నైజీరియా, ఈజిప్టు, మారిషస్, ఒమన్, సింగపూర్, స్పెయిన్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ దేశాల ప్రతినిధులు అధినేతలు హాజరవుతున్నారు. అలాగేప్రపంచబ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్యనిధి, ఐక్యరాజ్యసమితి ప్రతినిధులు కూడా ఈ సదస్సులో పాల్గొంటుండటం విశేషం. దాదాపుగా 40 మంది అధినేతలు, ప్రముఖులు మొత్తం సిబ్బందితోకలిపి సుమారు పదివేలమందికిపైగా ఈరెండురోజులపాటు ఢిల్లీలోజరిగే జి20 సదస్సులో పాల్గొంటున్నారు. గత ఏడాదినుంచే కార్యాచరణను షురూచేసిన భారత్ జి20 సదస్సు నిర్వహణనుప్రతిష్టాత్మకంగా తీసుకుంది. కేంద్ర మంత్రులు, కార్యదర్శులకు ప్రత్యేక బాధ్యతలు అప్పగించి వేరువేరు విభాగాల పర్యవేక్షణకు నియమించారు. షెర్పాల సదస్సుకు మాత్రం నీతి ఆయోగ్ మాజీ కార్యదర్శి అమితాబ్ కాంత్ కీలకంగా వ్యవహరించారు. సదస్సులో ఈసారి ఆఫ్రికా కూటమి 55 దేశాల సభ్యత్వం చర్చకు వస్తుందన్నది సమాచారం. అదేజరిగితే యూరోపియన్‌కూటమితోపాటు ఇకపై ఆఫ్రికా కూటమి కూడా చేరుతుంది. అయితే ఇందుకు అగ్రరాజ్యాల సమ్మతికూడా అవసరం. డిజిటల్ అక్షరాస్యతను పెంపొందించేందుకుగాను సదస్సులో డిజిటల్ యుపిఐ లావాదేవీల కార్యాచరణతోపాటు, ఉగ్రవాదంపై సమిష్టిపోరు, వాతావరణ మార్పులకు కార్యాచరణ వంటివి కీలకంగా చర్చకురానున్నాయి. సదస్సులో ఉక్రెయిన్‌రష్యా యుద్ధం అంశం కూడా ప్రస్తావనకు వస్తుందని అంచనా. భారత్‌కు చేరుకున్న అమెరికా అధ్యక్షుడు జోబైడెన్‌తో ప్రధానిమోడీ భేటీ అయ్యారు. మోడీ తన నివాసంలో అమెరికా అధ్యక్షుడికి ప్రైవేటు విందు ఇచ్చారు. మోడీ సన్నిహితులతోపాటు బైడెన్‌తో వచ్చిన ప్రతినిధిబృందం మాత్రమే ఈ విందుకు హాజరయింది. ఆహూతులకు ఎక్కడా ఆతిథ్యంలోపం లేకుండా మోడీ ప్రభుత్వం పటిష్టమైన ఏర్పాట్లుచేసింది. విదేశీ అతిథులకోసం బంగారు, వెండి పళ్లాలు, ఇతర ఉపకరణాలను ప్రత్యేకంగా తయారుచేయించి సిద్దంచేసింది. సదస్సు జరిగే ప్రగతిమైదాన్ ప్రధాన ద్వారం వద్ద అతిపెద్ద నటరాజ విగ్రహాన్ని ప్రదర్శనకు పెట్టింది. మొత్తం 1.40 లక్షలమంది బందోబస్తుకు నియమితులయ్యారు. ఎన్ఎస్‌జి, ఎస్‌పిజి, ఇంటెలిజెన్స్, ఆర్మీ, పారామిలిటరీ, ఇతర కేంద్ర రిజర్వుబలగాలు కూడా ఇందుకు నియమితులయ్యారు. ఎయిర్‌పోర్టువద్దప్రత్యేక కారిడార్లు ఏర్పాటుచేసిన సంగతి తెలిసిందే. సాంప్రదాయ నృత్యాలతో విదేశీ అతిథులను ఆహ్వానించే ఏర్పాట్లుచేసారు. చిరుధాన్యాలతో తయారయిన వంటకాలు, భారతీయ సాంప్రదాయ వంటలను అతిథులకు విందులో ఏర్పాటుచేసారు. ప్రతిముఖ్యకూడలివద్ద అగ్నిమాపక శకటాలను సిబ్బందిని సిద్దంచేసారు. ఇందుకోసం సుమారు 300కుపైగా వాహనాలు రెడీ అయ్యాయి. అలాగే ప్రముఖల కాన్వాయ్‌కు ట్రాఫిక్ ఇక్కట్లు లేకుండా మొత్తం ఆంక్షలుప్రకటించారు. అలాగే ఢిల్లీలో అన్ని విద్యాసంస్థలకు మూడురోజులు శెలవులు ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వ, రాష్ట్రప్రభుత్వ కార్యాలయాలకు సెలవులు ప్రకటించారు.ప్రైవేటు కార్పొరేట్ సంస్థల ఉద్యోగులకు వర్క్‌ఫ్రంహోమ్ అనుమతినిచ్చారు. అలాగేప్రముఖులందరూ బస ఏర్పాట్లుకూడా పూర్తిచేసారు. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్‌కు ఐటిసి మౌర్యలో ఏర్పాట్లుచేసారు. అలాగే వివిధ దేశాధినేతలకు సైతం ఈ ఏర్పాట్లు చకచకా పూర్తిచేసారు.

# సవాళ్లు అడ్డుకోలేవు..

>> భవన్ మధ్య ఎలాంటి గ్యాప్ లేదని... రెండు చాలా దగ్గరగా ఉన్నాయని వివరించారు. సిఎం కెసిఆర్ ఆహ్వానం మేరకు సచివాలయం వెళ్లానని, తాను తన మార్గంలో వెళ్తున్నానని పేర్కొన్నారు. గ్యాప్ ఎన్ని కిలోమీటర్లు, ఎన్ని మీటర్లు ఉందన్నది పట్టించుకోనని, తాను ప్రభుత్వంతో పోరాడడం లేదని, తమ మధ్య అభిప్రాయ భేదాలు మాత్రమే ఉన్నాయనిచెప్పారు. కొన్ని బిల్లుల్లో లోపాల్ని గుర్తించి వెనక్కు పంపానని, ఇందులో ఎలాంటి రాజకీయం లేదని స్పష్టం చేశారు. ఆర్టీసీ బిల్లుపై తనకు కొన్ని అభిప్రాయాలు ఉన్నాయని పేర్కొన్నారు. కార్మికుల సమస్యలను గవర్నర్ ప్రస్తావిస్తే ప్రభుత్వం స్పందిస్తున్నదన్నది... తన భావనగా తెలిపారు. ఐదో ఏడాదిలోకి అడుగుపెడుతున్న సందర్భంగా మీరు అందించిన ప్రేమకు ధన్యవాదాలు.. గవర్నర్‌గా నా పదవీ కాలంలో ఈ రోజు ముఖ్యమైన మైలు రాయి. నేను తెలంగాణ గవర్నర్‌గా పదవి స్వీకరించినప్పుడు నా బాధ్యతను గుర్తుచేసుకున్నాను. తొలి మహిళా గవర్నర్‌గా బాధ్యతలు నిర్వహించడం, మీ అందరితో కలిసి పనిచేయడం గౌరవంగా భావిస్తున్నాను' అంటూ తెలుగులో మాట్లాడారు. ప్రజల కోణంలోనే ఆలోచిస్తాను... గవర్నర్ కోటా ఎమ్మెల్సీలకు కొన్ని ప్రాధాన్యాలు అవసరం,రాజకీయ నామినేషన్ కారాదని చెప్పారు. ఇప్పుడు వచ్చిన ప్రతిపాదనలు సరిపోతాయా... లేదా అన్నది పరిశీలించేందుకు కొంత సమయం కావాలన్నారు. గవర్నర్ చేసే ప్రతి దానికి కారణం ఉంటుందని తెలిపారు. జిల్లాకు ఒక మెడికల్ కాలేజ్ విషయంలో కొంత వివాదం ఉందని, నిర్దిష్ట గడువులోగా రాష్ట్రం నుంచి ప్రతిపాదనలు వెళ్లలేదని కేంద్రం అంటోందని చెప్పారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల మధ్య కూడా మంచి సంబంధాలు ఉండాలని పేర్కొన్నారు. తెలంగాణ మెడికల్ హబ్ కావాలని అనడం లేదని... వాటిలో కొన్ని లోపాలున్నాయని... దీనిపై తాను రాజకీయంగా ఆలోచించడం లేదన్నారు. స్నేహ పూర్వకంగా ఉంటే రాష్ట్రానికి ఇంకా మంచి చేయగలమని స్పష్టం చేశారు. తాను ఉత్తర్వంగా పని చేస్తానని, ప్రభుత్వం నుంచి ప్రతి ఒక్కరికి మంచి జరగాలన్నది తన అభిమతమని తెలిపారు. గతంలో దీనిపై ఆమెకు కొన్ని అనుమానాలు ఉండేవని, సిఎం కెసిఆర్‌కు చాలా రాజకీయ అనుభవం ఉందని... ఆయన్ను చూసి చాలా నేర్చుకున్నానని వివరించారు. అలాగే రాజకీయ లబ్ధికోసం సనాతన ధర్మాన్ని కించపరిచే వ్యాఖ్యలు తగవని... ఏ వర్గంపై వివక్ష తగదని ఆరోపించారు. కొన్ని పండగలకు తమిళనాడులో కనీసం శుభాకాంక్షలు చెప్పరని పేర్కొన్నారు. వన్ నేషన్ వన్ ఎలక్షన్ మంచిదేనని, జమిలి ఎన్నికలను పూర్తి స్థాయిలో సమర్థిస్తానని స్పష్టం చేశారు. పదేపదే ఎన్నికలకు అయ్యే వ్యయంతో అన్ని రాష్ట్రాల్లో విద్యను అందించవచ్చని గవర్నర్ తమిళిసై తెలిపారు. ఆర్టీసీ బిల్లుకు సంబంధించి పది సిఫార్సులను చేశానని, దీనిపై న్యాయశాఖ నుంచి ఫైల్ గురువారమే రాజ్‌భవన్‌కు అందిందని తెలిపారు. తాను చేసిన సిఫార్సులను పరిగణలోకి తీసుకున్నారా లేదా అన్నది చూడాలన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుపై అందరూ ఏకాభిప్రాయానికి రావాల్సిన అవసరం ఉందన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందాలని కోరారు. అయితే ఈ విషయంలో కొందరు ఆకస్మాత్తుగా ఎందుకు మాట్లాడుతున్నారన్న విషయం తాను మాట్లాడనని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఉద్దేశించి పేర్కొన్నారు. చిన్నప్పటి నుంచి భారతదేశం,భారత్ అనడం ఎంతో గర్వంగా ఉందని, తమిళ సాహిత్యంలో భారత్ పదం ఉందేదన్నారు. గవర్నర్ బాధ్యత ఏంటో తనకు తెలుసునని, అలాగే తాను కూర్చున్న పదవి విలువ తెలుసునని చెప్పారు. సామాజిక మాధ్యమాల్లో రాజకీయ విమర్శలను తాను పట్టించుకోనన్నారు. రాజకీయాల్లో అనేక అంశాలు ఉంటాయని, రాజకీయాల్లో మజల్ పవర్-మనీ పవర్ అనేది తాను పట్టించుకోనని వివరించారు.

## రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి పదవీకాలం పొడిగింపు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, సెప్టెంబర్8:** రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి పదవీ కాలాన్ని మరో సంవత్సరం పాటు పొడిగిస్తూ తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు శుక్రవారం పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా ఆదేశాలు జారీచేశారు. 2020 సెప్టెంబర్ 9న రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌గా నియమితులయ్యారు. ఆయన పదవీ కాలం శుక్రవారంతో ముగియ నుండటంతో మరో సంవత్సరం పాటు పదవీకాలాన్ని పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# బిజీబిజీ మోడీ

>> పాల్గొననున్నారు. ఆదివారం ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్‌తో ప్రధాని మోడీ లంచ్ మీటింగ్ నిర్వహించనున్నట్లు అధికా రిక వర్గాలు పేర్కొన్నాయి. ఆ తర్వాత కెనడా ప్రధానితో కొంతసేపు ముచ్చటించనున్నారు. తుర్కియే, యూఎఇ, దక్షిణ కొరియా, కొమొ రోస్, ఇయు, ఇసి, బ్రెజిల్, నైజీరియా దేశాల నేతలతోనూ ప్రధాని మోడీ ద్వైపాక్షికంగా భేటీ కానున్నట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. సెప్టెంబరు 9,10 తేదీల్లో జరిగే జి 20 దేశాధినేతల శిఖరాగ్ర సదస్సుకు సర్వం సిద్ధమైంది. ఇందుకోసం పలు దేశాల అధినేతలు, అంతర్జాతీయ సంస్థల ప్రతినిధుల రాకతో ఇప్పటికే ఢిల్లీలో సందడి మొదలైంది. ఈ సమావేశంకోసం దేశ రాజధాని అత్యంత కట్టుదిట్ట మైన భద్రతా వలయంలో ఉంది. గత ఏడాది కాలంగా జి 20కి అధ్యక్షత వహిస్తున్న భారత్ ఈ సమావేశంలో ఆ బాధ్యతలను బ్రెజిల్‌కు అప్పగించనుంది.

# ఎంపి మాగుంట

>> లకు కీలక సమాచారం అదించారని తెలిసింది. ఈ కేసులో ఇప్పటి వరకు అప్రూవర్లుగా మారిన వారంతా సౌత్ గ్రూప్‌కు చెందిన వారే అధికంగా వుండడం గమనార్హం. ఈ కేసులో తీవ్రమైన అభియోగాలు ఎదుర్కొంటున్న ఇండో స్పిరిట్ కంపెనీల్లో కీలక భాగస్వామ్యం మాగుంట శ్రీనివాసులు రెడ్డిదే కావడం గమనార్హం. ఇదే కేసులో మాగుంట శ్రీనివాసులు రెడ్డి తనయుడు మాగుంట రాఘవ రెడ్డి అప్రూవర్‌గా మారడం తెలిసిందే. అంతకు ముందు అర బిందో ఫార్మ డైరక్టర్ శరత్‌చంద్రా రెడ్డి కూడా అప్రూవర్‌గా మారారు. రాఘవరెడ్డి, శరత్‌చంద్ర రెడ్డిలు వెల్లడించిన వివరాల ఆధారంగా ఈడీ అధికారులు లిక్కర్ స్కాంలో అనేక మందిని విచారించారు. ఈ కేసులో హైదరాబాద్ నుంచి ఢిల్లీకి ఛార్టెడ్ ఫ్లైట్‌లో నగదు తరలింపుకు సంబంధించి ఈడీ ఎక్కువగా దృష్టి సారించిందని తెలిసింది.

# మోడీ, బైడెన్ భేటీ

>> ఒప్పందాలపురోగతిపైనా చర్చించారు. భేటీ అనంతరంప్రధానిమోడీ ట్వీట్‌చేసారు. లోక్‌కల్యాణ్ మార్గ్‌లోకి బైడెన్‌ను ఆహ్వానించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. బైడెన్‌తో భేటీ ఫలప్రదంగా సాగిందన్నారు. ఇరుదేశాల ఆర్థిక, ప్రజాసంబంధాలపై చర్చలుజరిపామన్నారు. రెండుదేశాలమధ్య పలు ఒప్పందాలుజరిగాయి. అమెరికా నేషనల్ సైన్స్ ఫౌండేషన్, భారత బయోటెక్నాలజీ విభాగం మధ్య బయోటెక్నాలజీ, బయో మాన్యుఫ్యాక్చరింగ్ ఆవిష్కరణల్లో సహకారం. శాస్త్రీయ సాంకేతికపరిశోధనల్లో రెండుదేశాలు కలిసి పనిచేయడం, సెమీ కండక్టర్ల పరిశోధన భవిష్యత్ తరం కమ్యూనికేషన్ వ్యవస్థపై సహకారం, సైబర్‌సెక్యూరిటీ, రవాణా వ్యవస్థ గ్రీన్‌టెక్నాలజీ రంగాల్లో సహకనఆరం, భద్రత టెలికమ్యూనికేషన్స్ రంగాల్లోపరస్పం సహకారం, భారత్ 6జి అలయన్స్, నెక్స్ట్ జీ అలయన్స్ మధ్య అవగాహన, సెమీకండక్టర్ల గొలుసు సరఫరా, మైక్రోచిప్ టెక్నాలజీసహకారం, వివిధ రంగాల్లోపరిశోధనలు అభివృద్ధికి 300 మిలియన్ డాలర్ల పెట్టుబడులకు అంగీకారం, ఐదేళ్లలో అధునాతన మైక్రో డివైస్‌లో 400 మిలియన్ డాలర్ల పెట్టుబడులకు అంగీకారం.

## వారం - వర్జ్యం

**9-9-2023 శనివారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
నిజ శ్రావణ మాసం, వర్షఋతువు, కృష్ణ పక్షం
దశమి రా.7.18; ఆరుద్ర మ.2.26
వర్జ్యం రా.3.46-5.33
దుర్ముహూర్తం ఉ.5.56-6.45
శుభ సమయం ఉ.8.00-8.40
రాహుకాలం ఉ.9.00-10.30 వరకు

**SINGAM KUIL ORANGE FRIDAY**
DrawDate on:08/09/23

| DAY - SINGAM SERIES Dr No:203 | DAY - KUIL SERIES Dr No:203 |
|---|---|
| 1st Prize Rs.100000/- 316132 | 1st Prize Rs.100000/- 782954 |
| 2nd Prize Rs.7000/- 85968 | 2nd Prize Rs.7000/- 11415 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 06327 08903 29163 57680 58028 | 06364 09382 12332 20949 23428 |
| 63558 69994 81109 81802 84977 | 50592 56686 70651 76696 97268 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0318 1417 1513 2341 3959 4031 4863 | 0338 0398 1091 2146 3216 4234 4290 |
| 4890 6893 7198 | 6376 7026 7524 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0160 0371 2312 2892 3250 3459 5259 | 0335 2445 2518 2582 3318 4324 7822 |
| 5607 6512 7017 | 8577 8654 9648 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0095 1081 2503 4685 6187 7845 9042 | 0031 1905 3310 4603 6047 7419 8852 |
| 0102 1257 2660 4885 6254 7936 9137 | 0318 1958 3376 4778 6092 7456 8993 |
| 0205 1374 2679 4985 6355 8400 9351 | 0448 2114 3456 4857 6121 7468 9020 |
| 0364 1426 2826 5035 6498 8427 9419 | 0671 2411 3535 4865 6136 7654 9142 |
| 0390 1510 2974 5154 6548 8435 9461 | 0980 2637 3570 4945 6379 7681 9201 |
| 0482 1530 2999 5199 6566 8592 9548 | 1094 2753 3624 5036 6450 7869 9311 |
| 0510 1587 3286 5262 6749 8646 9587 | 1130 2933 3665 5055 6642 8094 9630 |
| 0516 1606 3375 5263 6902 8719 9646 | 1158 2970 3676 5157 6816 8241 9690 |
| 0557 1891 3546 5305 7011 8729 9709 | 1215 3081 3745 5198 6891 8244 9810 |
| 0592 1905 3632 5389 7035 8810 9781 | 1275 3120 3914 5269 6913 8250 9836 |
| 0595 1964 3681 5548 7103 8816 | 1296 3182 4099 5532 7171 8389 |
| 0706 1987 3716 5590 7378 8821 | 1383 3214 4294 5834 7262 8470 |
| 0766 2138 3743 5985 7593 8835 | 1634 3218 4362 5904 7320 8674 |
| 0909 2354 3977 6117 7594 8871 | 1660 3238 4388 5965 7322 8686 |
| 1048 2372 4378 6176 7637 9023 | 1667 3268 4591 6003 7326 8798 |

**ROSA DEAR GOLD FRIDAY**
DrawDate on:08/09/23

| DAY - ROSA SERIES Dr No:203 | DAY - DEAR SERIES Dr No:203 |
|---|---|
| 1st Prize Rs.100000/- 445204 | 1st Prize Rs.100000/- 619427 |
| 2nd Prize Rs.7000/- 64917 | 2nd Prize Rs.7000/- 31451 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 22110 36111 53680 58528 67867 | 21409 21970 29475 38603 42851 |
| 69688 70168 72938 78227 84076 | 59996 64903 75171 91282 95265 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0040 0326 1807 2687 3138 3745 4953 | 0613 0796 1258 2068 2629 2775 4782 |
| 5192 7985 9441 | 5490 7485 9196 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1374 2857 3854 3975 4317 5543 5578 | 1725 3213 3899 4094 7173 7850 8731 |
| 7192 7532 9124 | 8800 9358 9397 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0101 1304 3813 5081 6481 7527 8942 | 0188 1488 3146 4418 5521 7283 9572 |
| 0117 1341 3960 5143 6553 7556 9001 | 0368 1673 3166 4518 5663 7542 9604 |
| 0136 1530 4050 5262 6650 7565 9236 | 0473 1782 3233 4543 5667 7553 9659 |
| 0215 1679 4185 5548 6745 7617 9271 | 0496 1960 3281 4642 5748 7586 9700 |
| 0406 1766 4343 5596 6748 7750 9289 | 0735 2056 3353 4686 5828 7821 9705 |
| 0448 1889 4356 5763 6774 7826 9304 | 0749 2142 3357 4693 6089 7950 9824 |
| 0508 1998 4374 5846 6792 8028 9634 | 0862 2151 3457 4733 6149 8039 9826 |
| 0630 2330 4471 5940 6885 8086 9671 | 1084 2199 3650 4828 6201 8448 9938 |
| 0635 3072 4646 5989 6930 8096 9820 | 1086 2473 3663 4927 6286 8729 9956 |
| 0694 3081 4659 6016 6949 8222 9989 | 1109 2613 3840 4928 6817 8821 9992 |
| 0716 3087 4800 6166 6991 8237 | 1141 2683 4045 5310 6893 9024 |
| 0782 3246 4812 6207 7346 8853 | 1226 2737 4133 5322 7009 9039 |
| 0789 3329 4891 6233 7464 8872 | 1269 2757 4246 5339 7031 9127 |
| 0831 3344 4992 6280 7486 8898 | 1300 3074 4316 5416 7170 9173 |
| 0973 3448 5032 6346 7489 8905 | 1411 3128 4390 5479 7261 9406 |

**THANGAM VAIRAM CHARM FRIDAY**
DrawDate on:08/09/23

| DAY - THANGAM SERIES Dr No:203 | DAY - VAIRAM SERIES Dr No:62 |
|---|---|
| 1st Prize Rs.100000/- 161700 | 1st Prize Rs.50000/- 371829 |
| 2nd Prize Rs.7000/- 40786 | 2nd Prize Rs.7000/- 30170 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 06197 11791 16558 19366 40445 | 01861 08843 34852 53545 53810 |
| 41177 59980 65061 68075 89721 | 67389 68978 80993 96945 97947 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1243 1430 3580 4651 6326 6622 7806 | 0512 0978 1242 1939 2077 2271 4588 |
| 7915 9234 9826 | 5523 6180 7327 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0307 2481 2732 5236 5590 6075 7332 | 0147 0613 1076 1243 1760 2572 3631 |
| 7698 8961 9517 | 3972 7608 9691 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0058 0948 2736 4947 6529 7815 9246 | 0000 1391 2546 3630 5850 7090 8738 |
| 0159 0969 2792 4968 6585 8070 9385 | 0176 1462 2557 3677 5974 7107 8782 |
| 0230 1106 2876 5004 6595 8124 9482 | 0180 1597 2605 3822 5997 7209 8850 |
| 0259 1111 2898 5360 6802 8188 9609 | 0546 1671 2629 4037 6022 7261 8867 |
| 0260 1123 2944 5642 6806 8231 9622 | 0588 1694 3137 4109 6302 7418 9012 |
| 0277 1258 3132 5717 6878 8258 9678 | 0593 1759 3144 4219 6429 7574 9346 |
| 0287 1400 3138 5781 7041 8316 9739 | 0645 1951 3146 4234 6510 7691 9364 |
| 0305 1628 3899 5784 7184 8335 9796 | 0653 1968 3238 4550 6602 7714 9571 |
| 0479 1773 4359 5821 7223 8371 9865 | 0672 1996 3308 4721 6724 7843 9616 |
| 0597 1942 4406 5854 7386 8525 9995 | 0873 2010 3463 4829 6746 7900 9868 |
| 0665 1968 4497 5932 7422 8670 | 0889 2019 3504 4865 6790 8068 |
| 0703 2265 4614 5994 7471 8818 | 0965 2209 3528 4963 6794 8175 |
| 0858 2273 4788 6195 7554 8958 | 1067 2237 3548 5288 6894 8313 |
| 0892 2349 4878 6350 7801 9193 | 1280 2472 3567 5460 6966 8344 |
| 0909 2385 4906 6450 7803 9194 | 1325 2509 3569 5770 6986 8567 |

**NALLANERAM MANI CHARM FRIDAY**
DrawDate on:08/09/23

| DAY - NALLANERAM SERIES Dr No:203 | DAY - MANI SERIES Dr No:62 |
|---|---|
| 1st Prize Rs.50000/- 911941 | 1st Prize Rs.50000/- 436518 |
| 2nd Prize Rs.7000/- 94840 | 2nd Prize Rs.7000/- 77157 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 11797 27573 28037 41639 50210 | 00896 22374 39817 53717 57246 |
| 59101 66985 82022 84105 89414 | 76126 78091 78329 94177 94650 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0032 1851 1883 2352 3969 7143 7742 | 3291 5025 5076 5482 6875 7085 7936 |
| 8063 8780 9859 | 7954 8409 9910 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0194 1243 1748 1989 2208 4496 5577 | 1433 1564 1977 4965 5122 5883 6929 |
| 6174 7166 7933 | 7585 7586 9901 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0235 2498 4041 4676 6119 7521 8520 | 0044 0966 2907 3881 5375 7007 8929 |
| 0452 2593 4082 4875 6325 7569 8602 | 0045 0979 3047 3968 5410 7030 9049 |
| 0601 2664 4170 4941 6431 7611 8779 | 0116 1099 3057 3981 5556 7077 9263 |
| 0657 2843 4202 4987 6538 7646 9034 | 0212 1283 3231 4042 5586 7105 9317 |
| 0702 2923 4261 5011 6617 7827 9189 | 0225 1623 3330 4065 5739 7431 9344 |
| 0860 2954 4351 5018 6641 7957 9389 | 0268 1929 3366 4156 5858 7644 9508 |
| 0976 2960 4375 5199 6664 7972 9512 | 0283 1949 3457 4256 6017 7710 9643 |
| 1047 3178 4404 5299 6739 8073 9839 | 0290 2127 3509 4341 6218 7772 9644 |
| 1371 3212 4465 5442 6746 8106 9922 | 0295 2183 3544 4514 6353 7802 9799 |
| 1537 3533 4481 5468 6776 8176 9946 | 0401 2214 3601 4763 6476 7871 9856 |
| 1600 3639 4504 5512 6806 8191 | 0501 2327 3638 4825 6660 7893 |
| 1894 3760 4596 5602 7041 8195 | 0515 2445 3675 4861 6764 8284 |
| 1993 3806 4641 5613 7149 8236 | 0526 2559 3752 4973 6769 8376 |
| 2197 3890 4647 5836 7456 8455 | 0586 2710 3755 5050 6837 8501 |
| 2327 3984 4663 5909 7503 8477 | 0887 2722 3808 5363 6995 8747 |

**KUMARAN VISHNU STORM FRIDAY**
DrawDate on:08/09/23

| DAY - KUMARAN SERIES Dr No:203 | DAY - VISHNU SERIES Dr No:203 |
|---|---|
| 1st Prize Rs.50000/- 745120 | 1st Prize Rs.50000/- 157727 |
| 2nd Prize Rs.7000/- 39318 | 2nd Prize Rs.7000/- 43190 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01581 03854 21531 22282 40706 | 05008 28446 42704 43740 65907 |
| 44894 65048 73927 82851 85604 | 70701 80268 84375 86300 92460 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0654 1223 4122 4203 4775 6034 6213 | 0266 3197 4359 4701 4924 6125 6478 |
| 6261 6506 7873 | 6914 7142 8625 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0373 1869 3306 4106 4802 5279 5507 | 0465 2637 2679 2914 3730 3749 4995 |
| 8391 8903 9134 | 5873 8117 8122 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0127 1365 3263 4657 6278 7907 9105 | 0001 1986 3630 5209 6733 7580 9067 |
| 0155 1435 3274 4862 6816 7942 9154 | 0317 2030 4021 5242 6800 7595 9259 |
| 0234 1470 3407 4882 7008 7996 9239 | 0517 2076 4037 5424 6806 7629 9404 |
| 0255 1625 3455 4988 7075 8249 9298 | 0523 2113 4113 5572 6811 7686 9536 |
| 0436 1634 3491 5344 7216 8263 9356 | 0681 2297 4411 5598 6860 7687 9550 |
| 0442 1689 3619 5414 7411 8393 9370 | 0840 2431 4463 5759 6913 7758 9646 |
| 0588 1733 3833 5446 7472 8437 9407 | 0941 2445 4552 5803 6942 7937 9795 |
| 0594 1812 3944 5553 7516 8503 9579 | 0971 2665 4689 5954 7107 8114 9812 |
| 0656 2411 4087 5603 7523 8677 9724 | 1081 2836 4777 6006 7186 8296 9837 |
| 0876 2561 4109 5696 7633 8692 9730 | 1111 2854 4780 6024 7274 8380 9881 |
| 0966 2843 4266 5782 7765 8743 | 1189 2896 4876 6071 7391 8434 |
| 0980 2938 4424 5851 7773 8801 | 1211 3118 4909 6282 7435 8674 |
| 1007 3043 4518 5993 7802 8806 | 1493 3167 4919 6335 7558 8770 |
| 1213 3107 4623 6200 7859 8877 | 1501 3195 5010 6538 7566 8850 |
| 1229 3237 4639 6257 7905 8939 | 1868 3280 5014 6543 7570 8973 |

**SWARNALAXMI LION DIAMOND FRIDAY**
DrawDate on:08/09/23

| SWARNALAXMI SERIES Dr No:203 | DAY - LION SERIES Dr No:62 |
|---|---|
| 1st Prize Rs.50000/- 761624 | 1st Prize Rs.50000/- 558768 |
| 2nd Prize Rs.7000/- 61953 | 2nd Prize Rs.7000/- 36984 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 15910 26310 37636 48414 59922 | 14730 25621 36102 47376 58211 |
| 61115 72820 83619 94303 94801 | 69778 71506 82488 82888 93574 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1029 1035 2154 3239 3407 4573 6043 | 0267 3630 3639 3725 5363 5929 6042 |
| 7054 7648 8375 | 6812 7013 8865 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0540 2530 3195 4008 4382 6458 6780 | 0940 0950 2584 2750 3856 4661 4662 |
| 6781 7535 7559 | 6419 6460 7108 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0179 1550 3357 4296 5427 7289 9139 | 0015 1484 3072 5122 7077 8829 9461 |
| 0331 1585 3374 4403 5874 7334 9273 | 0233 1630 3105 5227 7258 8847 9558 |
| 0447 1739 3468 4424 6180 7416 9289 | 0363 1640 3295 5444 7430 8921 9564 |
| 0490 1743 3472 4474 6396 7547 9405 | 0401 1851 3328 5458 7556 9049 9625 |
| 0646 1791 3474 4527 6760 7551 9571 | 0405 1902 3338 5927 7682 9074 9697 |
| 0860 2314 3498 4536 6775 7799 9575 | 0537 1977 3351 6020 7747 9116 9770 |
| 0942 2348 3627 4559 6788 8024 9660 | 0561 2072 3735 6059 8017 9164 9827 |
| 0948 2457 3644 4607 6792 8131 9772 | 0566 2093 4025 6445 8181 9230 9845 |
| 1116 2493 3648 4613 6796 8160 9800 | 0628 2107 4035 6478 8204 9238 9901 |
| 1174 2581 3691 4767 6935 8336 9806 | 1030 2108 4379 6818 8384 9314 9934 |
| 1201 2582 3729 4940 6949 8409 | 1054 2308 4744 6821 8503 9361 |
| 1256 2705 3831 5036 7011 8787 | 1092 2317 4748 6864 8505 9376 |
| 1317 2797 3962 5088 7022 8862 | 1115 2585 4753 6926 8513 9392 |
| 1347 3090 4023 5150 7193 9048 | 1142 2854 4996 6977 8696 9441 |
| 1450 3292 4292 5274 7214 9125 | 1217 3050 5023 7052 8712 9452 |

# ప్రభుత్వం చేసిన హత్యే

>>ఎందుకు ఎఫ్ఐ ఆర్ నమోదు చేయలేదని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి విమర్శించారు. శుక్రవారం రేంత్‌రెడ్డి,సీనియర్ నాయకులు ఉస్మానియా ఆసుపత్రికి చేరుకొని హోంగార్డు రవీందర్‌కుటుంబాన్ని పరమార్శించారు. ఈ సందర్భంగా విలేఖరులతో అక్కడ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే రవీందర్ ప్రాణాలు కోల్పోయినాడని ఆయన ఆరోపించారు.మృతుని కుటుంబం ఆదుకోవడానికి ఇప్పటి కూడా ప్రభుత్వంలో చనలం రాలేదని దుయ్యబట్టారు. పోలీసు కమిషనర్ కూడా స్పందించిన తీరు బాగాలేదు. హోంగార్డులు తమ సహచరుడిని కడసారి చూసుకోవడానికి రాకుండా పోలీసులు అడ్డుకుంటున్నారని రవీందర్ ఆత్మహత్యకు కారణమైన అధికారులపై చర్యలుతీసుకోవాలని ఆయనభార్యకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ నేతలు కొట్లాడుకొని చనిపోతే ప్రభుత్వం లక్షల రూపాయలు ఇచ్చిందని ఇపుడు హోంగార్డు రవీందర్ కుటుంబంకు 25 లక్షల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. వారి కుటుంబం నిరసన తెలపకుండా ఇక్కడి నుంచి తరలించాలని ప్రభుత్వం ఎత్తులు వేస్తున్నదని ఆరోపించారు. కెసిఆర్ కనీసం మానవతవిలువలు ప్రదర్శించడంలేదని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ తరుపున రూ.2లక్షలు ఆర్థిక సహాయం అందిస్తున్నామని ఆయన తెలిపారు. అరెస్టుచేసిన హోంగార్డు జెఎసి నాయకులను వెంటనే విడిచిపెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే హోంగార్డుల సర్వీసు క్రమబద్దీకరణ చేస్తుందని హామి ఇచ్చారు.

**డిజిపి గారు హోంగార్డు సమస్యలు పరిష్కరించండి : రేవంత్‌రెడ్డి**

టిపిసిసి అధ్యక్షుడు రేంత్‌రెడ్డి డిజిపి అంజనీకుమార్‌ను కలిసి జీతాలు సకాలంలో చెల్లించకపోవడం వల్లే రవీందర్ చనిపోయారని ముఖ్యమంత్రి కెసిఆర్‌పై హత్యానేరం మోపి క్రిమినల్ కేసులు నమోదు చేయాలనికోరారు. రాష్ట్రప్రభుత్వం చేసిన హత్య ఇది ఐదునెలలుగా జీతాలుచెల్లించలేని స్థితిలో ప్రభుత్వం ఉందని రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో కూరుకు పోయిందని ఆయనఆరోపించారు. రవీందర్ పిల్లల చదువుల ఖర్చులు ప్రభుత్వం భరించాలని ఆయన కోరారు.

# కన్నుమూసిన హోంగార్డు

>> రాష్ట్ర వ్యాప్తంగా హోంగార్డులు తమ విధులను బహిష్కరించి జెఏసి పిలుపు మేరకు ఆందోళన బాట పట్టారు. తమను రెగ్యులరైజ్ చేయాలని, సకాలంలో జీతాలు ఇవ్వా లని డిమాండ్ చేశారు. గురువారం వివిధ జిల్లాల నుంచి భారీఎత్తున అపోలో ఆసుపత్రి వద్దకు హోం గార్డులు చేరుకుని ఆందోళన చేసిన సంఘటనను దృష్టిలో పెట్టుకుని రవీందర్ మృతితో ఆసుపత్రి వద్ద పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. రవీందర్ మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు.

**సిసి కెమెరా పుటేజి ఎందుకు చూపించడం లేదు:సంధ్య**

హోంగార్డు రవీందర్ ఆత్మహత్యాయత్నం చేసిన సిసి కెమెరా పుటేజిని ఎందుకు చూపించడం లేదని, ఎందుకు దాస్తున్నారని ఆయన భార్య సంధ్య ప్రశ్నించారు. తన భర్తపై ఏఎస్ఐ నర్సింగ్ రావు, కానిస్టేబుల్ చందులే పెట్రోల్ పోసి తగుల బెట్టారని ఆమె ఆరోపించారు. రవీందర్ ఫోన్‌లోని డేటా మొత్తాన్ని డిలీట్ చేశారని, నర్సింగ్‌రావు, చందులను ఎందుకు అరెస్టు చేయడం లేదని ఆమె ప్రశ్నించారు. తన భర్తను చంపిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. తన కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. తన భర్త 17 ఏళ్లుగా ఎంతో సిన్సియర్‌గా డ్యూటీ చేశాడని కన్నీరు మున్నీరుగా విలపించింది. కాగా రవీందర్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించిన అనంతరం అక్కడ మృతుడి భార్య సంధ్య సంతకం చేయాల్సి ఉండడంతో ఆమె కోసం అధికారులు వేచి చూశారు. అయితే మార్చురీ వద్దకు చేరుకున్న సంధ్య సంతకం చేయడానికి నిరాకరించింది. తమకు న్యాయం జరిగేంత వరకు సంతకం చేయనని తెగేసి చెప్పడంతో అక్కడ ఉద్రిక్తత చోటు చేసుకుంది. దీంతో పోలీసులు ఆమెను ఒప్పించడానికి తిప్పలు పడాల్సి వచ్చింది. కాగా ఉస్మానియా ఆసుపత్రి వద్ద మృతుడి భార్య సంధ్య, బంధువులు ఆందోళనకు దిగారు. తమకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. సంధ్య మీడియాతో మాట్లాడుతూ తనకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని, తన కుమారుడికి ఉచిత విద్యను అందించాలని కోరారు. కాగా సిపిఐ నేత చాడ వెంకట్‌రెడ్డి, కెఏ పాల్‌లు ఉస్మానియా ఆసుపత్రి వద్దకు చేరుకుని మృతుడి కుటుంబ సభ్యులతో మాట్లాడి పరామర్శించారు.

**ఇది ప్రభుత్వ హత్యే: కిషన్‌రెడ్డి**

ఆత్మహత్యాయత్నం చేసిన హోంగార్డు రవీందర్ మృతి పట్ల తెలంగాణా బిజెపి అధ్యక్షుడు కిషన్‌రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఇది ముమ్మాటికి కెసిఆర్ ప్రభుత్వ హత్యేనని అన్నారు. హోంగార్డులకు కనీస గౌరవం కూడా ఇవ్వకుండా ప్రభుత్వం వేధింపులకు గురిచేస్తుందన్నారు. ఆత్మహత్యలు సమస్యలకు పరిష్కారం కాదని, పోరాడి సాధించుకోవాలన్నారు.

# ఖర్గేకు అందని ఆహ్వానం

>> డా.మన్మోహన్‌సింగ్; హెడిదేవేగౌడలను కూడా ఆహ్వానించారు. భీహార్ సీఎం నితిష్‌కుమార్, జార్ఖండ్‌సిఎం హేమంత్‌సోరెన్; మమతా బెనర్జీ, ఎంకె స్టాలిన్, అరవింద్‌కేజ్రీవాల్, పంజాబ్‌నుంచి భగవంత్‌మాన్‌లను కూడా రాష్ట్రపతి ఇచ్చే విందుకు ఆహ్వానాలు పంపించారు. తొమ్మిదవ తేదీ సాయంత్రం 5.45 గంటలకల్లా పార్లమెంటు హౌస్‌కు రావాలని అతిథులకు సమాచారం పంపించారు. ప్రత్యేక రవాణా ఏర్పాట్లుకూడా వారికి అక్కడినుంచి చేసారు. పార్లమెంటు హౌస్‌నుంచే వారు భారత్ మండపంకు వెళతారు. మళ్లీ అక్కడినుంచే వెనక్కివస్తారు.

## వార్తాఫలం

**మేషం:** ప్రతి విషయాన్ని సూక్ష్మదృష్టితో పరిశీలిస్తారు. మిత్రులతో కలిసి సూక్ష్మమైన వ్యాపారం ప్రారంభిస్తారు.

**వృషభం:** అపవాదులను తొలగించుకునే ప్రయత్నాలు చేస్తారు. మీ ఆలోచనలు సరైన దారిలో వుండడం వల్ల ఫలిస్తాయి.

**మిథునం:** జీవిత భాగస్వామితో స్వల్ప విభేదాలు. అవసరాలకు తగిన ధనం సమకూర్చుకుంటారు. దేవాలయం దర్శిస్తారు.

**కర్కాటకం:** ప్రతి విషయాన్ని సూక్ష్మ దృష్టితో పరిశీలిస్తారు. కుటుంబ బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తారు.

**సింహం:** నూతన వ్యక్తితో పరిచయం మిత్రత్వానికి దారి తీస్తుంది. ఉన్నతాధికారుల మెప్పు లభిస్తుంది.

**కన్య:** మిత్రులతో కలిసి విందు-వినోదాల్లో పాల్గొంటారు. ఎదుటి వారికి ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటారు.

**తుల:** మీ హోదాను పెంచే విధంగా సంతానం అభివృద్ధి పథంలో పయనిస్తారు. మొండి ధైర్యంతో ముఖ్య నిర్ణయం తీసుకుంటారు.

**వృశ్చికం:** ప్రజా సంబంధాలు వృద్ధి చేసుకుంటారు. ఇందుకుగాను అధిక మొత్తంలో ధనం ఖర్చు చేస్తారు.

**ధనుస్సు:** మిత్రవర్గంలోని ఒకరితో అభిప్రాయ భేదాలు. కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడుపుతారు.

**మకరం:** స్థిరాస్తి కొనుగోలు వ్యవహారం సానుకూలపడుతుంది. సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది.

**కుంభం:** మనసుకు తోచించే చేయడం తప్ప ఇతరుల మాటను లెక్క పెట్టరు. ఆదాయ, వ్యయాలు సమానంగా ఉంటాయి.

**మీనం:** సామాజిక సేవా సంస్థలను, వృద్ధాశ్రమాలను సందర్శిస్తారు. ఇన్‌కంటాక్స్ అధికారులతో ఇబ్బందులు ఏర్పడే సూచనలున్నాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# 5,089 టీచర్ పోస్టులకు డిఎస్‌సి నోటిఫికేషన్

## 20 నుంచి దరఖాస్తులు స్వీకరణ

## నవంబర్ 20 నుంచి 30 వరకు ఆన్‌లైన్‌లో పరీక్షలు

**హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో ఉపాధ్యాయుల భర్తీ కోసం ప్రభుత్వం జారీ చేసే నోటిఫికేషన్‌ను ఎవరికీ తెలియకుండా పాఠశాల విద్యా శాఖ అధికారులు గుట్టుగా జారీ చేశారు. ప్రభుత్వం అధికారికంగా ఉపాధ్యాయ నియామకాలు చేపడతామని ప్రకటించి.. విద్యాశాఖ మంత్రి మీడియా సమావేశం ఏర్పాటు చేసి రాష్ట్రంలో 6612 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తామని ప్రకటించారు. అనంతరం 5089 పోస్టుల భర్తీకి అనుమతి ఆర్థిక శాఖ ఒక జీవోను మరో 1523 స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ పోస్టులకు ప్రత్యేకంగా మరో జీవోను ఆర్థిక శాఖ జారీ చేసింది. ఇంతా బాహాటంగా ప్రభుత్వం ఉపాధ్యాయ నియామకాల కోసం ఉత్తర్వులను జారీ చేస్తుంటే.. విద్యాశాఖలోని పాఠశాల విద్య శాఖలోని ఉన్నతాధికారులు ప్రభుత్వం బదనాం అయ్యే విధంగా 5089 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి సంబంధించిన డీఎస్సీ నోటిఫికేషన్‌ను మాత్రం ఎవరికీ తెలియకుండా గుట్టుగా జారీ చేశారు. అదీ కూడా నోటిఫికేషన్‌ను జారీ చేసినట్టుగా కాకుండా కొన్ని పత్రికల్లో అడ్వటైజ్‌మెంట్ రూపంలో జారీ చేయడం పలు విమర్శలకు తావిస్తోంది. పైగా 1523 స్పెషల్ టీచర్ పోస్టులకు సంబంధించిన నోటిఫికేషన్‌ను జారీ చేయలేదు. అందుకు సంబంధించిన నోటిఫికేషన్ ఎప్పుడు వస్తుందో అధికారులు స్పష్టం చేయలేదు.

### గుట్టుగా డిఎస్‌సి నోటిఫికేషన్!

ప్రభుత్వమే అధికారికంగా ఉపాధ్యాయ నియామకాలు చేపడతామని చెప్పిన నేపథ్యంలో అందుకు సంబంధించిన డీఎస్సీ నోటిఫికేషన్‌ను ఎందుకు గుట్టుగా ఇచ్చారనేది అందరిముందున్న ప్రశ్న. ఉపాధ్యాయ నియామకాలపై ప్రచారం చేసుకోవాల్సిన ప్రభుత్వం కూడా గుట్టుగా నోటిఫికేషన్ జారీ కావడం పట్ల అసం తృప్తితో ఉన్నట్టు తెలుస్తోంది. పూర్తి నోటిఫికేషన్‌ను ఈ నెల 15న పాఠశాల విద్య శాఖ అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరుస్తామని నోటిఫికేషన్‌లో తెలిపింది.

### 20 నుంచి డిఎస్‌సి దరఖాస్తుల స్వీకరణ

రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో ఖాళీగా ఉన్న 5089 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ(డీఎస్సీ) నోటిఫికేషన్ నంబర్ 20ని పాఠశాల విద్య డైరక్టర్ ఈ నెల 6న జారీ చేశారు. అభ్యర్థులు తమ దరఖాస్తులను ఆన్‌లైన్‌లో ఈనెల 20 నుంచి స్వీకరించనున్నారు. అక్టోబర్ 21 వరకు దరఖాస్తులను స్వీకరిస్తారు. పరీక్షను కంప్యూటర్ బేస్డ్ రిక్రూట్‌మెంట్ టెస్ట్(సీబీఆర్‌టీ) విధానంలో నిర్వహించనున్నారు. పరీక్షను పాత ఉమ్మడి 10 జిల్లా కేంద్రాలైన హైదరాబాద్, నల్గొండ, వరంగల్, ఖమ్మం, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, కరీంనగర్‌తోపాటు సంగారెడ్డి కేంద్రాల్లో పరీక్షను నిర్వహించనున్నారు. ఆన్‌లైన్‌లో పరీక్షను నవంబర్ 20 నుంచి 30 వరకు నిర్వహిస్తారు. జులై 1, 2023 నాటికి 18 సంవత్సరాల నుంచి 44 సంవత్సరాల వయస్సు గల వారు అర్హులుగా పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యుఎస్ వారికి 5 సంవత్సరాలు, ఎక్స్ సర్వీస్‌మెన్‌లకు 3 సంవత్సరాలు, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు రెగ్యులర్ సర్వీస్ కాలం ఆధారంగా 5 సంవత్సరాల వరకు, దివ్యాంగులకు 10 సంవత్సరాల వరకు సడలింపును ఇచ్చారు. పరీక్ష ఫీజును రూ. 1000గా నిర్ణయించారు. అదనంగా పరీక్షను రాయాలనుకునే వారు ప్రతి పేపర్‌కు రూ. 1000 అదనంగా చెల్లించాల్సి ఉంటుందని నోటిఫికేషన్‌లో స్పష్టం చేశారు.



## ఉప ఎన్నికల్లో

## ఎన్డీయె, ఇండియా కూటమి విజయం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 8:** దేశంలోని ఆరురాష్ట్రాల్లోని ఏడు అసెంబ్లీస్థానాలకు జరిగిన ఉప ఎన్నికల్లో బిజెపి, ప్రతిపక్ష కూటమి ఇండియాకు ఫలితాలు సానుకూలంగా వచ్చాయి. శుక్రవారం నిర్వహించిన ఓట్లలెక్కింపులో త్రిపురలోని ధన్‌పూర్, బోక్సానగర్ స్థానాల నుంచి బిజెపి అభ్యర్థులే గెలిచారు. ఉత్తరాఖండ్‌లోని భాగేశ్వర్ స్థానం కూడా కమలం పరం అయింది. ఇక జార్ఖండ్‌లోని దుమ్రి, కేరళలోని పూతు పల్లి, పశ్చిమబెంగాల్‌లోని ధుగ్‌పూరి స్థానాలు ప్రతిపక్ష కూటమి పరం అయ్యాయి. ఇండియా కూటమిలో భాగస్వామి అయిన సమాజ్‌వాదిపార్టీ ఉత్తర ప్రదేశ్‌లోని ఘోసి నియోజకవర్గానికి జరుగుతున్న ఉప ఎన్నికలో ఎస్పీ అభ్యర్థి గెలిచారు. జార్ఖండ్‌లోని దుమ్రిస్థానంలో జెంఎం అభ్యర్థి బేబిదేవి ఎన్నికకాగా కేరళ లోని పుతుపల్లి స్థానంనుంచి ఊమెన్‌చాందికుమారుడు చాందిఊమెన్ కాంగ్రెస్‌నుంచి ఎన్నికయ్యారు. ఉత్తరప్రదేశ్‌లోని ఘోసి నియోజకవర్గంలో ఎస్పీ అభ్యర్థి సుధాకర్‌సింగ్‌ఎన్నికకాగా త్రిపురలోఒని బోక్సానగర్ స్థానంలో తఫజ్జల్ హుస్సేన్; ధన్‌పూర్ స్థానంలో బందు దేబ్‌నాథ్‌లు బిజెపినుంచి ఎన్నికయ్యారు. అలాగే ఉత్తరాఖండ్‌లోని బాగేశ్వర్‌లో పార్వతిదాస్ బిజెపి టికెట్‌పై గెలిచారు. పశ్చిమ బెంగాల్‌లోని ధుగ్‌పురిస్థానంలో నిర్మల్ చంద్రరాయ్ టిఎంసి అభ్యర్థిగా ఎన్నికయ్యారు.

## ఎస్సీ కులాల సహకార అభివృద్ధి

## కార్పొరేషన్ చైర్మన్‌గా నరోత్తమ్ నియామకం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 8:** తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కులాల సహకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌గా ఏర్పుల నరోత్తమ్‌ను ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు నియమించారు. సిఎం నిర్ణయం మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఈ ఉత్తర్వులను సిఎం కెసిఆర్ ఆదేశాల మేరకు శుక్రవారం ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు.. నరోత్తమ్‌కు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. తనకు చైర్మ న్‌గా అవకాశం కల్పించినందుకు సిఎంకెసిఆర్‌కు నరోత్తమ్ ధన్యవాదాలు తెలిపారు.

## వివేకా హత్య కేసులో కీలక పరిణామం

## రిమాండ్ ఖైదీ సునీల్‌యాదవ్‌కు

## మధ్యంతర బెయిలు మంజూరు

**హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** మాజీమంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసులో శుక్రవారం నాడు కీలక పరిణామం చోటుచేసుకుంది, ఈ కేసులో నిందితుడుగా వుండి చంచల్‌గూడ జైల్లో రిమాండు ఖైదీగా వున్న సునీల్ యాదవ్‌కు తెలంగాణ హైకోర్టు మధ్యంతర బెయిల్‌ను మంజూరు చేసింది. సునీల్‌యాదవ్ తండ్రి క్యాన్సర్‌తో మరణించడంతో అంతిమ కార్యక్రమాలకు హాజరయ్యేందుకు వీలుగా మధ్యంతర బెయిల్ ఇవ్వాలని అతను హైకోర్టులో అత్యవసర పిటిషన్ దాఖలు చేశాడు. ఈ పిటి షన్‌ను విచారించిన ధర్మాసనం సునీల్ యాదవ్ కు ఈ నెల 10, 11, 17, 18వ తేదీల్లో నాలుగురోజులపాటు మధ్యంతర బెయిలు ఇచ్చింది. అయితే సునీల్ యాదవ్ వెంట పోలీసు ఎస్కార్ట్ వుండాలని, వీరికయ్యే ఖర్చును అతనే భరించాలని హైకోర్టు ఆదేశించింది. మధ్యంతర బెయిలు గడువు ముగియగానే కోర్టులో లొంగి పోవాలని హైకోర్టు పేర్కొంది. ఇదే సమయంలో తనకు పూర్తిస్థాయి బెయిల్ మంజూరు చేయా లని సునీల్‌యాదవ్ దాఖలుచేసిన పిటిషన్‌పై తీర్పును హైకోర్టు రిజర్వ్‌లో వుంచింది.

## వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల మంజూరులో

## అగ్రస్థానంలో ఎపి.. మూడో స్థానంలో తెలంగాణ

**హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** వ్యవసాయ పంప్‌సెట్లకు విద్యుత్ కనెక్షన్ల మంజూరులో దేశంలోనే తెలుగు రాష్ట్రాలు అగ్ర స్థానంలో ఉన్నాయి. తొలి మూడు ర్యాంకుల్లో తెలుగు రాష్ట్రాలు నిలిచాయి. వ్యవసాయ విద్యుత్ కన్షెన్లను మంజూరు చేయడంలో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో ఉండగా, రెండో స్థానంలో రాజస్థాన్, మూడో స్థానంలో తెలంగాణ నిలిచాయి. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల విషయంలో 20 అంశాల అమలుకు సంబంధించిన ప్రగతి నివేదికను కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ తాజాగా విడుదల చేసింది. దేశ వ్యాప్తంగా 4 లక్షల 54 వేల 81 వ్యవసాయ పంప్ సెట్లను విద్యుద్దీకరించడం లక్ష్యంగా తీసుకోగా, వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు 7 లక్షల 35 వేల 338 కనెక్షన్లను జారీ చేశాయి. ఈ మొత్తం లక్ష్యంలో ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే 1 లక్షా 24 వేల 311 కనెక్షన్లను మంజూరు చేసినట్లు కేంద్రం వెల్లడించిందిజ 2022-23 ఆర్థిక సంవత్సరంలో 24 వేల 852 పంప్ సెట్లకు విద్యుత్ కనెక్షన్లు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా పెట్టుకోగా, దానికి మించి ఐదు రెట్లు అధికంగా 1 లక్షా 24 వేల 311 కనెక్షన్లను మంజూరు చేసింది. గత ఆర్థిక సంవత్సరంలో కొత్తగా విద్యుత్ కనెక్షన్లకు వచ్చిన దరఖాస్తులన్నింటినీ క్లియర్ చేసింది. ఇక రాజస్థాన్ రాష్ట్రం 44 వేల 770 వ్యవసాయ పంప్ సెట్లకు విద్యుత్ కనెక్షన్లు అందించాలని లక్ష్యం పెట్టుకోగా, 99 వేల 137 కనెక్షన్లు మంజూరు చేసి దేశంలోనే రెండో స్థానంలో నిలిచింది. అలాగే తెలంగాణ రాష్ట్రంలో 25 లక్షల 148 కనెక్షన్లను మంజూరు చేయాలని లక్ష్యాలను నిర్ధారించుకోగా, దాని కంటే మూడు రెట్లు అధికంగా మంజూరు చేసింది. ఈ విధంగా 2022-23 ఆర్థిక సంవత్సరంలో 89 వేల 183 పంప్ సెట్లకు విద్యుత్ కనెక్షన్లను మంజూరుచేసి దేశంలోనే తెలంగాణ మూడో స్థానంలో నిలిచింది. కాగా దేశంలోనే అత్యల్పంగా పంజాబ్‌ఉంది. రాష్ట్రంలో 1 లక్షా 50 వేల మేర విద్యుత్ కనెక్షన్లు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకోగా, కేవలం 524 కనెక్షన్లు మాత్రమే మంజూరు చేసినట్లు కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ నివేదికలో పేర్కొంది.

## హోంగార్డు రవీందర్ ఆత్మహత్యపై హైకోర్టులో పిటిషన్

**హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** నగరంలోని షాఇనాయత్‌గంజ్ పరిధిలో పనిచేసే హోంగార్డు రవీందర్ ఆత్మహత్యపై హైకోర్టులో పిటిషన్ దాఖలు కాగా దీనిపై షా ఇనాయత్ గంజ్ పోలీసు స్టేషన్‌లో శుక్రవారం కేసు నమోదయ్యింది. హోంగార్డుల జెఎసి దాఖలు చేసిన ఈ పిటిషన్‌ను హైకోర్టు వెంటనే విచారణకు స్వీకరి ంచింది. ఈ ఘటనకు గాను ఎఫ్ఐఆర్ దాఖలు చేసిప పోలీసులు ఏస్ఐ నరింరగారావుతో పాటు హైడ్ కానిస్టేబుల్ చందులపై ఐపిసి 306 సెక్షన్ కింద కేసులు న మోదు చేణారు. జీతం గురించి తాను అడినందుకు ఏఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్ చందులు అవమానకరంగా వ్యవహిచం వల్లే తాను ఆత్మహత్య చేసుకోవాలని అనుకున్న ట్లు మృతుడు పోలీసులకు ఇచ్చిన వాంగ్మూలంలో తెలిపారు. హోంగార్డు ఆత్మహత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని జెఎసి నేతలు డిమాండ్ చేశారు. మృతుడి కుటుంబాన్ని ఆదుకోవాలని హోంగార్డుల నాయకులు కోరసాగారు.

# బిఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం కుట్రలను అడ్డుకోవాలి

● రాష్ట్ర పదాధికారుల సమావేశంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పిలుపు



శుక్రవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో జరిగిన రాష్ట్ర పదాధికారుల సమావేశంలో ప్రసంగిస్తున్న పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** తెలంగాణలో బిజెపి ఎదుగుదలను అడ్డుకునేందుకు అధికార బిఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం కలిసి చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలని బిజెపి తెలంగాణ అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. బిఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం పార్టీల డిఎన్ఏ ఒక్కటేనని అన్నారు. హిందూ వ్యతిరేకత వాటి విధానమని అన్నారు. శుక్రవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో జరిగిన రాష్ట్ర పదాధికారుల సమావేశంలో ప్రసంగించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు ఓటు వేసినా అది కాంగ్రెస్‌కు వేసినట్లేనని అన్నారు. కాంగ్రెస్‌కు ఓటు వేసిన బిఆర్ఎస్‌కు వేసినట్లేనని అన్నారు. ఈ రెండు పార్టీలకు ఓటు వేస్తే మజ్లీస్ ఆధిపత్యానికి ఓటు వేసినట్లేలని అన్నారు. ఈ మూడు పార్టీలు ఎన్నికల తరువాత ఒక్కటవడం ఖాయమన్నారు. కుటుంబ, రాచరిక పార్టీలకు, అవినీతి ప్రభుత్వాలకు, మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా పోరాడే శక్తి ఒక్క బిజెపికి మాత్రమే ఉందన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుంచి కాంగ్రెస్ కనుసన్నలలోనే పనిచేస్తుంద న్నారు. 2004 ఎన్నికల్లో కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో భాగస్వామి అయిందన్నారు 2014లో కూడా కెసిఆర్ కాంగ్రెస్‌తో కలిసే ఉన్నారన్నారు. బేరం కుదరక కాంగ్రెస్‌లో తన పార్టీని విలీనంచేయలేదన్నారు. బేరం కుదిరితే ఎప్పటికైనా విలీనంచేస్తానన్నారు.

గత ఐదేళ్లుగా జాతీయ రాజకీయాల్లో బిజెపికి వ్యతిరేకంగా ప్రతిపక్షాలతో కలిసి కాంగ్రెస్ నిర్వహించిన అన్ని సమావేశాలకు బిఆర్ఎస్ మద్దతు ఇచ్చి పాల్గొన్నది. ఇటీవల కెసిఆర్ సన్నిహితుడైన ఓ కీలక నేత మన వాళ్లు కొందరు కాంగ్రెస్‌లో ఉన్నారని, వారిని అడ్డుకోవద్దని, వారికి సహకరిం చండి అని బాహాటంగా మాట్లాడారన్నారు. 2014 అసెంబ్లీ ఎన్నికల తరువాత ఏడుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, 2018 అసెంబ్లీ ఎన్నికల తరువాత 12 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బిఆర్ఎస్‌లో విలీనమయ్యారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఐదుగురో, ఆరుగురో గెలిస్తే వాళ్లు కూడా బిఆర్ఎస్‌లోనే చేరిపోతార న్నారు. బిఆర్ఎస్ పట్ల, సిఎం కెసిఆర్ పాలన తీరు పట్ల ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత ఉందని, ప్రజలు ఆరాచక, అవినీతి నియంతృత్వ, కుటుంబ పాలనను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారన్నారు. ప్రజలు నిజాయితీతో కూడి జనతా సర్కారును కోరుకుంటున్నారన్నారు. తెలంగాణలో బిజెపి అధికారంలో వస్తుందని, సర్వేలు స్పష్టం చేశాయన్నారు. మన గెలుపును అడ్డుకునేందుకు కాంగ్రెస్, బిఆర్ఎస్ కలిసి దుష్ప్రచారం చేస్తున్నాయి. బిఆర్ఎస్, బిజెపి ఒకటి అని, ప్రభుత్వం వ్యతిరేక ఓటు గంపగుత్తగా బిజెపి పడకుండా ఉండేందుకు బిఆర్ఎస్, కాంగ్రెస్ కలిసి చేస్తున్న కుట్ర రాజకీయాలను మన తిప్పి కొట్టాలన్నారు. ఈరెండు పార్టీలకు సహజ మిత్రుడైన ఎంఐఎం వాటికి వంత పాటుతుందన్నారు.

రానున్న ఎన్నికల్లో కుటుంబ పార్టీ, అవినీతి పార్టీలయిన కల్వకుంట్ల బిఆర్ఎస్, సోనియా కాంగ్రెస్‌లను ఓడించి, తెలంగాణలో బిజెపిని విజయపథాన నడిపించడానికి పూర్తి శక్తియుక్తులతో ముందుకు సాగాలన్నారు. ఈ సమావేశంలో బిజెపి ఎన్నికల ఇంచార్జ్, కేంద్ర మాజీ మంత్రి ప్రకాష్ జావడేకర్, జాతీయ ప్రధాన కార్యదర్శి సునిల్ బన్సాల్, ఉపాధ్యక్షులు డి కె అరుణ, మధ్యప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జ్ మురళీధర్‌రావుతో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్, బిడిఎస్ పిజి మేనేజ్‌మెంట్ కోటా

## అడ్మిషన్లకు మరో అవకాశం

### 11న నోటిఫికేషన్‌ను జారీ చేయనున్న హెల్త్ వర్సిటీ

**హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రైవేటు మెడికల్ కాలేజీల్లోని ఎంబీబీఎస్, బీడీఎస్ పీజీ మేనేజ్‌మెంట్ కోటా సీట్ల అడ్మిషన్లకు మరోసారి అవకాశం కల్పించనున్నారు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలతో కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ సోమవారం నోటిఫికేషన్‌ను జారీ చేయనుంది. మేనేజ్‌మెంట్ కోటాలో సీట్లు పొందాలనుకునే విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అధికారులు సూచించారు.



శుక్రవారం రాజ్‌భవన్‌లో గవర్నర్ తమిళిసై సౌందరరాజన్‌ను కలిసి వినతి పత్రం అందజేస్తున్న డికె అరుణ

## ప్రమాణ స్వీకారోత్సవంపై

## స్పీకర్ సమాధానం కోసం ఎదురుచూస్తున్నా

### గవర్నర్‌ను కలిసిన డికె అరుణ

**హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** ప్రమాణ స్వీకారోత్సవంపై స్పీకర్ నుంచి ఎలాంటి స్పందన రాలేదని అందుకే గవర్నర్‌ను కలిసినట్లు బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ పేర్కొన్నారు. శుక్రవారం రాజ్‌భవన్‌లో గవర్నర్ తమిళిసై సౌందరరాజన్‌ను కలిసి వినతి పత్రం అందించారు. అనంతరం బయట మీడియాతో మాట్లాడారు. తనను ఎమ్మెల్యేగా ప్రకటిస్తూ ఆగస్టు 24న హైకోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. సెప్టెంబరు 2న కేంద్ర ఎన్నికల సంఘం గెజిట్ విడుదల చేసిందన్నారు. ప్రమాణ స్వీకారోత్సవానికి ఏర్పాటుచేయాలని రెండు సార్లు స్పీకర్, సెక్రటరీలను కలిసినట్లు తెలిపారు. అసెంబ్లీ స్పీకర్, సెక్రటరీ అందుబాటులో లేదరన్నారు. అసెంబ్లీ స్పీకర్ నుంచి సమాధానం లేకపోవండంతో గవర్నర్‌కు కలవడం జరిగింది. హైకోర్టు తీర్పు, కేంద్ర ఎన్నికల సంఘం ఇచ్చిన గెజిట్, తెలంగాణ రాజ పత్రాన్ని గవర్నర్‌కు అందజేయడం జరిగింది. ఉద్దేశ్యపూర్వకంగానే స్పీకర్ వ్యవహరిస్తున్నారన్నారు. గవర్నర్ సానుకూలంగా స్పందించారని, అసెంబ్లీ స్పీకర్‌తో మాట్లాడు తానని చెప్పారు. స్పీకర్ సమాధానం కోసం ఎదురుచూస్తున్నానన్నారు.

## రాష్ట్రంలో మరో రెండురోజులపాటు వానలు

**హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** తెలంగాణలో వర్షాలు కొనసాగుతున్నాయి. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం, ఆవర్తనం ప్రభావంతో మరో రెండు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం అంచనా వేసింది. శనివారం, ఆదివారాల్లో పలు జల్లాక్ల తేలిక పాటి నుండి జల్లులు కురిసే పరిస్థితి ఉందని తెలియచేసింది. రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కురిసేందుకు అవకాశం ఉందని తెలిపింది. జగిత్యాల, నిజామాబాద్, నిర్మల్, మంచిర్యాల, ఆసిఫాబాద్, కామారెడ్డి, ఆదిలాబాద్, భూపాపల్లి, పెద్దపల్లి, కరీంనగర్, సిరిసిల్లా, సిద్దిపేట్ జిల్లాల్లో వర్షాలు పడే వీలుందని పేర్కొంది. కాగా రాష్ట్రంలో గడచిన 24 గంటల్లో వివిధ జిల్లాల్లో చెదురు మదురు జల్లులు పడ్డాయి. రాష్ట్రంలోని నిజామాబాద్, నిర్మల్, మంచిర్యాల, భూపాలపల్లి, కొత్తగూడెం, కామారెడ్డి, ములుగు తదితర జిల్లాలో స్వల్ప జల్లులు పడ్డాయి.

# రాష్ట్రంలో హోంగార్డుల స్థితి బాండెడ్ కార్మికుల కన్నా అధ్వాన్నం

● సిఎం కెసిఆర్‌కు టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి బహిరంగ లేఖ



హోంగార్డు రవీందర్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్ (గోషామహల్), సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలో హోంగార్డు పరిస్థితి బాండెడ్ కార్మికుల కంటే అధ్వానంగా ఉందని తెలంగాణ టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఈ మేరకు ఆయన సిఎం కెసిఆర్‌కు బహిరంగ లేఖ రాశారు. సకాలంలో జీతాలు అందడం లేదని హోంగార్డు రవీందర్(38)ఒంటిపై పెట్రోల్ పోసుకుని ఆత్మాహత్యాయానికి యత్నించి తీవ్ర గాయాలకు గురై డిఆర్‌డి అపో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం అసువులు బాసారు. ఉస్మానియా ఆసుపత్రి వద్ద న్యాయం చేయాలని కోరుతూ మృత్యుడి భార్య సంధ్య నిరసనకు దిగింది. దాదాపు రెండు గంటలపాటు ఉస్మానియా ఆసుపత్రి వద్ద తీవ్రఉద్రికత్త పరిస్థితి నెలకొంది. ఈ విషయం తెలుసుకున్న సిపిఐ నేత కూనంనేని సాంబశివరావు, మాజీ శాసన సభ్యుడు చాడా వెంకట్‌రెడ్డి, ప్రజాశాంతి పార్టీ జాతీయ అధ్యక్షుడు ఎ.కె.పాల్, టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, మాజీ ఎంపి అంజన్‌కుమార్ యాదవ్, మల్లు రవి, ఫిరోజ్‌ఖాన్, అనిల్‌యాదవ్ తదితరులు ఉస్మానియా ఆసుపత్రికి చేరుకున్నారు. ఒపి ముందు నిరసనకు దిగిన మృత్యుడి భార్య సంధ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత హోంగార్డుల జీవనం ఆధ్వాన్నంగా మారిందన్నారు. హోంగార్డు రవీందర్‌ను ఉన్నతాధికారులు వేధింపులకు గురిచేసినట్లు తెలిపారు. రవీందర్‌ది ఆత్మహత్య కాదని, ప్రభుత్వం చేసిన హత్య అన్నారు. 2017లో హోం గార్డులను రెగ్యులరైజ్ చేస్తామని అసెంబ్లీ సాక్షిగా మాట ఇచ్చి మోసం చేశారని దుయ్యబట్టారు. రవీందర్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ తరపున రెండులక్షల ఆర్థిక సహాయం అందచేయనున్నట్లు ప్రకటించారు. రవీందర్ కుటుంబానికి 25లక్షల ఆర్థిక సహాయం, భార్యకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, రవీందర్ పిల్లలు చదువుకునే వరకు ఆర్థిక సహాయం అందచేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత హోం గార్డులకు మేలు జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజాశాంతి పార్టీ అధ్యక్షులు కె.ఎ.పాల్ మాట్లాడుతూ తెలంగాణ వచ్చినప్పటి నుంచి హోం గార్డులు మనోవేదనను గురవుతున్నారన్నారు. ఇకనైనా హోంగార్డుల న్యాయమైన డిమాండ్లను తీర్చాలని డిమాండ్ చేశారు. మృత్యుడి భార్య సంధ్యకు మూడులక్షల ఆర్థిక సహాయం అందచేస్తామన్నారు. అంతే కాకుండా ప్రతి ఒక్కరు ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా ఉస్మా నియా ఆసుపత్రి వద్ద తీవ్ర ఉద్రికత్త పరిస్థితి నెలకొంది. ముందు జాగ్రత చర్యగా సుల్తాన్‌బజార్ ఎసిపి బాలగంగిరెడ్డి ఆధ్వర్యంలో అదనపు పోలీసు బలగాలను ఏర్పాటు చేశారు.

## ధాన్యం టెండర్ల గడువు పెంపు

**హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** ధాన్యం వేల వేసేందుకు గాను బిడ్డింగ్ నిమిత్తం టెండర్లు వేసే గడువును తెలంగాణ సర్కార్ పొడిగించింది. రాష్ట్రంలో నిల్వ ఉన్న దాదాపు కోటి టన్నుల ధాన్యంలో ధాన్యంలో నలుగో వంతు కింద 25 లక్షల టన్నులను వేలం వేసేందుకు గ్లోబల్ టెండర్ల స్వీకరణకు గడువు తేదీని సెప్టెం బరు 12 వరకూ పొడిగించింది. గ్లోబల్ టెండర్లను స్వీకరించడానికి తొలుత గడువును సెప్టెంబరు 2వ తేదీగా నిర్ణయించింది. అయితే రాష్ట్రంలోని ధాన్యం నిల్వలను వేలం వేసే ప్రక్రియలో మార్పులు చోటు చేసుకున్నాయి. టెండర్ల నిబంధ నలకు సంబంధించిన మార్గదర్శ కాలపై విమర్శలు రావడంతో వాటిలో సర్కార్ మార్పులు చేసింది. ధాన్యం పరిమాణం, బిడ్డర్ల వార్షిక లావాదేవీలు, నికర విలువను గణనీయంగా తగ్గింది. 25 లక్షల టన్నులను ఈ టెండర్ పద్ధతిన అమ్మకం చేసేందుకు గాను ప్రభు త్వం వాటిని ఆరు లాట్లుగా టెండర్లు పిలిచింది. అయితే తాజాగా మారిన నిబం ధనలతో వాటిని 25 లాట్లుగా విభజిం చింది.

అలాగే ఈ టెండర్ల ప్రక్రియలో పాల్గొనే సంస్థలకు 1,000 కోట్ల రూపాయల టర్నోవర్, నెట్ వర్త్ 100 కోట్ల రూపాయల ఉండాలనే నిబం ధనలను సవరించింది. దీని ప్రకా రం టెండర్లలో పాల్గొనే కంపెనీల వార్షిక లావాదేవీలు 200 కోట్ల రూపాయలు, బిడ్డర్ నెట్ వర్త్ 20 కోట్ల రూపాయలు ఉంటే సరిపోతుందని మార్పులు చేసింది. మారిన నిబంధనల నేపథ్యంలో ఈ నెల 12వ తేదీ వరకూ బిడ్డింగ్ దాఖలు చేసేందుకు గడువు పొడిగించింది. అదే రోజు సాయంత్రం 5 గంటలకు టెక్నికల్ బిడ్ తెరుస్తుంది. మర్నాడు ఉదయం 11 గంటలకు ఫైనాన్షియల్ బిడ్‌ను తెరుస్తుంది. వీటిల్లో ఎక్కువ బిడ్‌ను కోట్ చేసిన సంస్థకు టెండర్‌ను అప్పగించనుంది.

## జానయ్యయాదవ్‌పై పెట్టిన అక్రమ కేసులను

# బేషరుతుగా ఎత్తివేయకుంటే ఉద్యమం

● పలు సంఘాల నేతలు హెచ్చరిక



జానయ్యయాదవ్‌కు మద్దతు ప్రకటించిన వివిధ సంఘాల నేతలు

**హైదరాబాద్ (సైఫాబాద్), సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** సూర్యాపేట జిల్లా డిసిఎంఎస్ ఛైర్మన్ వట్టె జానయ్యయాదవ్‌పై ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులను బేషరతుగా తక్షణమే ఎత్తివేయాలని పలువురు నేతలు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. పలు సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ వట్టె జానయ్య బహుజన బిడ్డగా బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ప్రజలకు అండగా ఉంటున్నారని, ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నారనే ఉద్దేశంతోనే మంత్రి జగదీశ్వర్‌రెడ్డి కుట్రపన్ని 76 తప్పుడు కేసులు పెట్టించారని, అలాగే ఆయన కుటుంబంపై దాడులు చేయిస్తున్నారని ఆరోపించారు. 56 శాతం ఉన్న బిసిలు ఇంకా ఎంతకాలం బానిసలుగా జీవిస్తారని, ఓటు విలువ తెలుసుకుని బిసి,ఎస్సీ,ఎస్టీలు వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వి.హనుమంతరావు మాట్లాడుతూ కెసిఆర్ ఒక్కరి వల్ల తెలంగాణ రాష్ట్రం రాలేదని, కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చారని స్పష్టం చేశారు. ఎంఆర్‌పిఎస్ జాతీయ అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ మాట్లాడుతూ జానయ్య భవిష్యత్తును దెబ్బ తీయాలని ప్రభుత్వం చూస్తే కెసిఆర్, జగదీశ్వర్‌రెడ్డిలకు భవిష్య త్తు ఉండదని హెచ్చరించారు. సమావేశంలో జానయ్య భార్య రేణుకయాదవ్, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్య నారాయణ, బిజెపి రాష్ట్ర నాయకురాలు తుల ఉమ తది తరులు పాల్గొన్నారు.

## జలమండలి మేనేజర్‌పై దాడికి జెఇఎ ఖండన

**హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** జలమండలి మేనేజర్‌పై శుక్రవారం జరిగిన దాడిని జలమండలి ఇంజనీర్స్ అసోసియేషన్(జెఈఏ) ఖండించింది. ఈ దాడికి వ్యతిరేకంగా ఖైరతాబాద్‌లోని ప్రధాన కార్యాలయంలో జేఈఏ సభ్యులు నిరసన తెలియజేశారు. జలమండలి ఓ అండ్ ఎం డివిజన్ 24 తెల్లాఉూర్‌లో మురళీకృష్ణ మేనేజర్‌గా పనిచేస్తున్నారు. బుధవారం క్షేత్రస్థాయిలో విధులు నిర్వర్తిస్తున్న సమయంలో తెల్లాపూర్‌మున్సిపల్ చైర్ పర్సన్ లలిత భర్త సోమిరెడ్డి, మేనేజర్ మురళీ కృష్ణను కులం పేరుతో దూషిస్తూ చేయి చేసుకున్నాడు. ఈ దాడిపై మేనేజర్ సదరు సోమిరెడ్డిపై జలమండలి విజిలెన్స్ అధికారులను ఫిర్యాదు చేశారు.

రాష్ట్ర డిజిపి సైబరాబాద్ పోలీసు కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి చట్ట ప్రకారం శిక్షించాలని కోరారు. ఇటీవల కాలంలో జలమండలి ఇంజనీర్లపై దాడులు పెరుగుతున్నాయని అసోసియేషన్ సభ్యులు ఆందోళన వ్యక్తంచేశారు. తమ అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో ప్రజలకు సేవ చేస్తున్నప్పటికీ ఇలాంటి ఘటనలు దురదృష్టకరమన్నారు. ఏమైనా ఫిర్యాదులు ఉంటే శాంతి యుతంగా, ఉన్నతాధికారుల దృష్టిలో తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని సూచిం చారు. ఇలాంటి ఘటను మరోసారి జరగకుండా, ఇంజనీర్ల రక్షణ కోసం బోర్డు సీనియర్ ఇంజనీర్లతో ఒక కమిటీ వేసి తగినచర్యలు తీసుకోవాలని, అసోసియేషన్ సభ్యులు ఎండి దానకిషోర్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు.

తెలంగాణ ప్రభుత్వం
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, PR డివిజన్ :: సత్తుపల్లి
టెండరు ప్రకటన
సమోదిత కాంట్రాక్టర్ల నుండి (GOMs.No.66, I&CAD (రిఫార్మ్స్) విభాగం, తేది: 20.04.2015 ప్రకారం అర్హత పరిగణన) దిగువ పనికి ఆన్‌లైన్ టెండర్లు కోరబడుతున్నవి. క్ర.సం.01, 02 టెండర్ ప్రకటన నిట్ సం.లు 96, 97/2023-24 తేది: 06.09.2023, 01 పనికి, పిలుపు సంఖ్య 4వ పిలుపు. గ్రాంట్ CDP (MLA) 2022-23, 02వ పనికి, 1వ పిలుపు, గ్రాంట్ DMFT నిధులు, 01, 02 పని పేరు: తల్లాడ (M) మిట్టపల్లి (GP) వద్ద క్రైస్తవ స్మశాన భూమికి ఫెన్సింగ్ ఏర్పాటు, పెనుబల్లి (M) లంకపల్లి (GP) బిసి వాడలో లైబ్రరీ-కం-రీడింగ్ హాల్ మిగిలిన నిర్మాణం. అంచనా ధర (లక్షలలో): 01 పనికి: రూ.3.00, 02 పనికి: రూ.10.00 మొత్తం: 13.00. రెండింటికీ సంబంధిత EE, పేరు, చిరునామా: శ్రీ జీవిఆర్. చంద్రమౌళి బి.టెక్, టెండర్ నిబంధనలు, తదుపరి వివరాలకు SBD & షెడ్యూల్ పైపనికి: 13.09.2023 నుండి ఆపై, ఇ-మార్కెట్ ప్లేస్ https://tender.telangana.gov.in/login.html నుండి పొందవచ్చును. చివరి తేది: 20.09.2023.
DIPR.No.1587-DP/CL/Advt/1/2023-24, తేది: 08.09.2023 సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్

వార్త

ప్రముఖ రాజకీయపక్షాలు ఫలితాలకుగాక, విధానాలకు ప్రాధాన్యమిస్తాయి.

-డి. టోక్వివిల్లి

# నేరచరితులను తిరస్కరించలేమా?

'రాజ్యం వీరభోజ్యం' అన్న రాజుల కాలం నాటి క్షాత్రధర్మాన్ని నేటికీ మన నేతలు మరిచిపోలేకపోతున్నారేమోననిపిస్తున్నది.


డబ్బులు వెదజల్లో, మద్యం ఏరులా పారించో, టక్కుటమార విద్యలెన్నైనా ప్రదర్శించో ఎన్నికల్లో విజయం సాధించాలనే ఏకైక లక్ష్యంగా చాలా మంది నేతలు వ్యవహరిస్తుండడంతో రాజకీయాల్లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. ఇది ఇప్పటికిప్పుడు పుట్టిన సంప్రదాయంకాకపోయినా రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. ప్రధానంగా ఎమ్మెల్యే లాంటి పదవులకు గతంలో ఎన్నడూలేని విధంగా ప్రాధాన్యత పెరగడంతో ఆ పదవుల ఆరాటంలో చేయరాని, చేయకూడని పనులకు కూడా కొందరు ప్రజాప్రతినిధులు సాహసం చేస్తున్నారు. ఏమిచేసి అయినా పదవి దక్కించుకోవాలనే పోరాటంలో కొందరు తొక్కుతున్న అడ్డదారులకు అంతే లేకుండాపోతున్నది. రాత్రికిరాత్రే పార్టీలు మారడానికి వెనుకాడడం లేదు. ప్రజలు ఏమనుకుంటారో? వారికి ఏమని సమాధానం చెప్పుకోవాలి? తదితర విషయాలు ఏమీ పట్టించుకోవడం లేదు. ఎవరు ఏమనుకున్నా చీదరింపులు ఎదురైనా పదవుల ఆరాటంలో అవేమీ కన్పించడం లేదు. ఆరాట పోరాటాల్లో చట్టం, నిబంధనలను ఖాతరు చేయని వారు కూడా ఎందరో ఉన్నారు. చట్టమన్నా, అది అమలు చేసే అధికారులన్నా జంకుబొంకు లేకుండాపోతున్నది. ఎన్నికల సమయంలో తనిఖీల్లో కోట్లాది రూపాయలు పట్టుబడుతున్నదంటే పరిస్థితి ఏ స్థాయికి చేరిందో అర్థం చేసుకోవచ్చు. ఓటర్లను ప్రభావితం చేసేందుకు డబ్బు, చీరలు, ముక్కుపుడకలు, కమ్మలు ఒకటేమిటి ఏవి ఇస్తే వారు ఓటు తమకేస్తారోననే తర్జనభర్జనలు చేసి అవి ముందుగానే స్టాక్ చేసుకుంటున్నారు. గత ఎన్నికల సమయంలో కూడా ఇలాంటి ఎన్నో పట్టుబడ్డాయి. ఎన్నికల్లో డబ్బు వెచ్చించడంలో తెలుగు రాష్ట్రాలు కూడా గుర్తింపు తెచ్చుకునే స్థాయిలోకి ఎదిగాయి. అందుకు ముఖ్యకారణం చట్టం పట్ల భయభక్తులు లేకపోవడం. ప్రధానంగా కేసుల పరిష్కారంలో జరుగుతున్న తీవ్ర జాప్యం నేరచరితులకు ధైర్యాన్ని ఇస్తున్నది. ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడినట్లు దాఖలైన కేసులు ఏళ్లతరబడి వివిధ స్థాయిల్లో కోర్టుల్లో పెండింగులో ఉంటున్నాయి. వాటిపై తీర్పు వచ్చేసరికి ఐదేళ్ల కాలపరిమితి కూడా దాటి మళ్లీ కొత్తగా ఎన్నికలు వస్తున్నాయి. పెరుగుతున్న కేసులకు అనుగుణంగా కోర్టుల సంఖ్యను, సిబ్బందిని పెంచక పోవడం వల్ల ఇతర కేసులతోపాటు ఈ కేసులు కూడా పెండింగ్‌లో పడుతున్నాయి. ప్రస్తుతం ఉన్న కేసులు అన్నీ పరిష్కారం కావడానికి ఎన్ని దశాబ్దాల సమయం పడుతుందో చెప్పలేని పరిస్థితి. అందుకే 'సత్వర న్యాయం' అనే నినాదంతో 1990లో ప్రారంభమైన న్యాయసంస్కరణలు నేటికీ పూర్తిగా వాస్తవరూపం దాల్చలేకపోతున్నాయి. కోర్టుల్లో జరుగుతున్న జాప్యంతో కొందరు వక్రమార్గాన్ని ఎన్నుకుంటున్నారు. ప్రజాకోర్టులు, సెటిల్‌మెంట్లు, రౌడీలు, గుండాల రాజ్యంగా మారిపోతున్నది. దీంతో నేరచరితులు పెరిగిపోతున్నారు. వీరిలో కొందరు రాజకీయాల్లోకి ప్రవేశించడంతో మరింత కలుషితమైపోతున్నాయి. సచ్ఛీలురకు చోటులేకుండాపోతున్నది. అంతేకాదు ప్రజల్లో రాజకీయాల పట్ల హేయభావం కూడా ఏర్పడుతుంది. విద్యావంతులు, మేధావులు, రాజకీయాల్లోకి రావాలని కొందరికి మనసులో ఉన్నా పరిస్థితులు, పెరిగిన వ్యయం అన్నీ వారిని ముందుకు అడుగువేయనీయడం లేదు. గతంలో ఎంతో పటిష్టంగా విద్యార్థి సంఘాలు ఉండేవి. వాటికి ఎన్నికలు జరిగాయి. అక్కడి నుంచి మంచి నాయకులు ఉద్భవించేవారు. విద్యాసమస్యలే కాక సాధారణ పౌరుల సమస్యలపై కూడా ఆనాటి విద్యార్థి నాయకులు స్పందించేవారు, ఉద్యమించేవారు. హోటళ్లలో తినుబండారాల రేట్లు పెరిగినా విద్యార్థి సంఘాలు ఉద్యమించిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ప్రజాసమస్యలపై విద్యార్థి సంఘాలకు వారి నాయకులకు ఒక అవగాహన ఉండేది. విశాఖ ఉక్కు ఉద్యమం విద్యార్థినాయకులు నిర్వహించిందే. కానీ విద్యార్థి సంఘాల ఎన్నికలు రద్దు కావడంతో పోటీతత్వం సన్నగిల్లింది. పార్టీలకు అనుబంధంగా ఉన్న సంఘాల్లో నామినేషన్లపై నియమితులవుతున్నారు. దీంతో విద్యార్థుల్లో కూడా నాయకత్వ లక్షణాలు కొరవడుతున్నాయి. మరొకపక్క నేర చరితులు నేరుగా రాజకీయాల్లోకి ప్రవేశిస్తున్నారు. గతంలో ఉత్తరభారతంలో ఉండే సంస్కృతి ఇప్పుడు దక్షిణానికి కూడా విస్తరించింది. మొత్తం మీద ప్రజాస్వామ్యం ఖరీదైన వ్యాపారంగా మారిపోయింది. రాజకీయాలు రానురాను డబ్బున్న నేరచరితుల గుత్తసొత్తుగా మారిపోయి ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయి. ఆదర్శ విధానాలు, నీతి నిజాయితీలు దూరంగా నెట్టబడుతున్నాయి. గెలుపు గుర్రాల కోసమే పార్టీలు కూడా అన్వేషిస్తున్నాయి. ఏమి చేసిఅయినా, మరెన్ని తప్పులకు పాల్పడైనా విజయం దక్కించుకోగలడనే నమ్మకం ఉన్నవారికే టిక్కెట్లు కేటాయించే దుస్సంప్రదాయానికి రాజకీయాలు దిగజారాయి. తాముచేసిన తప్పులు ఎక్కడ తమను భూస్థాపితం చేస్తాయో అనే అనుమానంతో పదవీవ్యామోహంతో భయపడిపోయి ఆత్మవిశ్వాసం కోల్పోయి నైతిక విలువలకు తిలోదకాలు ఇచ్చి ప్రజాస్వామ్య సంప్రదాయాన్ని మంటగలుపుతున్నారు. ఏదిఏమైనా నేరచరితులను రాజకీయాల్లోకి ప్రవేశించకుండా అన్ని పార్టీలు నిర్ణయం తీసుకుంటే తప్ప ప్రజాస్వామ్యం వర్ధిల్లే పరిస్థితి లేదు.

అధికారం సంపాదించడం, నిలబెట్టుకోవడం, దానిని చెలాయించడం అనే కళే రాజకీయం.



జార్జి ఆర్వెల్

రాజకీయాలను, నీతిని విడివిడిగా పరిగణించేవారు ఆ రెండింటిలో దేనినీ, ఎన్నటికీ అర్థం చేసుకోలేరు.



రూసో

## ప్రజావాక్కు

### సంపన్న వర్గాల ఆగడాలు

మనదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి దాదాపు 76 సంవత్సరాలు ముగిసిపోతున్నప్పటికీ ఇంకను సంపన్న వర్గాలు సామాన్య ప్రజానీకంపై పెత్తందారీ పోకడలు అవలంభిస్తుండటం ఈ ప్రజాస్వామ్యానికి సిగ్గు చేటైన విషయం. అంటే దీని అర్థం స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు లభించింది కేవలం సంపన్న వర్గాలకే కానీ, సామాన్య ప్రజానీకానికి మాత్రం స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు లభించింది అనే మాట పచ్చి అబద్ధం. ఎందుకంటే ఈనాటికి కూడా ప్రతి విషయంలో సామాన్యులపై సంపన్న వర్గాల దౌర్జన్యాలు, అరాచకాలు కొనసాగుతూనే ఉన్నాయి. అయితే ఒక దురదృష్టకరమైన విషయం ఏమంటే చట్టాన్ని కాపాడాల్సిన కొంతమంది పోలీసు అధికారులు సంపన్నవర్గాల వారికి తొత్తులుగామారి న్యాయంఅనేది సామాన్య ప్రజానీకానికి అందకుండా చేస్తుండటం చాలా బాధాకరమైన విషయం. అంటే చట్టాన్ని రక్షించాల్సిన పోలీసు వ్యవస్థే ఆ చట్టాన్నే కాలరాస్తూ సంపన్న వర్గాలకు కొన్నిసందర్భాలలో బాసటగా నిలుస్తుండటం అత్యంత ఆందోళన కలిగించే విషయం. ఇంతటి దారుణ, అనారోగ్య పరిస్థితిమన సమాజంలో ఈనాటికి కొనసాగుతుండడం సామాన్య ప్రజానీకం యావత్తు ఏమాత్రం జీర్ణించుకోలేని విషయం.

-బి. మధుసూదనరెడ్డి, బేతంచెర్ల, నంద్యాలజిల్లా

### పెరుగుతున్న నిరుద్యోగం

నిరుద్యోగం అనే పెనుభూతంగా విస్తరిస్తోంది. ప్రజల జీవన విధానం మెరుగుపడిందని కొన్ని ఉదాహరణలు చెప్పి రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. తాను మద్యం సేవించి నలుగురికీ మద్యం ఇవ్వడం అభివృద్ధి అంటా. అలాగే ఖరీదైన వస్తువులు కొని వాడడంకూడా అభివృద్ధి అంటున్నారు. నిరుద్యోగం ఉంటే జీతాలుండవు. ప్రజల కొనుగోలు శక్తి క్షీణిస్తుంది. కనుక కనీసం పది శాతం మందికి ఉద్యోగాలు కల్పిస్తే బాగుంటుంది. డబ్బు సర్క్యులేషన్ ఉంటుంది.

-కె.శశిధర్, విశాఖపట్నం

### దుష్టులతో ప్రమాదం

మంచివారు, దుష్టులు చూడటానికి ఒక్క మాదిరిగానే ఉంటారు. అయితే దుష్టుడెవరో, మంచివాడెవరో తెలుసుకోవడం మాత్రం కష్టం. ఎందుకంటే దుష్టులకు మనవల్ల సహాయం కలసివచ్చినప్పుడు వినయవిధేయతలను ప్రదర్శిస్తూ కాళ్లవేళ్ల పడతారు. వాళ్ల అవసరం తీరిన వెంటనే నిటారుగా నిలిచి అహంభావాన్ని వెల్లడిస్తారు. చేసిన ఉపకారాన్ని విస్మరిస్తారు. సహాయం చేసిన వారిపట్ల కృతజ్ఞత చూపకపోగా, అపకారం చేయడానికి కూడా వెనుకాడరు.

-కె. నాగేంద్ర, హైదరాబాద్

### జీ.వో.317 ఉపాధ్యాయులకు న్యాయం చేయాలి

స్థానికతకు సరికొత్త నిర్వచనం చెప్పిన జీవో 317 ఉపాధ్యాయులపాలిట గుదిబండగా మారింది. పుట్టి, పెరిగి విద్యాభ్యాసం కొనసాగించి ఉద్యోగం చేస్తున్న సొంత ప్రాంతాన్ని వదిలి పక్క జిల్లాకి పంపించడం అన్యాయం. వందల కిలోమీటర్ల దూరంలో మహిళలు చిన్నపిల్లలు ఉన్నారని కూడా చూడకుండా బలవంతంగా పంపించడం శోచనీయం. స్థానికత కోసం ఉద్యమించడం ఉద్యోగులపాలిట శాపంఅయింది. అధికారులకు ఎన్నిసార్లువిన్నవించినా పట్టించుకోవడం లేదు. ఉపాధ్యాయులు కుటుంబ సభ్యులతో నిరసన తెలియచేసిన విద్యాశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం మరీ దారుణం. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కూడా నిరసన తెలియచేసినాఫలితం లేకుండాపోయింది. మానవతా దృక్పథంతో ఉపాధ్యాయులను వెంటనే సొంత జిల్లాలకు పంపిస్తే బాగుంటుంది.

-యాడవరం చంద్రకాంత్‌గౌడ్, హైదరాబాద్

### ఎటిఎం మిషన్లను మార్చాలి

ఈమధ్యకాలంలో కొన్ని మండల కేంద్రాలలో ఎటిఎం మెషిన్స్ మొరాయించడంఅనేది ఒక సర్వసాధారణ విషయంగా మారిపోయింది. దీంతో ఆయా మండల కేంద్రంలోని గ్రామాల ప్రజలు, స్థానిక మండల కేంద్రానికి చెందిన ఖాతాదారులకు ఈ వ్యవహారం ఒక తలపోటుగా పరిణమించింది. ఎందుకంటే బ్యాంకులలో డబ్బును డిపాజిట్ చేసేందుకో, విత్‌డ్రా చేసేందుకో వెళ్లే ఖాతాదారులు బ్యాంకులలోఉండే తీవ్రరద్దీవల్ల వారు ఎక్కువగా ఎటిఎం మెషిన్స్‌ను ఆశ్రయిస్తూ ఉంటారు. కొన్ని మెషిన్స్ కేవలం డబ్బు డిపాజిట్ చేసేందుకు మాత్రమే ఉపయోగపడితే, మరికొన్ని మెషిన్స్ ఏమో కేవలం విత్‌డ్రా చేసుకునేందుకు మాత్రమే ఉపయోగపడుతుంటాయి. మరికొన్ని మిషిన్స్ అయితే అసలు పనే చేయవు. పనిచేసినా ఒక్కోసారి డబ్బు ఉండదు. పాతపడినమెషిన్స్‌ను ఎప్పటికప్పుడు మార్చకుండా, వాటికి రిపేర్స్ చేయకుండా కాలయాపన చేస్తూ అప్పటికప్పుడు పని చేసేలా వాటికి స్టికర్స్ వేసి అలాగే ఉంచుతున్నారు.

-బి.మధుసూదనరెడ్డి, బేతంచెర్ల, నంద్యాలజిల్లా

### దివ్యాంగులకు రుణమాఫీ!

తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఎన్నికలముందు రైతులకు, మహిళాసంఘాలకు, వివిధ అన్నివర్గాల ప్రజలకు ప్రభుత్వ బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలను మాఫీ చేయడం జరుగుతుంది. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రప్రభుత్వం వికలాంగుల సంక్షేమశాఖ ద్వారా వికలాంగుల రుణమాఫీ లక్ష రూపాయల వరకు తీసుకున్న రుణాలను మాఫీ చేయాలి.

-డాక్టర్ ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

# ఏలినవారి నిర్వాకంతో వెక్కిరిస్తున్న ధరలు

**ఎన్ని చట్టాలు తెచ్చినా, మరెన్ని చర్యలు తీసుకుంటున్నా ఈ ధరల పెరుగుదల ఆగడం లేదు. బీదాబిక్కేకాదు సామాన్యులు అందుకోలేనంతగా పెరిగిపోతున్నాయి. ఉన్న డబ్బును ఎలా ఖర్చుపెట్టాలో తోచని వారికి, నల్లధనస్వాములకు ఏవస్తువు ధర ఎంతపెరిగినా చీకూచింత ఉండకపోవచ్చు. కానీ కూలీనాలి చేసుకునేవారు, రెక్కాడితే డొక్కాడని వారు, నెలజీతం మీదనే ఆధారపడి జీవనంసాగించే మధ్యతరగతి పరిమితి ఆదాయ వర్గాలదే సమస్య అంతా. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర పాలకులు అదుపులేకుండా పెరిగిపోతున్న ధరల విషయంలో నిర్దిష్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.**

ఒక్క మాట

దామెర్ల సాయిబాబ

'పదాల కన్నా గొప్పది వాక్‌శక్తి. వాక్‌శక్తి కన్నా గొప్పది మనస్సు. మనస్సు కన్నా గొప్పది సంకల్పం. మన పాలకుల్లో ఆ సంకల్ప లోపం కారణంగా ప్రజలకు ఇక్కట్ల మీద ఇక్కట్లు వచ్చిపడుతున్నాయేమోననిపిస్తున్నది. ఇతర సమస్యల మాట ఎలా ఉన్నా రోజురోజుకు పెరిగిపోతూ ప్రజాజీవితాలను నరకప్రాయంగా మారుస్తున్న నిత్యావసర వస్తువులను అదుపులోకి తెచ్చే ఆలోచన కానీ, ప్రయత్నం కానీ త్రికరణశుద్ధిగా జరగడం లేదేమోననిపిస్తున్నది. ధరల నియంత్రణకు సమీక్షలకు, సమావేశాలకు కొరత లేదు. కమిటీల మీద కమిటీలు వేస్తున్నారు. పెరుగుతున్న ధరలపై ఉక్కుపాదం మోపుతాం, అవసరమైతే ఎస్మా చట్టాన్ని ప్రయోగిస్తాం అంటూ హెచ్చరికలు జారీ చేస్తున్నారు. కానీ ఇవేమీ పట్టించుకునే పరిస్థితులు దళారులు లేరు. ప్రస్తుత పాలకులే కాదు ఏ పార్టీ అధికారంలో ఉన్నా ధరలు పెరగడం, వాటిని నియంత్రిస్తామని చెప్పడం అక్రమ నిల్వలు చేసేవారిపై చర్యలు తీసుకొని జైళ్లకు పంపుతామని బెదిరించడం ఒక రివాజుగా మారిపోయింది. ఈ విషయంలో గతంలో ఎప్పుడూ చర్యలు తీసుకోలేదని చెప్పడం లేదు. రకరకాల చట్టాలు తెచ్చారు. బ్లాక్ మార్కెటీరియన్లను జైళ్లకు పంపించారు. ప్రభుత్వమన్నా, అందులో పనిచేసే అధికారులన్నా గడగడలాడిన సందర్భాలు లేకపోలేదు. కానీ రానురాను అవి తగ్గిపోతున్నాయి. అధికారులను వారి వారి విధులను స్వేచ్ఛగా చేయనీయడం లేదేమోననిపిస్తున్నది. అన్నింటిలోనూ మితిమీరిన రాజకీయ జోక్యం పెరిగిపోతున్నది. రాజకీయమే వ్యాపకంగా జీవించే వారి సంఖ్య క్రమేపీ తగ్గిపోతున్నది. డబ్బు సంపాదనే ధ్యేయంగా మారుతోంది. ఎన్నికలు కూడా అలా రూపాంతరం చెందుతున్నాయి. ఇందులో ప్రజల బాధ్యత కూడా కొంతవరకు ఉందని చెప్పక తప్పదు. కొందరు బడావ్యాపారులతో మరికొందరు రాజకీయాలకు అవినాభావ సంబంధాలు ఏర్పడుతున్నాయి. కావడి ఎన్నివంకర్లు తిరిగినా చివరకు ఇంటికి చేరకతప్పదన్నట్లు ఈభారమంతా ప్రజలు భరించక తప్పడం లేదు. దీంతో ఎన్ని కేకలు పెట్టినా, మరెన్ని హెచ్చరికలు చేసినా తమను ఏమీ చేయలేవనే భావన అక్రమవ్యాపారుల్లో అంతకంతకు పెరిగిపోతున్నది. ధరలు అదుపు తప్పడానికి కారణాల్లో ఇదొకటి. ద్రవ్యోల్బణంతోపాటు మార్కెట్ మాయాజాలం కూడా ఉందనేది నిర్వివాదం. ప్రస్తుతం అదుపులేకుండా పెరుగుతున్న ధరలు అన్ని వర్గాల ప్రజలను ఆందోళన కలిగిస్తున్నాయి. అసలు ధరలు ఎప్పుడు పెరుగుతాయో? ఎందుకు పెరుగుతాయో?, మళ్లీ ఎందుకు తగ్గుతాయో? సామాన్యులకు ఎంతకు అర్థంకాని రహస్యం. మొన్న టమోట ధరలు ఒక్కసారిగా చరిత్రలో లేనివిధంగా కిలో రూ.200కుపైగా ఎగబాకాయి. మళ్లీ ప్రస్తుతం అవి కిలో మూడురూపాయలకు పడిపోయాయి. రవాణా ఖర్చులు రాక అన్నదాతలు గత రెండు మూడు రోజులుగా రోడ్లపై పారబోస్తున్నారు. నిత్యం అవసరమయ్యే బియ్యం ధరలు తీసుకున్నా వాస్తవంగా తెలుగు రాష్ట్రాల్లో అంచనాలకు మించి వరి పంట పండింది. దిగుబడులు ఇబ్బడిముబ్బడిగా వచ్చాయి. వాటిని అమ్ముకోవడం రైతులకు కష్టసాధ్యమైంది. తెలంగాణ ప్రభుత్వమే ముందుకు వచ్చి కొని కొంతమేరకు రైతులను ఆదుకుంది. కానీ ఇప్పుడు ఒక్కసారిగా బియ్యం ధరలు పెరిగిపోయాయి. మొన్నటివరకు క్వింటాలు రూ.3,500 ఉన్న బియ్యం ధర ప్రస్తుతం కొన్ని ప్రాంతాల్లో నాణ్యమైన బియ్యం రూ.6000కు పెరిగింది. ఇక ప్రొటీన్ అధికంగా లభించే కందిపప్పు ధర గత ఆరునెలల్లో యాభైశాతానికి పైగా పెరిగింది. మొన్న జనవరిలో రూ.110 ఉంటే ప్రస్తుతం రూ.170 నుంచి రూ.200 వరకు పలుకుతున్నది. కందిపంట సాగు తెలుగు రాష్ట్రాల్లో కొంతమేరకు తగ్గినా పొరుగునున్న మహారాష్ట్ర నుంచి వస్తున్నది. ఉల్లిగడ్డ నిన్నమొన్నటివరకు ఇరవై, ముప్పైరూపాయల వరకుఉన్నది. ఇప్పుడది యాభైకి చేరుకున్నది. మరో రెండు, మూడు వారాల్లో వంద రూపాయలకు చేరుకున్నా ఆశ్చర్యపోవాల్సిన పనిలేదు. ఈ ఉల్లి, కంది, తదితర పంటలను మహారాష్ట్రలోని కొందరు రాజకీయపెద్దలు, మరికొందరు బడా వ్యాపారులు నియంత్రిస్తున్నారు. ఇక అన్నింటికంటే జీలకర్ర ధర నాలుగు వారాల క్రితం కిలో రూ.300లోపే ఉండేది. ఇప్పుడది రూ.700లకుపైగా చేరుకుంది. చింతపండు రూ.120 నుంచి రూ.190 వరకు కిలో అమ్ముతున్నారు. నూనెల ధరలు కొంత తగ్గి నిలకడగా ఉన్నా మళ్లీ ఎప్పుడు, ఏమేరకు పెరుగుతాయో చెప్పలేని పరిస్థితి. నియంత్రణ కమిటీ పెట్టినా అవి సమీక్షలతో కాలం గడుపుతున్నాయి. వాతావరణంలో వచ్చిన మార్పుల కారణంగా అయితే అతివృష్టి, లేకుంటే అనావృష్టితో పంటల సాగు తగ్గడం చీడపీడలతో వేసిన పంటలు కూడా దిగుబడులు తగ్గడం వాస్తవమే. కానీ ఈ విషయంలో పాలకులకు ముందుచూపు లేకపోవడం దురదృష్టకరం. ఇలాంటి పరిస్థితులు ఎదుర్కొనేందుకు పటిష్టమైన ఒక వ్యవస్థను మన పెద్దలు ఏనాడో ఏర్పాటు చేశారు. కానీ ఆవ్యవస్థ కూడా రానురాను నిర్వీర్యమైపోతున్నది. ప్రజలకు నిత్యం అవసరమయ్యే సరుకుల కొరత ఏర్పడినప్పుడు సామాన్యులకు అందుబాటులో లేకుండా ధరలు పెరుగుతున్నప్పుడు ఒకపద్ధతి ప్రకారం ప్రజలకు కొంతమేరకైనా సరసమైన ధరలకు అందించేందుకు ఒక వ్యవస్థను ఏర్పాటు చేశారు. కాలక్రమేణ అదే ప్రజాపంపిణీ వ్యవస్థగా రూపాంతరం చెందింది. భారతదేశానికి సంబంధించినంత వరకు 1881 ప్రాంతంలో తీవ్రక్షామం ఏర్పడి సరుకులు లభించకపోవడం, లభించినా కొనే ఆర్థిక పరిస్థితి లేకపోవడంతో అనేకమంది ఆకలి చావులతో అసువులు బాయడంతో ఆనాటి బ్రిటిష్ పాలకులు ఈ సమస్యను అధిగమించేందుకు ఆకలిచావుల నుండి బీదాబిక్కి ప్రజలను కాపాడేందుకు ఒక కమిటీని ఏర్పాటు చేశారు. ఆనాడు ఆహార కొరతకు మూలకారణమైన కరవులు. ఆ కరవులు ఎందుకు వస్తున్నాయి? ఎలా నివారించాలి? ఆహార ధాన్యాలు ప్రజలకు సరసమైన ధరల్లో ఎలాఅందుబాటులో ఉంచాలి? తదితర అంశాలపై అధ్యయనం చేసిన ఆ కమిటీ కొన్ని సూచనలు చేసింది. ఆకలి తీర్చుకునేందుకు ప్రజలకు నేరుగా చౌకదుకాణాల ద్వారా సబ్సిడీ ధరలతో కొంతవరకు సరుకులు అందివ్వడం ఆదాయం కల్పించేందుకు ప్రభుత్వపరంగా పనులు చేపట్టడం, అలాగే సరుకులు కొందరిచేతుల్లో నిల్వఉండకుండా చూడడం వంటి సూచనలు చేసింది. అయినా ఆనాటి ప్రభుత్వం పట్టించుకోలేదు. 1943లో ఏర్పడిన తీవ్రక్షామం దేశవ్యాప్తంగా ఎంతోమంది ఆకలితో చనిపోగా ఒక్క బెంగాల్‌లోనే ముప్పైలక్షల మందికిపైగా ప్రాణాలు కోల్పోవడంతో బ్రిటిష్ ప్రభుత్వం బెంబేలెత్తింది. పరిస్థితి అంతకంతకు విషమిస్తుండడంతో గతంలో కమిటీ చేసిన ప్రతిపాదనలను బయటకు తీశారు. ఆనాటి నుంచి అంతోఇంతో అమలు చేస్తూనే ఉన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా కొనసాగించారు. దేశంలో టీ, కాఫీవాడకం పెరగడంతో పెరిగిన డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకొని చక్కెరను కూడా రేషనింగ్‌లోకి చేర్చారు. ఒకపక్క ఇది కొనసాగుతున్నా అక్రమ నిల్వలు పెరగడం, కృత్రిమకొరత సృష్టించడం రేషనింగ్ సరుకుల సేకరణసమస్యగా మారడం, మరొకపక్క రైతులకు గిట్టుబాటు ధర రాకపోవడం, వ్యాపారుల దయాదాక్షిణ్యాలపై ఆధారపడడం వంటి పరిస్థితులు ఏర్పడ్డాయి. దీనిని అధిగమించేందుకు 1965లో భారత ఆహారసంస్థ (ఎఫ్‌సిఐ) ఏర్పాటు చేశారు. మార్కెట్ ధరలు పడిపోయినప్పుడు రైతులు నష్టపోకుండా వారివద్ద నుండిప్రభుత్వం ప్రకటించిన కనీసమద్దతు ధరకు ఎఫ్‌సిఐ కొనుగోలుచేస్తుంది. మిల్లర్లు, వ్యాపారులు కొనుగోళ్లు చేసిన ధాన్యంలో కూడా కొంతశాతం విధిగా ఎఫ్‌సిఐకి ప్రభుత్వం ప్రకటించిన ధరలకు లెవీగా ఇవ్వాల్సిందిగా నిబంధనలను విధించారు. అలా ఉత్పత్తిదారులు నష్టపోకుండా వినియోగదారులకు భారం పడకుండా ధరలను అదుపులో ఉంచుతూ ఇంకొకపక్క పేద, బడుగు, బలహీనవర్గాలకు సబ్సిడీ కింద సరుకులు అందించే కార్యక్రమంలో ఎఫ్‌సిఐ కీలకపాత్ర వహించింది. అలాగే ధరలను అదుపు చేసేందుకు నల్లబజారులకు తరలకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. అందులో భాగంగానే నిత్యావసర వస్తువుల చట్టాన్ని కూడా తీసుకువచ్చారు. ఎన్ని చట్టాలు తెచ్చినా, మరెన్ని చర్యలు తీసుకుంటున్నా ఈధరల పెరుగుదల ఆగడం లేదు. బీదాబిక్కేకాదు సామాన్యులు అందుకోలేనంతగా పెరిగిపోతున్నాయి. ఉన్న డబ్బును ఎలా ఖర్చుపెట్టాలో తోచనివారికి, నల్లధనస్వాములకు ఏవస్తువు ధర ఎంతపెరిగినా చీకూచింత ఉండకపోవచ్చు. కానీ కూలీనాలి చేసుకునేవారు, రెక్కాడితే డొక్కాడని వారు, నెలజీతం మీదనే ఆధారపడి జీవనం సాగించే మధ్యతరగతి పరిమితి ఆదాయ వర్గాలదే సమస్య అంతా. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర పాలకులు అదుపులేకుండా పెరిగిపోతున్న ధరల విషయంలో నిర్దిష్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ●

# అందరికీ ఆరోగ్య ఆహారం అందేదెన్నడు?

ఐ.పి.రావు

మేడిపండు చూడు మేలిమై ఉండు, పొట్ట విప్పి చూడు పురుగులుండు అనేమాట మనదేశ మానవాభివృద్ధిలో నిజమే అన్నట్లు కనపడుతుంది. అనేక అంతర్జాతీయ నివేదికల్లో మనం ఏ స్థాయిలో ఉన్నామో తరచూ బహిర్గతం అవుతుంది. పేదరికం, నిరుద్యోగం, విద్య, వైద్యం, మానవాభివృద్ధి, మహిళల భద్రత వంటి అనేక సూచికల్లో మనం చాలా వెనుకబడి ఉన్నట్లు తేలింది. అయినా పాలకులు తరచూజబ్బలు చరుస్తూ ఎంతో అభివృద్ధి సాధించాం అని చెబుతున్నారు. కొన్ని సంక్షేమ పథకాలు అమలు చేయడంద్వారా కొంత మేరకు ఉపశమనం పొందుతున్నా, అనేకమంది పలు అంశాల్లో వెనుకబడి ఉన్నారు అనే మాటవాస్తవమే. దీనికి ప్రధానకారణం ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకపోవడం. విద్యావైద్యం ప్రైవేటీకరణ చేయడం. ఉత్పత్తి రంగాలను బలోపేతం చేయకుండా ఓట్లు దండుకునే పథకాలకే ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా నిజతలసరి ఆదాయం క్షీణిస్తుంది. దేశ ప్రజల్లో ఎక్కువ మంది తమ ఆదాయంలో ఎక్కువ శాతం విద్య, వైద్యంకోసం ఖర్చుచేస్తున్నారు. దీంతో ఆరోగ్యం, ఆహారం కోసం నిధులు లేక అనారోగ్యాలకు గురవుతున్నారు. తాజాగా 'స్టేట్ ఆఫ్ ఫుడ్ సెక్యూరిటీ అండ్ న్యూట్రిషన ఇన్ ది వరల్డ్' (యస్.ఓ.ఎఫ్.ఐ) నివేదిక 2023 ప్రకారం భారతదేశంలో సుమారు 74శాతం ప్రజలు హెల్తీడైట్ ఆరోగ్య, ఆహారం తీసుకోవడం లేదని తెలిపారు. బ్రిక్స్‌దేశాలు ఇటీవల నూతనంగా బ్రిక్స్‌లో చేరిన సభ్యదేశాలతో పోల్చినా మనదేశంహెల్తీడైట్ సూచికలో అట్టడుగున ఉన్నట్లు యస్.ఓ.ఎఫ్.ఐ, ఎఫ్.ఏ.ఓ సంస్థలు తాజాగా ప్రకటించాయి. అల్పాదాయ వర్గాల ప్రజలు మూడొంతుల్లో రెండువంతులు ఆరోగ్య ఆహారం కోసం ఖర్చు పెడుతున్నా హెల్తీడైట్ విషయంలో వెనుకబడి ఉండటం బాధాకరం. దీనికి ప్రధాన కారణం నిత్యావసర వస్తువులు, కూరగాయల ధరలు ఆకాశాన్నితాకుతూ, అందరికీ అందుబాటులో లేకపోవడమే.



నిన్నమొన్నటి వరకు టమోట ధరలు, నేటి ఉల్లిపాయ ధరలు మనంఅందరం ప్రత్యక్షంగా చూస్తూనే ఉన్నాం. నల్ల బజార్లు మాయాజాలం, దళారీలు, అంతకుమించి నకిలీ, కల్తీ పదార్థాలు ఎక్కడచూసినా కోకొల్లలుగా కనపడుతున్నాయి. రైతులకు లాభసాటిగా వ్యవసాయరంగం మార్చేందుకు పాలకులు చిత్తశుద్ధితో పనిచేయడంలేదు. కౌలు రైతుల కష్టాలు వర్ణనాతీతం. దీనికితోడు క్లైమేట్ చేంజ్ వెంటాడుతుంది. ముఖ్యంగా మన దేశాన్ని ప్రస్తుతం వెంటాడుతున్న అతిపెద్ద సమస్య నిరుద్యోగం. ఉద్యోగఉపాధి అవకాశాలు లేకపోవడం వల్ల పేదరికం పెరుగుతుంది. దీంతో ఆరోగ్య ఆహారం అందని ద్రాక్ష వలే ఉంటుంది. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ప్రజలు తమ ఆదాయంలో సుమారు52శాతం ఆహారం కోసమే ఖర్చుచేస్తున్నారు. మనదేశంలో హెల్తీడైట్ కోసం ప్రతిఒక్కరూ ప్రతిరోజూ 3.066 పిపిపి (పర్చేజింగ్ పవర పారటీ) డాటర్లు ఖర్చు చేస్తున్నారు. అదే ఆహారానికి అమెరికాలో కేవలం ఒక డాలర్ ఖర్చు చేస్తున్నారు. ఇక కొవిడ్-19 ప్రభావంతో 2021నుంచి హెల్తీడైట్ కోసం 9శాతం పైబడి ఆదాయాన్ని ఖర్చు చేస్తున్నారు. ఆసియా, ఆఫ్రికా దేశాలు కలిపి సుమారు 92 శాతం మంది హెల్త్‌డైట్ కొనే స్తోమత లేదు. ఆసియా, దక్షిణ ఆసియా దేశాల్లో 1.4 బిలియన్ల జనాభా హెల్త్‌డైట్ లేకుండా బాధపడుతున్నారు. అనగా ప్రపంచంలో హెల్త్‌డైట్ లేమితో బాధపడుతున్న వారిలో 72 శాతం ఈ ప్రాంతంలోనే ఉన్నారు. ఇక ఆఫ్రికా, తూర్పు, పశ్చిమ ఆఫ్రికా దేశాల్లో 712మిలియన్ జనాభా అనగా 85శాతం మంది హెల్త్‌డైట్ లేమితో బాధపడుతున్నారు. ఇక మనదేశంలో అనేకసంక్షేమ పథకాలు, ఉచిత పథకాలు, పెన్షన్‌స్కీమ్‌లు అమలు చేస్తున్నా నేటికీ అనేక చోట్ల కోట్ల మందికి మూడు పూటలా తిండి లేదు అంటే అతిశయోక్తికాదు. ఇక హెల్త్‌డైట్, పోషకాహారం విషయం నేతిబీరకాయలో నెయ్యి వంటిదే. ఇకనైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు విద్య, వైద్యం, ఆరోగ్యం, మంచినీరు వంటి కనీస వసతుల ఏర్పాటు చేయాలి. ప్రభుత్వాలు అనుత్పాదక వ్యయాలు తగ్గించుకోవాలి. వ్యవసాయ రంగం, పారిశ్రామిక రంగాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. నైపుణ్యాభివృద్ధికి పెద్దపీట వేయాలి. ●

# ప్రజలే గతం నుండి పాఠాలు నేర్చుకోవాలి!



సిహెచ్‌వి ప్రభాకర్‌రావు

ప్రజల మనోభావాలతో ఆడుకొంటూ, వారి కనీస అవసరాలను, క్షేత్రస్థాయిలోని మౌలిక సౌకర్యాలకన్నా గతంలో మరిచిపోయిన ఛాందస భావాలకే అధిక ప్రాధాన్యత ఇస్తూ, ప్రజలపై అధికారం చెలాయించడమే తమ లక్ష్యంగా ఉన్న నిరంకుశ రాజరిక వ్యవస్థలు ఎంతోకాలం పాలించినట్లు చరిత్రలో లేదు. నిరంకుశ, అహంకార భావాల రాజ్యాధినేతలు ఎప్పుడూ ప్రజల వ్యతిరేకతను మూటకట్టుకొన్నారు. రాజరిక వ్యవస్థలు కూలిపోయి, ప్రపంచంలో ప్రజాస్వామ్య ప్రభుత్వాలు ఏర్పడి శతాబ్దాలు గడుస్తున్నా, ఇంకా కొంత మంది నాయకులు, పూర్వకాలపు రాచరిక పద్ధతులకు, నిరంకుశ విధానాలకే ప్రాధాన్యత ఇస్తూ, ఆనాటి మూర్ఖపు ఛాందస భావాలను ఆధారం చేసుకొని, సామాన్యుల మనోభావాలతో ఆడుకోవడం, అందుకు కొంతమంది మేధావులు, తమ జ్ఞానాన్ని రంగరించి, వారికి సహకరించడాన్ని ఇంకా ప్రజలు అర్థం చేసుకోకుంటే ఇక రాబోయే రోజులన్నీ సామాన్యుని జీవితంలో చీకటి రోజులే. మళ్లీ మధ్యయుగం నాటి చీకటి రోజులే గొప్పవనే ప్రచారం జరుగుతుంది. భారతదేశంలో నిరంకుశ రాచరిక వ్యవస్థ, భూస్వామ్య పెత్తందారి వ్యవస్థలు కొత్తవేమీ కావు. వీటిని కాపాడుకోవడానికి ఆనాటి చదువుకొన్న మేధావులే రాజ్యం వెన్నంటి, పేద సామాన్య ప్రజానీకాన్ని మోసం చేశారు. ప్రజలపై అధికారం కావాలంటే పాలకులు తాము ఎన్నుకొన్న సన్మార్గంలో మూడు అంశాలు ప్రధానమైనవిగా చెప్పుకోవచ్చు. ఒకటి మతం, రెండు రాజకీయాలు, మూడవది ఆధిపత్యం. ఈ మూడింటి సమ్మేళనమే రాజ్యాధికారం. మతం ఆధారంగా పాలన చేయాలనుకొనే వారికి ప్రజాస్వామ్య విలువలతో పనిలేదు. ప్రజాస్వామ్యం అంటే వీరి దృష్టిలో దైవదూషణ, మాతృదూషణతో సమానం. ప్రజలు ప్రభువును దైవాంశసంభూతునిగా భావించాలనే పురాణకాలం నాటి హితోక్తులే గుర్తుచేస్తారు. అనేక భిన్నత్వాలకు, వైవిధ్యానికి పుట్టినిల్లు భరతఖండం. భారతదేశం ప్రపంచానికే నాగరికత నేర్పిన దేశం. నేటి భౌగోళిక హద్దులకు మించి ఎంతో విశాలమైన భారత వర్షంలోని భరత ఖండం అనే ఉద్యమాలకు, సిద్ధాంతాలకు అన్వేషణలకు నెలవు. పైశాచిక, ప్రాకృత భాష నుండి సంస్కృతం, ఆ తరువాత నేటి అనేక భారతీయ భాషలకు నెలవు. భారతదేశంలో అంతరించిన సిద్ధాంతం ఏది కూడా ఇతర ప్రపంచంలో లేదనే చెప్పవచ్చు. కానీ అన్నీ ప్రజల సార్వభౌమత్వాన్ని నొక్కిచెప్పినవే. వేదకాలంలో ముఖ్యంగా మొదటి వేదకాలంలో ఉన్న సమానత్వం, కుల, మతం, వర్గరహిత సమాజం మలివేదాల కాలంలో అనేక మార్పులు, విధానాలు, పద్ధతులు, ఆచరణలు వెలుగులోకి వచ్చాయి. ప్రకృతిని నమ్ముకొని, విద్య, వేదాంగాలను ఆచరించిన సమాజం చివరికి అవే వేదమంత్రాలను ఆధారం చేసుకొని దుష్ట విద్యలకు, ఇతరులను నాశనం చేసే పూజలకు దారితీసాయి. ప్రజలలో గతంలో లేని వర్గాలను, కులాలను సృష్టించాయి. వాటి దుష్ఫలితాలను ఎదిరించి, భారతదేశంలో జైన, బౌద్ధ మతాలు వెల్లివిరిసాయి. జైనమతాన్ని, బౌద్ధమతాన్ని కూడా రాజరిక వారసులే ప్రబోధించారు. కానీ జైనం కన్నా బౌద్ధమే సామాన్యులను ఎక్కువగా ఆకర్షించింది. ప్రపంచవ్యాప్తమైంది. దీనికి ప్రధాన కారణం ఉన్నత వర్గాల ఆధిపత్య, అహంకారపూరిత అణచివేత విధానాల పట్ల సామాన్యులలో ఉన్న వ్యతిరేకతే. రాజులు ప్రజల సౌభాగ్యాన్ని, సుఖసంతోషాలను కోరుకోకుండా, వారిని చిత్ర హింసలకు గురిచేస్తూ భోగలాలసత్వంతో, నిరంకుశులుగా మారి, ఒక ప్రత్యేక వర్గానికే అధిక ప్రాధాన్యత ఇస్తూ, దేశంలో సామాన్యులకు ఉత్పత్తి వర్గాలకు కావలసిన శాంతి సౌఖ్యాలను, మౌలిక వసతులను నిర్లక్ష్యం చేసినప్పుడే ఈ కొత్త సిద్ధాంతాలు, విధానాలు ప్రజలలో ఆచరణకు నోచుకొన్నాయి. ఆధునిక యుగంలో కూడా, పారిశ్రామిక విప్లవం తరువాత బానిస విధానాలు కొత్త రూపంలో ప్రజలను హింసించే ధోరణిలో, రాజులను మించిన మరో కొత్త పెట్టుబడి దారీ వ్యవస్థను సృష్టించినప్పుడే కమ్యూనిజం పెల్లుబికింది. పెట్టుబడిదారీ వ్యవస్థ, కమ్యూనిజం రెండు కూడా ప్రజల పూర్తి అభ్యున్నతిని కోరుకోకపోవడం, రెండింటిలో ఒకే రకమైన ఆధిపత్య ధోరణి, వేర్వేరు రూపాలలో ఉండడంతోనే, ప్రజాస్వామ్య విధానాలకు ప్రపంచంలో ఆదరణ లభించింది. కమ్యూనిజం సామాన్యుల, ఉత్పత్తి వర్గాల మేలుకోరినా, రాచరికపు ఆధిపత్యమే వారికి గొడ్డలిపెట్టులా మారింది. ప్రజాస్వామ్య పాలనకై, ప్రభుత్వాలకై ప్రజలు ఎన్నో ఉద్యమాలు చేశారు, చేస్తున్నారు. అమెరికాలో మొదలైన బానిసల తిరుగుబాటు, ప్రపంచానికి ప్రజాస్వామ్య ప్రభుత్వాలలోని గొప్పను, మంచిని తెలిపింది. భారతదేశంలో ప్రపంచానికే గర్వకారణమైన నాగరికత, సంస్కృతిని కలిగి ఉన్నా కాలక్రమేణా దేశంలోని రాజుల విపరీత వైఖరి, మతఛాందసవాదాలు, విదేశీ దండయాత్రలను తిప్పికొట్టలేకపోయింది. ఇంత గొప్ప ప్రజాస్వామ్య ఉద్యమాల చరిత్రఉన్న భారతదేశంలో కానీ, ప్రపంచంలోని మరే దేశంలోకానీ రాజ్యాధికారం, ఉద్యమసారథ్యం కొరకు విజయావకాశాలను మెరుగుపరచుకోవడానికో, మతాన్ని రాజకీయాలతో ముడిపెట్టలేదు. మహాత్మాగాంధీ 'ఈశ్వర్ అల్లా తేరా నామ్' అన్నా మండేలా, మార్టిన్ లూథర్ క్రైస్తవాన్ని నమ్ముకొన్నా, ఎవరుకూడా మతం ప్రాతిపదికగా రాజకీయాలు చేయలేదు. కానీ వారు అనుకొన్న లక్ష్యాలను సాధించారు. కానీ నేడు రాజ్యాధికారం కావాలంటే మతం, మతవ్యవహారాలే కావాలని, వాటిని వ్యతిరేకించేవారు దేశద్రోహులనే మధ్యతరగతి భావజాలాన్ని ప్రచారంచేస్తున్నారు. రాచరికపు రోజులలో భూస్వాములు, పెత్తందార్లదే పైచేయిగా ఉంటే, ఈ ఆధునిక కాలంలో పారిశ్రామికవేత్తలదీ, కార్పొరేట్లదే పై చేయిగా ఉంటుంది. ఉండడమేకాదు, వారే పరోక్షంగానో, ప్రత్యక్షంగానో ప్రభుత్వాలను శాసిస్తున్నారు. సామాన్యుల బతుకులకంటే వారి వర్గ ప్రయోజనాలకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారంటే అతిశయోక్తి కాకపోవచ్చు. శతాబ్దాల, దశాబ్దాల చరిత్ర, ప్రాంతీయ సమస్యలను పరిష్కరించారనే కృతజ్ఞతాభావంతో కాకుండా ప్రజల సంక్షేమాన్ని కోరుకొనే ప్రజా నాయకులనే ఎన్నుకోవాల్సిన గురుతర బాధ్యత సామాన్యులపైఉంది. ●

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com


ఒమన్ డిప్యూటీ ప్రధాని సయ్యద్ అసాద్‌కు ఘన స్వాగతం


న్యూఢిల్లీలో ఇటలీ ప్రధాని జార్జియో మెలోని


జపాన్ ప్రధాని ఫుమియో కిషిదాకు ఘన స్వాగతం


నైజీరియా ఆర్థికమంత్రి ఒలవాలే ఎడున్‌తో ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్

# దౌత్యనీతిని పార్టీ రాజకీయాలకు ముడిపెట్టకూడదు

### మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 8:** దేశీయ రాజకీయాలకు విదేశాంగ విధానాలు వాడుకోవడం మంచి పరిణామం కాదని, తన హయాంకంటే ఇపుడు భారత విదేశాంగ విధానం దేశ రాజకీయాల్లో కీలకంగా పనిచేస్తోందని మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్‌సింగ్ ఆందోళన వ్యక్తం చేసారు. అయితే ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర పరంగా భారత్ అనుసరించిన వైఖరిని మాజీ ప్రధాని సమర్థించారు. యుపిఎ హయాంలో రెండుపర్యాయాలు ప్రధాన మంత్రిగా పనిచేసిన మన్మోహన్‌సింగ్ జి20 సదస్సుకు భారత్ అధ్యక్షత వహించడం గర్వకారణమేనన్నారు. దౌత్యవిధానాలను దేశంలోని పార్టీ రాజకీయాలకు వర్తింపచేయడం మానుకోవాలని ఆయన సూచించారు. రొటేషన్ పద్ధతిలో భారత్ అధ్యక్షతన జి20 సదస్సు ఈసారి మనదేశంలోనే నిర్వహించుకోవడం గర్వకారణమని అన్నారు. భారత సుపరిపాలన వ్యవస్థకు విదేశాంగ విధా



నం ఎంతో కీలకమన్నారు. అయితే గతంకంటే ఇపుడు దేశ రాజకీయాల్లో ఈ విదేశాంగ విధానం, దౌత్య విధనాలు కూడా కీలకం అవుతున్నాయని, అయితే దౌత్య పరమైన కార్యకలాపాలు, విదేశాంగ విధానాలను పార్టీ రాజకీయాలు, లేదా వ్యక్తిగత రాజకీయాలకు వినియోగించుకోవడం తగ్గించుకోవాలని 90 యేళ్ల మన్మోహన్ సూచించారు. ఉక్రెయిన్ రష్యా యుద్ధంపై భారత్ సరైన దిశగానే స్పందించిందని అన్నారు. రెండు దేశాలు వివాదంలో రగులుతున్నప్పుడు ఇతర దేశాలపై ఒత్తిడి పెరుగుతుందని, ఎటువైపు ఉండాలన్నది నిర్ణయించుకోవడం సమస్యాత్మకమే అవుతుందన్నారు. భారత్ ఈదిశగా ప్రశంసార్హమైన వైఖరి అవలంభించిందని, భారత సార్వభౌమత్వం, ఆర్థిక ప్రయోజనాలను ముందు దృష్టిలో ఉంచుకుని శాంతియుత పరిష్కారానికి ప్రాధాన్యత నిచ్చిందన్నారు. అలాగే జి20 సదస్సు ఎప్పుడూ కూడా సెక్యూరిటీ, రక్షణభద్రత అభిప్రాయభేదాలు చర్చించిన దాఖలాలు లేవని, కేవలం పాలసీ సమన్వయ, వాతావరణ మార్పుల సవాళ్లను అధిగమించడం, ప్రపంచ వాణిజ్యంలో అసమానతలపైనే చర్చలు జరుపుతారని అన్నారు. జి20 సదస్సుకు చైనా అద్యక్షుడు జిన్‌పింగ్ హాజరుకాకపోవడంపై మన్మోహన్ స్పందిస్తూ ప్రధాని మోడీ భారత ప్రాదేశిక సమగ్రతను పరిరక్షించే చర్యలు తీసుకుంటారని, ఈవిషయమై ప్రభుత్వానికి తానెటువంటి సలహాలు ఇవ్వలేనని అన్నారు. చంద్రయాన్‌ను విజయవంతంగా ప్రయోగించడంపై ఇస్రో శాస్త్రవేత్తలను ఆయన అభినందించారు. తన హయాంలో భారత్ విదేశీ వాణిజ్యం పెరిగిందని, అందువల్లనే భారత ఆర్థిక వ్యవస్థ సమీకృతం కాగలిగిందని, ప్రపంచ మార్కెట్‌కు ధీటుగా ఎదిగిందని అన్నారు. 2005నుంచి 2015 వరకూ భారత్ విదేశీ వాణిజ్యం జిడిపిలో రెట్టింపు అయిందని అదే మనకు ఎంతో మేలుచేసిందన్నారు. మిలియన్లకొద్దీ జనాభాను పేదరికంనుంచి విముక్తిచేసిందని, 2008 ఆర్థిక సంక్షోభంలోకూడా భారత్ మెరుగ్గా ఉందన్నారు. జి20 పాలసీ పరంగా ఎంతో సమన్వయంతో పని చేసిందన్నారు. భారత్ ఇతర విదేశాలతో వివాదాలను కొని తెచ్చుకోకుండా విదేశీ వాణిజ్యం పరంగా దేశ ప్రయోజనాలను పరిగణనలోనికి తీసుకుని మసలు కోవాల్సి న అవసరం ఎంతో ఉందన్నారు.

# భారత అల్లుడిని , ఈ పర్యటన ఎప్పుడూ ప్రత్యేకమే

### బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ ఆసక్తికర వ్యాఖ్యలు



**లండన్, సెప్టెంబరు 8:** జి20 శిఖరాగ్ర సదస్సు నిమిత్తం బ్రిటన్ ప్రధానమంత్రి రిషి సునాక్ భారత్‌కు చేరుకున్నారు. తన సతీమణి అక్షతామూర్తితో కలిసి ఢిల్లీ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న ఆయనకు కేంద్ర మంత్రి అశ్వినీ చౌబే, భారత్‌లో బ్రిటన్ హైకమిషనర్ అలెక్స్ ఎలిస్ సహా ఇతర సీనియర్ దౌత్యవేత్తలు ఆయనకు స్వాగతం పలికారు. వారి గౌరవార్థం ఎయిర్‌పోర్టు ఆవరణలో ఏర్పాటుచేసిన సంప్రదాయ నృత్య ప్రదర్శనను వారు ప్రశంసించారు. అంతకు ముందు బ్రిటన్‌లో బయలుదేరే ముందు రిషి సునాక్ అక్కడి మీడియాతో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. భారత్‌కు వెళ్లడం తనకు చాలా ప్రత్యేకమన్నారు. తనని భారతదేశ అల్లుడుగా వ్యవహ రిస్తుండడాన్ని ఆయన సరదాగా గుర్తు చేసుకున్నారు. ఆప్యాతతోనే తనని అలా పిలుస్తున్నారని ఆశిస్తున్నానన్నారు. భారత్ తన మనసుకు చాలా దగ్గరి దేశమని సునాక్ వ్యాఖ్యానించారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన ప్రధాని నరేంద్రమోడీతో ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో స్థిరత్వం, అంతర్జాతీయ సంబంధాల నిర్మాణం వంటి స్పష్టమైన లక్ష్యాలతో తాను భారత పర్యటనకు వెళుతున్నానని చెప్పారు. ఈ సందర్భంగా రష్యా అధ్య క్షుడు పుతిన్‌పై సునాక్ విమర్శలు గుప్పించారు. జి20 వేదికపై పుతిన్ మరోసారి ముఖం చాటే శారని వ్యాఖ్యానించారు. పుతిన్ స్వయంగా తనకు తానే దౌత్య బహిష్కరణ రూపశిల్పిగా మలుచుకున్నారని పేర్కొన్నారు. అధ్యక్ష భవనంలో ఉంటూ విమర్శలు పట్టించుకోకుండా వాస్తవికతకు దూరంగా ఉంటున్నారని అన్నారు. అదే సమయంలో మిగిలిన జి20 సభ్యదేశాలు ఆయన పతనానికి కలిసి పని చేస్తామని చాటి చెబుతున్నాయన్నారు. పుతిన్ ఆక్రమణలను అంతం చేయడానికి భారత్ తన పరపతిని ఉపయోగించాలని మోడీతో సహా అందరినీ కోరతామని పేర్కొన్నారు.

# జెట్ ఇంజిన్ డీల్, ప్రిడేటర్ డ్రోన్ల కొనుగోళ్లు

### ఇతరకీలక ఒప్పందాలపై అమెరికా చర్చలు

### జోబైడెన్‌తో ప్రధాని మోడీ ద్వైపాక్షిక భేటీ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 8:** జి20 సదస్సులో పాల్గొనేందుకు వస్తున్న అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ భారత పర్యటనలో కీలక వాణిజ్య ఒప్పందాలు జరిగేందుకు కసరత్తులు జరుగుతున్నాయి. జిఇ జెట్ ఇంజిన్ డీల్, ప్రిడేటర్ డ్రోన్ల కొనుగోళ్లు, 5జి, 6జి స్పెక్ట్రమ్, కీల కమైన సాంకేతికపరిజ్ఞానంలో సమన్వయం, సివిల్ న్యూక్లియర్ విభా గంలో ప్రగతి వంటివి కీలకం అవుతాయని అమెరికా జాతీయ భద్రతా సలహాదారు జాక్ సల్లివాన్ పేర్కొన్నారు. అయితే భారత్‌తో భారీ రైల్ డీల్‌కోసం అమెరికా ప్లాన్ చేస్తున్నదన్న అంశాన్ని మాత్రం ఆయన ఖరారుచేయలేదు. అరబ్ దేశాలు మొత్తంగా చుట్టివచ్చే మెగా డీల్ కోసం అమెరికా కృషిచేస్తోందన్న వాదనలను ఆయన వ్యతిరేకించ లేదు సరికదా అవునని కూడా సమర్థించలేదు. అయితే అమెరికా తన భాగస్వాములతో కలిసి ఈప్రాజెక్టులోపెట్టుబడులు పెడుతుందన్నారు. భారత్‌నుంచి మధ్యప్రాచ్యం దేశాలు, యూరోప్ దేశాలకు కనెక్టివిటీ అనేది ఎంతోప్రధానమైనదని అందువల్లనే అమెరికా ఈ ప్రాజెక్టుపై ఎంతో ఆసక్తితో ఉందన్నారు. ఈ ప్రాజెక్టువల్ల ఎన్నో ఆర్థిక ప్రయో జనాలు అమెరికాతోపాటు అన్ని దేశాలకు అందుతాయని వ్యూహాత్మక ప్రయోజనాలతో పాటు వాణిజ్య ప్రయోజనాలు కూడా ఈ ప్రాజెక్టు పరిధిలోని దేశాలు అందుకోగలమని సల్లివాన్ చెప్పారు. జి20 దేశాల సదస్సులో ఏదైనా సంయుక్త ప్రకటన వస్తుందా అన్న ప్రశ్నలకు తాను ముందస్తుఊహాగానాలకు ప్రాధాన్యతనివ్వనని చెప్పారు. అయితే అమెరికా పరంగా ఈ ప్రాజెక్టుకు ఎప్పుడూ సిద్ధమేనన్నారు. ఉక్రెయిన్‌పై రష్యాదండయాత్ర, నాటోలో ఉక్రెయి



న్‌చేరిక, నాటో దేశాల సైనిక సాయంవంటి వాటితోపాటు వాతావరణ మార్పుల పైనా చర్చలుండవచ్చున్నారు. పర్యావరణ సమతుల్యతపై ప్రతిఒక్క దేశం కదిలి రావాల్సి ఉందని, వాతావరణ మార్పులు అనివార్యమన్నారు. చైనా వాతావరణ మార్పులను అమెరికా చర్యలకు ముడిపెడుతోం దని, ఈక్రీడలో అమెరికానుదించడం వివేకవంతమైన చర్యకా దన్నా రు. ఇతరదేశాలు కూడా వాతావరణ కాలుష్యంగుప్పెట్లోకి వెళ్ల కూడ దన్నముక్తకంఠంతో ఉన్నాయన్న అంశాన్ని ఆయన గుర్తు చేసారు.


DhanlaxmiBank
established 1927

ధనలక్ష్మి బ్యాంక్ లిమిటెడ్, కార్పొరేట్ కార్యాలయం: త్రిస్సూర్

SR నగర్ శాఖ
# 23/A, SR నగర్ మెయిన్ రోడ్
సంజీవరెడ్డి నగర్
హైదరాబాద్-500038

ప్రాంతీయ కార్యాలయం-హైదరాబాద్
ట్రెండ్‌సెట్ టవర్స్
గ్రౌండ్ ఫ్లోర్, 8-2-289/10,
రోడ్ నెం.2, బంజారాహిల్స్,
హైదరాబాద్, తెలంగాణ-500034.

**డిఫాల్టర్లకు డిమాండ్ ప్రకటన**

ఈ క్రింది వారికి తేదీ:29.08.2023

1) శ్రీ.వై.రాజశేఖర్‌రెడ్డి తండ్రి: వై.రామిరెడ్డి, ప్లాట్ నం.356, 4వ అంతస్తు, వీధి నం.8, కాకతీయహిల్స్, మాదాపూర్, హైదరాబాద్-500081. వద్ద కూడా: ప్లాట్ నం.201, ఎ బ్లాక్, ఎస్పైర్ అపార్ట్‌మెంట్స్, ఇన్‌ఆర్బిట్‌మాల్, మాదాపూర్, హైదరాబాద్-500081. (2) శ్రీమతి వై. హారిక భర్త: శ్రీ వై.రాజశేఖర్‌రెడ్డి, ప్లాట్ నం.356, 4వ అంతస్తు, వీధి నం.8, కాకతీయ హిల్స్, మాదాపూర్, హైదరాబాద్-500081. వద్ద కూడా: ప్లాట్ నం.201, ఎ బ్లాక్, ఎస్పైర్ అపార్ట్‌మెంట్స్, ఇన్‌ఆర్బిట్‌మాల్, మాదాపూర్, హైదరాబాద్- 500081.

Dear Sir/s,

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002, 13(2) విభాగం క్రింద నోటీస్.

(1) మేము ధనలక్ష్మి బ్యాంక్ లిమిటెడ్, షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్‌గా సక్రమంగా పొందుపరచబడి, కేరళ రాష్ట్రం, త్రిస్సూర్ వద్ద దాని కార్పొరేట్ కార్యాలయం, తెలంగాణ- 500034, హైదరాబాద్, బంజారాహిల్స్, రోడ్ నం.2, 8-2-289/10, గ్రౌండ్ ఫ్లోర్, ట్రెండ్ సెట్ టవర్స్ వద్ద దాని ప్రాంతీయ కార్యాలయం మరియు ఇతర ప్రదేశాలలో దాని శాఖలలో ఒకటి # 23/A మెయిన్‌రోడ్, సంజీవరెడ్డి నగర్, హైదరాబాద్ పిన్-500038 వద్ద వున్నది. (ఇకపై నుండి బ్యాంక్‌గా రిఫర్ చేయబడును) సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం (ఇటుపై "చట్టం"గా రిఫర్ చేయబడును) యొక్క విభాగం 13(2) క్రింద ఇట్టి నోటీసును జారీ చేయుచున్నాము.

2. మా బ్యాంక్ యొక్క SR నగర్ శాఖ అవసరమైన రుణపత్రాలు మరియు సెక్యూరిటీ ఒప్పందాలను పొందిన మీదట మీకు క్రింద పేర్కొన్న ఆర్థిక సహాయం/క్రెడిట్ సౌకర్యాలను శ్రీ వై.రాజశేఖర్‌రెడ్డి మరియు శ్రీమతి వై.హారిక ఎకౌంట్‌లలోకి సమకూర్చినది (ఇకపై నుండి "ఋణం/ఆర్థిక సహాయంగా రిఫర్ చేయబడును).

| వ. నెం. | రుణ సౌకర్యం తరహా | రుణమొత్తం/ పరిమితి | డాక్యుమెంట్ తేదీ | బకాయి మొత్తం | వడ్డీ రేటు |
|---|---|---|---|---|---|
| 1 | హోమ్ లోన్ (ధనం ప్లాటినం జూబ్లీ హోం లోన్ A/c No : 018855700000127 | Rs.35,65,000/- | 15.06.2023 | రూ.37,41,413/- (30-07-2023 నాటికి) | 9.80% |
| 2 | హోమ్ లోన్ టాప్ UP (ధనం రెడీ మనీ లోన్) A/c No : 01885710000035 | Rs.10,00,000/- | 15.06.2023 | రూ.10,49,547/- (24-08-2023 నాటికి) | 10.80% |
| 3 | ఆస్తి తనఖా రుణం A/c No : 018860400000010 | Rs.11,30,000/- | 15.06.2023 | రూ.10,34,019/- (16-08-2023 నాటికి) | 15.10% |

3. మీరు దిగువ ఆస్తులకు సంబంధించి బ్యాంకు పేరిట సెక్యూరిటీ ఇంట్రెస్టును పేర్కొనియున్నారు- (ఎ) దిగువ పేర్కొనిన విధంగా షెడ్యూలు 'A' ప్రకారం స్థిరాస్తు/లను టైటిల్ డీడ్‌లు/సాధారణ తనఖా (నమోదిత తనఖా). (షెడ్యూలు ఎ యందు పేర్కొనబడిన ఆస్తులు మొత్తంగా "సెక్యూర్డ్ అసెట్స్").

4. మీరు పైన తెలుపబడిన ఆర్థిక సహాయాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు మరియు నిర్లక్ష్యం చేసి డిఫాల్టర్ అయ్యారు. ఇట్టిది రుణ మంజూరు నిబంధనలు, రుణ ఒప్పందాలు మరియు సెక్యూరిటీ డాక్యుమెంట్లలోని నిర్దేశితాలను ఉల్లంఘించడమే. తదనుగుణంగా బ్యాంకు పైన తెలిపిన మీ యొక్క ఖాతా/లను చట్టపు విభాగము 2(0) ప్రకారంగా 28-08-2023 తేదీ నుండి "నిరర్థక ఆస్తి" (NPA) గా వర్గీకరించడం జరిగింది.

5. మీరు మొత్తం సొమ్ము రూ.58,24,979 (రూపాయలు యాభై ఎనిమిది లక్షల ఇరవై నాలుగు వేల తొమ్మిది వందల డెబ్బై తొమ్మిది మాత్రమే) రూ.37,41,413/- హౌసింగ్ రుణం @ 9.80% ఏడాదికి తదుపరి వడ్డీతో, 31-07-2023 నుండి నెలవారీ రెస్ట్స్‌తో, హోంలోన్ టాప్ UP రుణంలో రూ.10,49,547 ఏడాదికి 10.80% తదుపరి వడ్డీతో, 25-08-2023 నుండి నెలవారీ రెస్ట్స్‌తో, మరియు రూ.10,34,019/- ఏడాదికి @ 15.10% తదుపరి వడ్డీతో, 17-08-2023 నుండి నెలవారీ రెస్ట్స్‌తో పూర్తి బకాయిలు తిరిగి చెల్లింపు తేదీ వరకు ఇతర ధర మరియు ఖర్చులతో సహా రుణ మొత్తం చెల్లించవలసి ఉన్నారు. పలుమార్లు మళ్లీ మళ్లీ కోరినప్పటికీ, డిమాండ్‌లు చేసినా మీరు రుణం/ఆర్థిక సహాయం తిరిగి చెల్లించడంలో నిర్లక్ష్యంతో పట్టించుకోలేదు.

(6) ఈ బ్యాంకు చట్టపు విభాగము 2(zd) ప్రకారముగా "సెక్యూర్డ్ క్రెడిటార్"గా గలదు మరియు మీకు ఈ నోటీసును పంపే హక్కును కలిగియున్నది.

7.కావున మేము, మొత్తం రుణబకాయి సొమ్ము రూ.58,24,979/- (రూపాయలు యాభై ఎనిమిది లక్షల, ఇరవై నాలుగు వేల, తొమ్మిది వందల డెబ్బై తొమ్మిది మాత్రమే) చెల్లించవలసినదిగా మిమ్మల్ని డిమాండ్ చేస్తున్నాము. రూ.37,41,413/- హౌసింగ్ లోన్‌లో ఏడాదికి 9.80% తదుపరి వడ్డీ, హోం లోన్ టాప్ UP లోన్‌లో రూ.10,49,547, 31-07-2023 నుండి నెలవారీ రెస్ట్స్, 25-08-2023 నుండి నెలవారీ రెస్ట్స్‌తో ఏడాదికి @ 10.80% తదుపరి వడ్డీతో, మరియు రూ.10,34,019/- ఏడాదికి @15,10% తదుపరి వడ్డీతో, 17-08-2023 నుండి నెలవారీ రెస్ట్స్‌తో పూర్తి రుణ బకాయిలు తిరిగి చెల్లింపు తేదీ వరకు అపరాధ వడ్డీ, ఇతర ఛార్జీలు, ధర, ఖర్చులు అన్నింటినీ ఈ ప్రకటన తేదీ నుండి 60 (అరవై) రోజులలోగా చెల్లించవలసినదిగా డిమాండ్ చేయడమైనది. లేని పక్షంలో ఈ బ్యాంక్ సెక్యూర్డ్ క్రెడిటార్‌గా మాకు గల ఇతర హక్కులు, మరియు నివారణ చర్యలను ఎటువంటి వివక్ష లేకుండా చట్టంలో నిర్దేశిత పరిచిన వివిధ చర్యలను తీసుకొనవలసి ఉంటుందని ఇందుమూలముగా తెలియచేస్తున్నాము.

(8) మీకు తెలియజేయునది ఏమనగా ఈ నోటీసు స్వీకరించిన మీదట మీరు చట్టపు విభాగము 13(13)లో తెలుపబడిన విధంగా ఈ బ్యాంకునకు తనఖా పెట్టబడిన సెక్యూర్డ్ ఆస్తుల విషయంలో బ్యాంకు యొక్క వ్రాతపూర్వక ముందస్తు అనుమతి లేకుండా ఎట్టి పరిస్థితుల్లోను, ఎటువంటి విధంగాను బ్యాంకు హక్కులకు భంగం కలిగించే విధంగా వ్యవహరించరాదని తెలియజేయబడుచున్నది. చట్టపు విభాగము 29 ప్రకారముగా, ఎవరేని వ్యక్తి నిర్దేశితాలను ఉల్లంఘించినచో లేదా ఉల్లంఘనకు ప్రయత్నించినచో లేదా ఉల్లంఘనకు ప్రోత్సహించినచో, అట్టి వారు ఒక సంవత్సర కాలానికి జైలు శిక్షకు, జరిమానాకు లేదా పై రెండింటికి శిక్షార్హులు అగుదురని తెలియజేయుచున్నాము.

(9) అంతేకాకుండా, ఈ నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా మీరు రుణ మొత్తం చెల్లించుటలో విఫలమైన పక్షంలో చట్టపు విభాగము 13(4) ప్రకారం బ్యాంకు ఎటువంటి చర్యనైనా తీసుకోగలదు మరియు ఈ బ్యాంకు ద్వారా చేయబడిన అన్ని వ్యయాలను, ఛార్జీలను మరియు ఖర్చులను చెల్లించవలసి ఉంటుంది. ఒకవేళ తనఖా పెట్టబడిన ఆస్తుల అమ్మకం ద్వారా బ్యాంకు సంతృప్తి మేరకు బకాయి మొత్తం వసూలు కాని పక్షంలో, మిగులు బకాయిల వసూలు కోసం బ్యాంకు వ్యక్తిగతంగా, సంయుక్తంగా మరియు అనేకంగా మీ యొక్క స్థిర, చరాస్తుల అమ్మకం ద్వారా బకాయిలను వసూలు చేయగలిగి ఉంటుంది.


(10) చట్టపు విభాగము 13(8) యందు తెలుపబడిన విధంగా మీరు తనఖా పెట్టబడిన ఆస్తుల అమ్మకము/వేలము యొక్క తేదీకి ముందుగా బ్యాంకు ద్వారా చేయబడిన ఖర్చులు, ఛార్జీలు మరియు వ్యయాలతో పాటుగా బకాయి మొత్తాన్ని పూర్తిగా చెల్లించిన మీదట తనఖా పెట్టబడిన ఆస్తులను తిరిగి పొందే హక్కును కలిగియున్నారు.

(11) ఇట్టి నోటీసు బ్యాంకు ద్వారా చేపట్టబడే ఇదే తరహా ఇతరత్రా చర్యలు లేదా తగువిధమైన మరియు చట్ట ప్రకారంగా గల ఏదేని ఇతర అవసరమైన బ్యాంకు హక్కులకు భంగం కలగని విధంగా జారీ చేయబడినది.

**షెడ్యూలు - 'A' స్థిరాస్తుల యొక్క వివరములు**

హైదరాబాద్, కాచిగూడ, చప్పల్‌బజార్, వద్ద వున్న హోరిజోన్ శ్రీరామ ఎన్‌క్లేవ్ హద్దులో 1183 చ.గజాలలో 45 చ.గజాల భూమి యొక్క అవిభాజ్య వాటాతో 1410 చ॥అడుగుల విస్తీర్ణం (మునిసిపల్ నం. 3-3-68& 68A నుండి C/403)4వ అంతస్తు, నివాసిత ఫ్లాట్ నం.403 యొక్క మొత్తం అంతా. ఫ్లాట్ యొక్క **సరిహద్దులు: ఉత్తరం:** డక్ట్ మరియు ఫ్లాట్ నం.402. **దక్షిణం:** బహిరంగం. **తూర్పు:** కారిడార్ మరియు డక్ట్/బహిరంగం. **పడమర:** బహిరంగం.

అధీకృత అధికారి
ధనలక్ష్మి బ్యాంక్ లిమిటెడ్
DLB_209_HYBD



ఆదిత్య ఎల్1 తీసిన భూమి చిత్రం, దూరంగా చుక్కలా కనిపిస్తున్న చంద్రుడు, తనను తాను సెల్ఫీ తీసిన ఆదిత్య ఎల్1, ఇందులో కీలక పరికరాలు వీఈఎల్‌సి, ఎస్‌యుఐటి కూడా చూడవచ్చు

# అతని కంటే ఘనుడు ఆదిత్య ఎల్1

### సెల్ఫీలు తీసుకుంటూ..భూమిని, చంద్రుడిని కూడా చిత్రాలు తీస్తూ..

**శ్రీహరికోట (తడ), సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:** నిన్న చంద్రయాన్-3 ఇస్రోకి ఖం డాంతరాలలో ఖ్యాతిని ఆర్జించి పెట్టింది. నేడు ఆదిత్య ఎల్1 కూడా నేనేమీ తక్కువ కాదని అద్భుతాలు సృష్టిస్తూ ముందుకు సాగుతోంది. సూర్య పరి శోధనల కోసం ఇస్రో ప్రయోగించిన ఆదిత్య ఎల్1 తనను తాను సెల్ఫీలు తీసు కుంటూ సూర్య కక్ష్యలోకి దూసుకెళుతోంది. ప్రస్తుతానికి భూమి, చంద్రుడి మధ్యఉన్న ఆదిత్య ఎల్1 పంపించిన వీడియోను ఇస్రో తన అధికారిక ట్విట్టర్ లో పోస్ట్ చేసింది. భూమి, చంద్రుడు ఇదిగో ఇలా ఉన్నారంటూ సెల్ఫీలు తీసు కుని పంపించిన ఈ వీడియో, ఫొటోలు చాలా స్పష్టంగా ఉన్నాయి. ఇందులో భూమి ఒకవైపు చీకటిగా, మరోవైపు వెలుగులో కనిపిస్తుండగా, చంద్రుడు మాత్రం దూరంగా నక్షత్రం సైజులో ఉన్నాడు. సూర్యుని వైపు తన ప్రయా ణాన్ని కొనసాగిస్తూనే మధ్యలో ఇలా సెల్ఫీలు తీసుకొని పంపిస్తున్న ఆదిత్య ఎల్1 పనితీరు ఎంతో ఆశాజనకంగా ఉందని శాస్త్రవేత్తలు అంటున్నారు. కాగా, ఆదిత్య ఎల్1ను ఈనెల 2న శ్రీహరికోట నుంచి పిఎస్‌ఎల్‌వి సి-57 రాకెట్ ద్వారా అంతరిక్షంలోకి ప్రవేశపెట్టారు. ఈ నెల3న మొదటిసారి, 5న రెండోసారి దాని కక్ష్య పెంచారు. ఈ నెల 10న మూడోసారి కక్ష్య పెంచాల్సి ఉంది. అనం తరం భూకక్ష్యను వీడి సూర్యుని వైపు మరింత వడివడిగా వెళ్లనుంది.



# జెలెన్‌స్కీ స్వస్థలంపై విరుచుకుపడుతున్న రష్యా క్షిపణులు

### ఒక పోలీస్ అధికారి మృతి, 52 మందికి గాయాలు

**క్యీవ్, సెప్టెంబరు 8:** ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోదిమిర్‌జెలెన్‌స్కీ స్వస్థలంపై రష్యా జరిపిన క్షిపణిదాడిలో 52 మందికి తీవ్ర గాయాలయ్యాయి. ఒక పోలీస్ అధికారి కూడా చనిపోయినట్లు తేలింది. మధ్య ఉక్రెయిన్‌ప్రాంతంలో ఉన్న జెలెన్‌స్కీ స్వస్థలాన్ని రష్యా సేనలు టార్గెట్‌చేసాయి. ఖెర్సన్ దక్షిణప్రాం తంలో జరిగిన మరో క్షిపణి దాడిలో ముగ్గురు పౌరులు చనిపోయినట్లు ఉక్రెయిన్ అత్యవసర విభాగం అధికారులు వెల్లడించారు. రాత్రివేళల్లోకూడా ఈ క్షిపణి దాడులు ఎక్కువజరుగుతున్నాయి. దండయాత్రలతో ఆక్రమించుకున్న ప్రాంతాల్లో స్థానిక ఎన్నికలపై ఇపుడు రష్యా దృష్టిపెట్టింది. వీటిలో కొన్నింటిని ఇప్పటికీ ఉక్రెయిన్‌ప్రతిఘటిస్తుండటంతో రష్యానియంత్రించలేకపోతోంది. ఈ బోగస్ ఎన్నికలను తామెంతమాత్రం గుర్తించబోమని రష్యా విదేశాంగశాఖ ప్రకటించింది. ఇప్పటికే తూర్పు ఉక్రెయిన్‌లో రష్యా డ్రోణులు జరిపిన దాడిలో 16 మంది చనిపోయారు. దాడిచేసిన డ్రోణి శకలాలు రొమేనియాలో లభించాయి. దీనితో స్థానిక ప్రజల్లో ఆందోళన పెరిగింది. ఉక్రెయిన్‌షరిహద్దుల్లోనే ఉన్ననాటోసభ్యదేశం రొమేనియాకు సైతంఈయుద్ధం విస్తరిస్తున్నదన్న ఆందోళనలు పెరిగాయి. జెలెన్‌స్కీ స్వస్థలం క్రివ్యీరీహ్‌పై శుక్రవారం భారీ దాడులతో రష్యా విరుచుకుపడింది. శిథిలాల కింద చిక్కుకున్న ముగ్గురిని రక్షిం చినా వారి పరిస్థితి విషమంగా ఉంది. దక్షిణ ఉక్రెయిన్‌లోని ఖెర్సన్ ప్రాంతంలో జరిగిన ఒకబాంబుదాడిలోముగ్గురు చనిపోయారు.


తెలంగాణ ప్రభుత్వం
**సరోజిని దేవి కంటి ఆసుపత్రి**
సూపరింటెండెంట్ కార్యాలయం, హైదరాబాద్

నం.1702/SP/SDEH/2023 **టెండరు ప్రకటన** తేదీ:01.09.2023

సరోజినిదేవి కంటి ఆసుపత్రి సూపరింటెండెంట్, ఆసుపత్రికి టెండర్ షెడ్యూల్స్‌తో జతపరిచిన జాబితా ప్రకారం, ఒక సంవత్సర కాలానికి, సర్జికల్ మరియు మందుల ఐటమ్‌ల సరఫరా నిమిత్తం పేర్కొందిన కంపెనీలు(ఉత్పత్తిదారులు, అధీకృత పంపిణీదారులు మరియు ఇతర సరఫరాదారులు) నుండి నకలు ఫారంలో సీల్డు టెండర్లు ఆహ్వానిస్తున్నారు. బిడ్డింగ్ డాక్యుమెంట్ విక్రయానికి ప్రారంభ తేదీ: 16.09.2023 ఉ.11.00గం. బిడ్డింగ్ డాక్యుమెంట్ విక్రయానికి చివరి తేదీ: 25.09.2023 మ.12.00గం. సీల్డు బాక్సులో వేయడానికి చివరి తేదీ, సమయం: 25.09.2023 మ.2.00గం. బిడ్స్ తెరచుటకు తేదీ, సమయం: 27.09.2023 మ.2.00గం. ఫోన్ నం.:23317274.
DIPR.No.1571-DP/CL/Advt/1/2023-24 తేదీ: 08.09.2023 సం/-. సూపరింటెండెంట్, SD కంటి ఆసుపత్రి, హైదరాబాద్.



తెలంగాణ ప్రభుత్వం
**ప్రజారోగ్యం మరియు మునిసిపల్ ఇంజనీరింగ్ విభాగం**

కొటేషన్ ప్రకటన నం.777/DB/D2/EOI/RERA/2023-24, తేది: 08.09.2023

"హైదరాబాద్ ఎసి గార్డ్స్, DT & CP బిల్డింగ్, 2వ అంతస్తులోని తెలంగాణ స్టేట్ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీకి కోర్టు హాల్ స్థాపనకు కుర్చీలు, టేబుల్స్, కార్పెట్స్, వేదిక, బుక్ షెల్ఫ్‌లు, సైన్ బోర్డులు మరియు ఇతర ఐటమ్‌ల సరఫరా" పేరొందిన ఉత్పత్తిదారులు లేదా సరఫరాదారుల నుండి కొటేషన్లు కోరబడుతున్నవి. కొటేషన్లు పై ఐటమ్‌లకు పై కార్యాలయానికి 13.09.2023 సా.04.30 గం.లకు అనగా 03 రోజులలో, పోస్ట్ ద్వారా క్రింది చిరునామాకు లేదా ఇ-మెయిల్ eephhyd@yahoo.com కు చేరవలెను. ప్రస్తుతం బయానా చెల్లింపు లేదు. ఫోన్: 040-23307466 మరియు మొబైల్: 8008889332. ఇ-మెయిల్: eephhyd@yahoo.com ఐటమ్‌ల వివరణ మరియు ఏ ఇతర స్పష్టతలకైనా ఆసక్తి గల ఏజెన్సీలు పై కార్యాలయాన్ని సంప్రదించవచ్చును.
DIPR.No.1591-DP/CL/Advt/1/2023-24, తేదీ: 08.09.2023 సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, (PH) డివిజన్, రంగారెడ్డి



**డిఫెన్స్ ఎస్టేట్స్ ఆఫీస్**
**ఇ-వేలం ప్రకటన**

సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా సమాచారం నిమిత్తం ప్రకటించునది ఏమనగా, (ప్లాస్సీ లైన్, న్యూ బోయిన్‌పల్లి సికిందరాబాద్ వద్ద ఒక FD REGT) ప్రతిపాదిత స్థలం నుండి నరకుట/తొలగింపబడే 37నం॥ల పచ్చని/ఎండిన చెట్లు, 21.09. 2023 ఉ.11.00గం.లకు ఇ-వేలం ద్వారా విక్రయించబడును. 11.09.2023 మరియు b 12.09.2023 ఉ.11.00 గం.వద్ద ఆ చెట్లు కంట్రాక్టరులకు చూపించబడును. స్థానిక మిలిటరీ అథారిటీ (మొబైల్ నం. 8191021514) సంప్రదించడం ద్వారా ఉద్దేశంగల బిడ్డర్‌లు సదరు చెట్లను చూడడం మరియు తనిఖీకి అనుమతించడం జరుగుతుంది. దయచేసి ప్రభుత్వ, ఇ-వేలం పద్ధతి యొక్క పోర్టల్‌ను ఇ-వేలంలో పాల్గొనడానికి, https://eauction.gov.in/eAuction/app వద్ద దర్శించండి.

సం/-
డిఫెన్స్ ఎస్టేట్స్ అధికారి
T&AP సర్కిల్, సికింద్రాబాదు.


# మణిపూర్ హింసపైనే రాహుల్‌తో ఐరోపా ఎంపిల భేటీ

**బ్రస్సెల్స్, సెప్టెంబరు 8:** యూరోపియన్ దేశాల పర్యటనలో భాగంగా బెల్జియం రాజధానిబ్రస్సెల్స్ చేరుకున్న ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ యూరోపియన్ యూనియన్ పార్లమెంటుపసభ్యులతో సమావేశం అయ్యారు. బ్రస్సెల్స్‌లో జరిగిన ఈ కీలక సమావేశంలో మణిపూర్‌లోమానవహక్కుల పరిస్థితిపైనే ఎక్కువ ప్రస్తావనకు వచ్చినట్లు తేలింది. అధికారికఅజెండాలో లేని అంశాలు కూడా చర్చకు వచ్చాయని తేలింది. అయితే ఎంఇపిలతో చర్చలు విజయవంతం అయినట్లు రాహుల్ తెలిపారు. ఆ తర్వాత అక్కడి పౌర సంఘాలు నిర్వహించిన కార్యక్రమాల్లో రాహుల్‌గాంధీ పాల్గొన్నారు. యూరో పియన్ పార్లమెంటులో మణిపూర్ హింసపూ చర్చించి భారత్‌చర్యలను విమర్శిస్తూ తీర్మానించిన సంగతి తెలిసిందే. దీనిపైభారత్‌కూడా ఘాటుగానే స్పందించింది. మణిపూర్‌లో పరిస్థితిని సర్దుబాటుచేసేందుకు అధికారికంగా తీసుకోవాల్సి న అన్ని చర్యలను తీసుకుంటున్నట్లు భారత్ గతంలోనే ప్రకటించింది. భారత్ అంతర్గత వ్యవహారాల్లో ఇతర దేశాల జోక్యం అంగీ కరించబోమని కూడా స్పష్టంచేసింది. శాంతిసామరస్య వాతావరణం, శాంతి భద్రతలను పరిరక్షించేందుకు భారత ప్రభుత్వం నిరంతరం కృషిచేస్తున్నట్లు ప్రకటించింది. యూరోపియన్ పార్లమెంటు సభ్యులు అవ్విని అల్మెస్టా, పీయరీ లారౌటురోవులు ఈరౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటుచేసినట్లు కాంగ్రెస్‌పార్టీప్రకటించింది. ఆ తర్వాత గాంధీ పౌరసంఘాలు ఏర్పాటుచేసిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. యూరోపియన్ యూనియన్‌లో ఉన్న మాన వహక్కుల సమస్యలపైనా ఈ కార్యక్రమంలో చర్చకువచ్చింది. బెల్జియంలోని భారతీయ సంతతితో జరిగిన ముఖాముఖి అనంతరం ఏర్పాటుచేసిన విందులో పాల్గొన్నారు. ఆ తర్వాత రాహుల్‌గాంధీ ప్యారిస్‌కు పయనం అవుతారు. ప్యారిస్‌లో మీడియా సమా వేశంలో పాల్గొన్నారు. అలాగేశనివారం ఫ్రెంచ్ ఎంపిల తోపాటు సైన్సెస్‌పో యూనివర్సిటీ విద్యార్థులతో ముఖాముఖి నిర్వహిస్తారు. ఆదివారం నెదర్లాండ్స్‌కు బయలుదేరి వెళతారు. అక్కడ 400 ఏళ్ల చరిత్ర కలిగిన లీడెన్ యూనివర్సిటీసందర్శించి అక్కడి విద్యార్థులతో ముఖాముః నిర్వహిస్తారు. 11వ తేదీ రాహుల్ నార్వేకు పయనం అవుతారు. రాజధాని ఓస్లోనగరంలో ప్రవాస భారతీయులను కలుస్తారు. ఓస్లో యూనివర్సిటీలో చర్చాకార్యక్రమంలో పాల్గొంటారు. భారత్‌లో జి20 సదస్సు ముగిసిన వేళ అంటే ఈనెల 12వ తేదీ రాహుల్ మళ్లీ భారత్‌కు తిరిగి వస్తారు. ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాహుల్‌పర్యటన కార్యక్రమాలు ఏర్పాటు చేసారు.




**సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్**
**సమాచార మరియు ప్రసార మంత్రిత్వ శాఖ**
**భారత ప్రభుత్వం**

**సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ క్రింద ప్రైవేట్ నమోదిత బృందాలు మరియు వ్యక్తిగత కళాకారుల యొక్క జాబితా చేర్పు/రిజిస్ట్రేషన్ కొరకు పత్రికా ప్రకటన**

సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (CBC) డ్రామా, నుక్కడ్ నాటక్, డాన్స్-డ్రామా, సమ్మిళిత కార్యక్రమాలు, జానపద మరియు సంప్రదాయ సంగీతం, మ్యాజిక్, పౌరాణిక కార్యక్రమాలు, తోలుబొమ్మల ఆటలు వగైరా కళారూపాల ప్రైవేట్ నమోదిత ఇచ్ఛగల బృందాల నుండి మరియు వ్యక్తిగత కళాకారుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. మణిపూర్, మిజోరాం, నాగాల్యాండ్, అస్సాం, సిక్కిం, త్రిపుర, ఒడిషా, మహారాష్ట్ర, గోవా, దాదర్ మరియు నాగర్ హవేలీ UT, కేరళ, లక్షద్వీప్ ద్వీపాలు, హిమాచల్‌ప్రదేశ్, జమ్ము & కాశ్మీర్ UT & లడఖ్ UT, ఆంధ్రప్రదేశ్ మరియు ఢిల్లీ రాష్ట్రం యొక్క NCTల నుండి త్రివేండ్రం, భువనేశ్వర్, గౌహతి, ఇంఫాల్, పూణె, చండీఘర్, జమ్ము, విజయవాడ మరియు న్యూఢిల్లీ (HQ)లలోని ప్రాంతాల జోనల్/రీజినల్ కార్యాలయాల క్రింద జాబితాలో చేర్పు/రిజిస్ట్రేషన్ కొరకు, మూడు (03) సంవత్సరాల కాలానికి దరఖాస్తులు కోరుతోంది.

మరి ఇతర వివరాలు, దరఖాస్తు నమూనా మరియు అర్హతా నిబంధనలకు సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ యొక్క వెబ్‌సైట్ **www.davp.nic.in** లేదా **www.cbcindia.gov.in** దయచేసి దర్శించండి.

దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ: **10వ అక్టోబరు, 2023**

ఏ చేర్పు/సవరణలైనా www.davp.nic.in లేదా **www.cbcindia.gov.in** పై ఉంచబడును.

జాయింట్ డైరెక్టర్ (ప్రోగ్రామ్)
సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్,
న్యూఢిల్లీ (HQ)

Azadi Ka Amrit Mahotsav

CBC 22204/11/0001/2324

# ఎన్నికల్లో ఐదువేల కోట్ల ఖర్చుకు కెసిఆర్ సిద్ధం!



శుక్రవారం ఆర్మూర్ నియోజకవర్గ బిజెపి నాయకుడు ప్రొద్దుటూరి వినయ్ రెడ్డికి టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానిస్తున్న దృశ్యం

- బిఆర్ఎస్‌తో కొట్లాడినోళ్లకు పదవులు ఇవ్వని బిజెపి: టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి
- కాంగ్రెస్‌లో చేరిన బిజెపి నేత వినయ్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ ప్రజావ్యతిరేక విధానాలతో కొట్లాడినోళ్లకు బిజెపిలో పదవులు ఇవ్వడంలేదని బిజెపి బిఆర్ఎస్ ఒకరికొకరు సహకరించుకుంటున్నాయని తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో ఐదువేల కోట్ల రూపాయలను ఖర్చు చేసేందుకు ముఖ్యమంత్రి కెసిఆర్ సిద్ధమయ్యారని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఆర్మూర్ నియోజకవర్గ బిజెపి నాయకుడు ప్రొద్దుటూరి వినయ్‌రెడ్డి శుక్రవారం గాంధీభవన్‌లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వినయ్‌రెడ్డికి రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ దోపిడీ ని బలపరుస్తున్నదని విమర్శించారు. బండిసంజయ్, కిషన్‌రెడ్డి, అరవింద్‌ను అడుగుతున్నా బిఆర్ఎస్ రాష్ట్రాన్ని దోచుకుంటున్నా ఎందుకు చర్యలు తీసుకోవడంలేదు అని రేవంత్ నిలదీశారు. అర్వింద్ కూడా మోడి చెప్పింది చేయాలే కానీ ఆయన ఏంచేలేదు. కాంగ్రెస్ నాయకులపై ఇడి, సిబిఐ కేసులు పెట్టిన బిజెపి ప్రభుత్వం కెసిఆర్‌పై ఎందుకు పెట్టలేదు. కెసిఆర్ ఏమైనా సత్యహరిశ్చంద్రుడా? మహాత్ముడా? శాండ్ లాండ్ మైనింగ్ దందాలో బిఆర్ఎస్ నేతలు పీకల్లోతు కూరుకుపోయారు అని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలోని ప్రతి అరాచరికంకు బిఆర్ఎస్ కెసిఆర్ కారణం అని ఆయన నిందించారు. కెసిఆర్ రూ.లక్షల కోట్లు దోచుకొన్నారని రేవంత్ ఆరోపించారు. ఒక్కో ఎమ్మెల్యేకు రూ. 50 కోట్లు ఖర్చుపెట్టి గెలువాలని కెసిఆర్ భావిస్తున్నారు.రాష్ట్రం ఏడున్నర లక్షల కోట్ల అప్పులో కూరుకు పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పుట్టబోయే బిడ్డపై కూడా లక్షన్నర రూపాయల అప్పుభారం కెసిఆర్ మోపినాడు. ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి ఇడి అమీన్ వంటి నియంత అని ఆయన అభివర్ణించారు. ఆర్మూర్‌కు ఆయన చేసింది ఏమీలేదు. జీవన్‌రెడ్డి పనిపట్టండి ఆర్మూర్‌కు నేను వస్తా కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా వుంటా అని ఆయన భరోసా ఇచ్చారు. జమిలి ఎన్నికల పేరుతో బిజెపి బిఆర్ఎస్ కాంగ్రెస్ ను ఓడించాలని చూస్తున్నాయని ఇద్దరు కాదు వంద మంది ఒక్కసారి వచ్చినా కాంగ్రెస్‌ను ఏమీ చేయలేరు అని ధీమాను వ్యక్తం చేశారు.

**నేడు ఆర్టీసి కళ్యాణ మండపంలో శిక్షణ తరగతులు**

హైదరాబాద్ బాగ్‌లింగంపల్లి ఆర్టీసి కళ్యాణమండంలో శనివారం కాంగ్రెస్ పార్టీ మండలశాఖ అధ్యక్షులకు బ్లాక్ అధ్యక్షులకు శిక్షణకార్యక్రమాలు నిర్వహిస్తామని టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్, టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు మల్లురవి ఒక ప్రకటనలో తెలిపారు. ఏఐసిసి ఇంచార్జ్‌మానిక్‌రావ్‌ఠాక్రే, టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, సిఎల్‌పి నాయకుడు భట్టీవిక్రమార్క, ఎఐసిసి సినియర్ నాయకుడు కొప్పుల రాజు పాల్గొంటారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు శిక్షణా తరగతులలో అహింస, సత్యనిష్ఠ, గాంధీ తత్వం సమకాలిన రాజకీయ అంశాలపై మండల,బ్లాక్ నాయకులకు కాంగ్రెస్ సైద్ధాంతిక అంశాలపై తర్ఫీదు ఇస్తారు.

## కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్‌లో నిమ్స్ రికార్డు

### 8 నెలల్లో 100 సర్జరీలు

**హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** హైదరాబాద్ నగరం నడిబొడ్డున ఉన్న నిమ్స్ సరికొత్త రికార్డు సృష్టించింది. ఎనమిది నెలల్లో 100వ కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ చికిత్సను విజయవంతంగా పూర్తిచేశారు. గత నెల రోజు ల్లోనే రోబోటిక్స్ సాయంతో యూరాలజీ, సర్జికల్ ఆంకాలజజీ, సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజీ విభాగాల్లో అత్యంత క్లిష్టమైన 30 ఆపరేషన్లను కూడా పూర్తి చేశారు. మొత్తం వంద కిడ్నీ మార్పిడిల్లో 61లైవ్ ట్రాన్స్‌ప్లాంటేషన్ చేయగా, 39 దాతల ద్వారా సేకరించినవి ఉన్నాయి. యూరాలజీ విభాగాధిపతి రాహుల్‌దేవరాజ్ సారథ్యంలో ఆసాధారణ శస్త్రచికిత్సలు చేస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు. శుక్రవారం వందో కిడ్నీ మార్పిడి చేసిన వైద్య బృందంలో యూరాలజీ విభాగాధిపతి రాహుల్‌దేవరాజ్‌తోపాటు, ప్రొఫెసర్ రాంరెడ్డి, డాక్టర్ విద్యాసాగర్, డాక్టర్ రామచంద్రయ్య, డాక్టర్ చరణ్‌కుమార్, డాక్టర్ సునీల్, డాక్టర్ అరుణ్, విష్ణు, జానకి, హార్ష, సూరజ్‌కుమార్, అనస్థీమియా విభాగాధిపతి నిర్మల, ప్రొఫెసర్ ఇందిరా, ప్రొఫెసర్ అన్నె కిరణ్, డాక్టర్ ప్రసాద్, డాక్టర్ శిబానీ, నెఫ్రాలజీ విభాగం నుంచి ప్రొఫెసర్ గంగాధర్, ప్రొఫెసర్ శ్రీభూషణ్‌రాజు, స్వర్ణలత ఉన్నారు.

## ఖమ్మం కార్పొరేషన్‌కు రూ.100 కోట్ల నిధులు కేటాయింపు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 8:** రాష్ట్ర రవాణా శాఖ మంత్రిగా పువ్వాడ అజయ్‌కుమార్ నాలుగేళ్ల పదవీకాలం పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఖమ్మం నగరానికి మరోసారి నిధుల వరద పారించారు. ఖమ్మం కార్పొరేషన్ అభివృద్ధికి రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు రూ.100 కోట్ల నిధులు కేటాయించారు. నిధుల కేటాయింపునకు సంబంధించిన జీవో కాపీని శుక్రవారం జిల్లా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌కు మంత్రి కెటిఆర్ అందజేశారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా ప్రజల తరఫున మంత్రి కెటిఆర్‌కు.... అజయ్‌కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి పువ్వాడ విజ్ఞప్తి మేరకు తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా ఈ నిధులు కేటాయిస్తూ జీవో జారీ చేశారు.




సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

## ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేస్తున్న బిజెపి

### ఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షుడు విపి సాను

**సంగారెడ్డి మున్సిపాలిటీ, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర ప్లీనరీ సమావేశాలు శుక్రవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో ఘనంగా ప్రారంభమయ్యాయి. మూడు రోజులపాటు జరిగే ప్లీనరీ కార్యక్రమాల్లో మొదటిరోజు ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. పాత బస్టాండ్ నుండి కొత్త బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం భారీ బహిరంగాసభ నిర్వహించారు. సమావేశానికి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ ఎల్ మూర్తి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షుడు విపి సాను ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సైద్ధాంతికంగా ఎదుర్కొనే శక్తిలేకనే బిజెపి భౌతిక దాడులకు పాల్పడుతున్నదని, ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తుందని దుయ్యబట్టారు. దేశంలో విద్యను పేదవర్గాలకు దూరం చేసేందుకే బిజెపి ప్రభుత్వం ఎన్ఇపిసిని తీసుకువస్తోందని ఆరోపించారు. రాజ్యాంగాన్ని రక్షించేందుకు విద్యార్థులు పోరాడాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర శాఖ అధ్యక్షుడు ఆర్ఎల్ మూర్తి మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాడే నాయకులపై దాడులు చేయడం హేయమైనచర్యగా పేర్కొన్నారు.

## డిఎస్‌సి పరీక్షకు 4 నెలల సమయం ఇవ్వాలి

### రాష్ట్ర డిఎడ్, బిఎడ్ అభ్యర్థుల సంఘం

**హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నవంబర్‌లో నిర్వహించనున్న డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ(డిఎస్‌సీ) పరీక్షకు కనీసం 4 నెలల సమయం ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర డీఎడ్, బీఎడ్ అభ్యర్థుల సంఘం డిమాండ్ చేసింది. తక్కువ పోస్టులకు నోటిఫికేషన్‌ను జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం కేవలం 2 నెలల వ్యవధిలోనే పరీక్ష నిర్వహణను చేస్తామని పేర్కొనడం సరికాదని సంఘం రాష్ట్ర అధ్యక్షులు రావుల రామ్మోహన్‌రెడ్డి విమర్శించారు. ఇతర ఉద్యోగ పరీక్షలకు కనీసం 5 నెలల నుంచి 8 నెలల వరకు సమయం కేటాయిస్తున్న ప్రభుత్వం .. ఇపుడు అరకొర ఖాళీలు ఇచ్చి.. సిలబస్ కూడా ఇంకా ఇవ్వకుండా టెట్ ఫలితాలు వెల్లడి కాకముందే డీఎస్‌సీపై తేదిలు ఇవ్వడం సరైంది కాదన్నారు. డీఎస్‌సీని ఆన్‌లైన్ విధానంలో నవంబర్ 20 నుంచి 30 వరకు నిర్వహిస్తామని పేర్కొనడం సరైంది కాదన్నారు. అక్టోబర్‌లో గ్రూప్-3 పరీక్షలు, నవంబర్‌లో గ్రూప్-2 పరీక్షలు కూడా ఉన్నాయని వారు గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో డీఎస్‌సీ పరీక్షలను డిసెంబర్ చివరి వారంలో గానీ, లేదా జనవరిలో గానీ నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు.

## ఐ సెట్ కౌన్సెలింగ్‌కు 22,166 మంది దరఖాస్తు

### 12 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్
### 13 వరకు వెబ్‌ఆప్షన్లు

**హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీల్లో ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో చేరడానికి నిర్వహించే ఐసెట్-2023 కౌన్సెలింగ్‌కు సంబంధించి ఇప్పటి వరకు 22,166 మంది దరఖాస్తు చేసుకున్నారు. కౌన్సెలింగ్‌కు సంబంధించి ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవడం బుధవారం నుంచి ప్రారంభమైన విషయం తెలిసిందే. ఈ నెల 11 వరకు ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి స్లాట్ బుక్ చేసుకోవడానికి అవకాశం కల్పించినట్టు సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ వాకాటి కరుణ ప్రకటించారు. శుక్రవారం నుంచి సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను ప్రారంభించారు. ఈ నెల 12 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను చేపట్టనున్నారు. వెబ్ ఆప్షన్లకు ఈ నెల 13 వరకు అవకాశం కల్పించారు. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారికి సెప్టెంబర్ 17న సీట్ల కేటాయింపు చేయనున్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఎంబీఏ కాలేజీలు 27 ఉండగా వాటిలో 1735 సీట్లు ఉన్నాయి. ఇక ప్రైవేటు కాలేజీలు 218 ఉండగా వాటిలో కన్వీనర్ కోటా సీట్లు 21,108 సీట్లు ఉన్నాయి. మొత్తంగా 245 కాలేజీల్లో 22,843 సీట్లు కన్వీనర్ కోటాలో అందుబాటులో ఉన్నాయి. ఇక ఎంసీఏ కాలేజీలకు సంబంధించి 16 ప్రభుత్వ ఎంసీఏ కాలేజీల్లో 990 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఇక 31 ప్రైవేటు ఎంసీఏ కాలేజీల్లో 2052 సీట్లు కన్వీనక్ కోటాలో అందుబాటులో ఉన్నాయి. మొత్తంగా 47 ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీల్లో 3042 ఎంసీఏ సీట్లు కన్వీనర్ కోటాలో అందుబాటులో ఉన్నాయని అధికారులు ప్రకటించారు.

# దళిత, గిరిజన బిడ్డలకు సర్కారు అన్యాయం

- బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్

**చండూరు, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** దళిత బంధు పేరుతో దళితులను, గిరిజన బంధు పేరుతో గిరిజనులను మోసం చేసేందుకు కెసిఆర్ కుట్రపన్నారని ఆయన మాయలో పడి మరోసారి మోసపోవద్దని బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో దళిత గిరిజనులకు అన్ని విధాల అన్యాయం జరిగిందని బిజెపి ఎన్నికల నిర్వహణ కమిటి చైర్మన్,హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ మండిపడ్డారు. శుక్రవారం దేవరకొండ పట్టణంలోని సాయిరమ్య ఫంక్షన్ హాల్‌లో బిజెపి నియోజకవర్గం విస్తృత స్థాయి బూత్ కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కెసిఆర్ మాటలకు చేతలకు పొంతన ఉండదని, ఎన్నికల వరకు బయట ఎన్నికల తరువాత ప్రగతి భవన్‌లో ఉంటూ ప్రజా సమస్యలు పట్టవని ఈటెల రాజేందర్ ఆరోపించారు.ఆడబిడ్డలను అమ్ముకున్న పేద లంబాడ కుటుంబాలకు ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా గిరిజనులను మోసం చేసిన ఘనత కెసిఆర్‌కు దక్కిందని అన్నారు. హైద్రాబాద్‌లోని నందనవనంలో ఉంటున్న చందంపేట మండలానికి చెందిన బాలకను నలుగురు చెరిపిన ఘటన, దేవరకొండ మండలానికి చెందిన మరో గిరిజన మహిళ లక్ష్మిని ఎల్బీనగర్‌లో కాపాడాల్సిన పోలీసులు బూట్లతో తన్ని ఒళ్లు కమిలేలా కొట్టిన ఘోర ఘటనలు కెసిఆర్ ప్రభుత్వంలో జరిగాయని విమర్శించారు గుడుంబా బంద్ చేసిన తండాల్లో గ్రామాల్లో కెసిఆర్ లిక్కర్ వచ్చిందని ఎద్దేవా చేశారు.కెసిఆర్ సారా సీసాలు అమ్మి ఆడబిడ్డల పుస్తెలు తెంచి సంపాదిస్తుంది 45వేల కోట్లని అన్నారు. కళ్యాణ లక్ష్మి,షాదిముబారక్ పథకాలు కెసిఆర్ ఇస్తున్నా అంటున్నాడు ఎవరి సొమ్ము ఎవరికి ఇస్తున్నాడో ప్రజలు ఆలోచించాలన్నారు. నేనే వచ్చి కుర్చి వేసుకుని కూర్చుని ఎస్ఎల్బీసి సొరంగాన్ని పూర్తి చేస్తానని అన్న కెసిఆర్ ఎక్కడ పోయాడని ఈటెల ప్రశ్నించారు.ఎన్నికల సమయంలో కెసిఆర్ డబ్బులతో వస్తాడు,మన సొమ్మే తీసుకోండి, కెసిఆర్‌ను ఓడగొట్టండి అని ప్రజలకు పిలుపునిచ్చారు.త్వరలో జరగబోయే ఎన్నికలలో కౌరవుల పాత్ర పోషిస్తున్న బిఆర్ఎస్ పార్టీని మట్టికరిపించాల్సిన అవసరం ప్రజలకు ఉందని అన్నారు. నరేంద్రమోడి ఆశీర్వాదంతో దేశంలో,తెలంగాణలో దేవరకొండలో బిజెపి పార్టీ విజయం సాధిస్తుందని అన్నారు. దళితులు, గిరిజనులు ప్రజలు కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే కెసిఆర్‌కు గుర్తువస్తారని అన్నారు. అసెంబ్లీ సమస్యలపై ప్రశ్నిస్తే స్పీకర్ మైక్ బంద్ చేస్తారని, కెసిఆర్ తన మాటలతో దాటేస్తారని మండిపడ్డారు. వృధ్ధులకు వితంతువులకు ఫించన్లు ఇవ్వకుండా తన దగ్గరే తాళం వేసుకుని హైద్రాబాద్‌లో కూర్చున్నారన్నారు. దమ్ముంటే కెసిఆర్ ఫించన్లు అందజేసి ఎన్నికలకు రావాలని సవాల్ విసిరారు. కాంగ్రెస్ పార్టీని పట్టించుకోవాల్సిన అవజనం ప్రజలకు లేదన్నారు. అసెంబ్లీ కన్వీనర్ ఏటి కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బిజెపి ఎస్టీ నియోజకవర్గాల చైర్మన్ గరికపాటి మోహన్‌రావు, కోఆర్డినేటర్లు చాడా సురేష్‌రెడ్డి. కుత్బుల్లాపూర్ మాజి ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్, చింత సాంబమూర్తి, నల్లగొండ జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్‌రెడ్డి, అశ్వద్ధామరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి సురేష్, రాష్ట్ర నాయకులు కేతావత్ లాలు నాయక్ , రవికుమార్, గార్లపాటి జితేందర్, కళ్యాణ్ నాయక్, అంకురి నరసింహ, గుండాల అంజయ్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నరసింహారావు, రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి,సోషల్ మీడియా అసెంబ్లీ కన్వీనర్ జాల్దా భాస్కర్, వివిద మండలాల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, రాష్ట్ర, జిల్లా నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.




శుక్రవారం దేవరకొండలో నిర్వహించిన బిజెపి నియోజకవర్గం విస్తృతస్థాయి బూత్ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తున్న ఆ పార్టీ హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్

# పొలిటికల్ టెర్రరిస్ట్ కెసిఆర్‌కు గుణపాఠం చెప్పాలి

**శాసనసభ ఎన్నికల ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ**

**హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పాలనలో తెలంగాణ అథోగతిపాలైందని ఆయన ఆర్థిక విధానాలతో రాష్ట్రాన్ని వినాశనం వైపు తీసుకెళుతున్నారని తెలంగాణ శాసనసభ ఎన్నికల ప్రచారకమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్ ఒక పత్రికా ప్రకటనలో ఆరోపించారు. కాంగ్రెస్ ఇచ్చిన సంపన్న తెలంగాణ రాష్ట్రంను అప్పుల కుప్పగా మార్చిన పొలిటికల్ టెర్రరిస్టు కెసిఆర్, ముదనష్టపు బిఆర్ఎస్ పాలన అని మధుయాష్కీ శాపనార్థాలు పెట్టారు. తెలంగాణ రాష్ట్రం ఐదు లక్షల కోట్ల రూపాయలు అప్పుల్లో మునిగిందని సాక్షాత్తు కాగ్ తెలిపిందని ఆయన పేర్కొన్నారు. రుణాలు, గ్యారంటీలు కలిసి రాష్ట్రాన్ని నిలువునా అప్పుల్లో ముంచేశాయి. తెచ్చిన అప్పులు ఏ కలుగులో ఉన్నాయో ఎవరి బొక్కసంలో భద్రంగా ఉన్నాయో ప్రజలంతా అర్థం చేసుకోవాల్సిన సమయం ఇదే అని ఆయన తెలిపారు. దేశమంతటా ఎన్నికల ఖర్చును భరిస్తాననే స్థాయికి కెసిఆర్ ఎదిగిగండంటే ఈ అప్పులు ప్రగతి భవన్‌నేలమాళిగలో దాచిపెట్టడం కారణంగానే అంతగా అవినీతి సొమ్ముతో ధీమా ఆయనలో వచ్చిందని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం వచ్చినప్పటి నుంచి ప్రజలను తాగుడుకు కెసిఆర్ బానిస చేసిందని వారి రక్తమాంసాలను సైతం పీక్కుతిని 2లక్షల కోట్ల రూపాయలుగా మార్చుకున్నాడని అన్నారు. ఆసరా పింఛన్ల ద్వారా కెసిఆర్ విదిల్చింది కేవలం ముష్టి 68వేల కోట్ల రూపాయలు మాత్రమే, తెలంగాణను సస్యశ్యామలం చేసే ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును నిట్టనిలువునా చంపేసి కాళేశ్వరం పేరుతో మేడిగడ్డ, అన్నారం, సుందిల్ల వంటి మూడఉ చెక్‌డ్యాంలు కట్టి లక్షల కోట్ల రూపాయలను కెసిఆర్ దోచేశాడు.కాళేశ్వరం నీళ్ళు అని చెబుతున్న కెసిఆర్ ఆప్రాజెక్టునుంచి నీరు తరలించేందుకు కుడి ఎడమల ఏవైనా కాలువలు నిర్మించారా డిస్టిబ్యూటరీ కెనాల్ ఏర్పాటుచేశారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు గుణపాఠం చెప్పాలని ఆయన కోరారు.

## మిర్యాలగూడలో మంటలు చెలరేగి ట్రావెల్స్ బస్సు దగ్ధం

### డ్రైవర్ అప్రమత్తతతో తప్పిన పెనుప్రమాదం.. ప్రయాణికులు సురక్షితం



మిర్యాలగూడలో దగ్ధమైన ప్రైవేట్ టావెల్స్ బస్సు

**మిర్యాలగూడ క్రైం, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** పట్టణంలోని హనుమాన్‌పేట ఫ్లైఓవర్ సమీపంలో శుక్రవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రైవేట్ టావెల్స్‌బస్ దగ్ధం కాగా, డ్రైవర్ అప్రమత్తతతో ప్రయాణికులు సు రక్షి తంగా బయ టపడిన సంఘటన చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.

వేమూరి కావేరి ట్రావెల్స్‌కు చెందిన స్లీపర్‌కోచ్ బస్సు 26మంది ప్రయాణికులతో హైద్రాబాద్ నుండి నెల్లూరు వెళ్తుండగా మిర్యాలగూడ పట్టణ శివారు లోని హనుమాన్‌పేట ఫ్లై ఓవర్ సమీపంలో ఒక్కసారిగా వెనక టైర్ పేలి పోవ డంతో మంటలు చెలరేగాయి. అందరూ గాఢనిద్రలో ఉన్నప్పటికీ మంటలను గమనించిన డ్రైవర్ వెంటనే బస్సును నిలిపివేసి ప్రయాణికులను అప్రమత్తం చేసి సురక్షితంగా కిందికి దింపి వేయడంతో పెను ప్రమాదం తప్పినట్లయింది. వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించగా వారు ఘటనా స్థలానికి చేరుకునేలోపే బస్సు పూర్తిగా దగ్ధమైపోయింది. మంటల పక్కనే ఉల్లిగడ్డల లోడుతో వెళ్తున్న లారీపై పడడంతో లారీ టర్పాబిన్ పట్టాకు మంటలు అంటుకున్నాయి. గమనించిన డ్రైవర్ లారీ టార్పాలిన్ పట్టాను తొలగించడంతో మరో ప్రమాదం తప్పిపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

ఈ సంఘటనపై డ్రైవర్ యాజమాన్యానికి సమాచారం అందజేయడంతో ప్రయాణికులను మరో బస్సులో సురక్షితంగా గమ్యస్థానానికి తరలించారు. డ్రైవర్ అప్రమత్తతతో పెనుప్రమాదం తప్పి ప్రాణనష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

# రాఖీ లక్కీడ్రా విజేతలకు నగదు బహుమతులు

- ఆర్టీసికి రూ. 22కోట్ల 65లక్షలు ఆదాయం : ఎండి సజ్జనార్

**హైదరాబాద్ (గోషామహల్), సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** టిఎస్ఆర్‌టిసి మహిళా ప్రయాణికుల రాఖీ లక్కీడ్రా విజేతలకు 33 మందికి తెలంగాణ ఆర్‌టిసి



లక్కీడ్రా విజేతల బహుమతులను అందచేసిన ఆర్‌టిసి ఎండి సజ్జనార్

మేనేజింగ్ డైరెక్టర్ వి.సి.సజ్జనార్ 33మందికి నగదుతోపాటు పురస్కారాలను అందచేశారు. శుక్రవారం మహాత్మాగాంధీ బస్‌స్టేషన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రాఖీ పండుగ లక్కీ డ్రా విజేతల సన్మానం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాఖీ పండుగ సందర్భంగా మహిళల కోసం ఆగస్టు 30, 31 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా లక్కీ డ్రా ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు. ప్రతి రీజియన్‌లో ప్రథమ బహుమతి 25వేలు, ద్వితీయ బహుమతి కింద 15వేలు, తృతీయ బహుమతి 10వేల రూపాయలను అంద చేసినట్లు వివరించారు. సుమారు 5లక్షల50వేల రూపాయలను అందచేశామన్నారు. రాఖీపండుగ లక్కీ డ్రాకు అనూహ్యస్పందన వచ్చిందన్నారు. దాదాపు 3లక్షల మంది మహిళా ప్రయాణికులు ఈలక్కీ డ్రాలో పాల్గొన్నారన్నారు. ఒక మంచి కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. విజేతలకు నగదు చేయడం తనకెంతో సంతోషంగా ఉందన్నారు.విజేతలలో గృహిణులు, ఉపాధ్యాయులు అధికంగా ఉన్నట్లు తెలిపారు. 10నుంచి45సంవత్సరాల వరకు ప్రయాణం చేస్తూ ఆర్టీసి బస్సుతో అనుబంధం కలిగి ఉండటం హర్షణీయమన్నారు. రాఖీపండుగ రికార్డుస్థాయిలో రూ. 22కోట్ల 65లక్షలు ఆదాయం సమకూరిందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఒకరోజులో ఇంత మొత్తంలో ఆదాయం రాలేదన్నారు.పండుగకు ప్రయాణికులనుంచి మంచి విశేష స్పందన లభించందన్నారు.ఈ కార్యక్రమంలో టిఎస్ఆర్టీసి ఛీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సివోవో డాక్టర్.వి.రవిందర్,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు మునిశేఖర్,వెంకటేశ్వర్లు,సిటిఎం జీవనప్రసాద్, సిఇటి రాజశేఖర్, సిఎఫ్ఎం విజయపుష్పరంగారెడ్డి, సికిందరాబాద్, హైదరాబాద్ ఆర్ఎంలు శ్రీధర్, ఖుస్రోషాఖాన్, వరప్రసాద్‌లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# నాటకరంగ తీరుతెన్నులకు నిదర్శనం బహుభాషా నాటకోత్సవాలు

- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సి.పార్థసారథి
- అభినయ థియేటర్స్ ట్రస్టు 17వ జాతీయ బహుభాషా నాటకోత్సవాలు

**హైదరాబాద్ (నాంపల్లి), సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** బహుభాషా నాటకోత్సవాలు ఇతర రాష్ట్రాలు, ప్రాంతీయ భాషల నాటకరంగం తీరు తెన్నులను ఒకరికొకరు తెలుసుకోవడానికి ఎంతగానో దోహదపడుతాయని, శుక్రవారం తన కార్యాలయంలో ఈ నెల 11 నుండి 3రోజులపాటు అభినయ నేషనల్ థియేటర్ ఫెస్టివల్-2023లో భాగంగా జరిగే అభినయ థియేటర్స్ 17వ జాతీయ బహుభాషా నాటకోత్సవాల ఆహ్వానపత్రికను సంస్థ అధ్యక్షుడు అభినయ శ్రీనివాస్ తదితరులతో కలిసి ఆవిష్కరించి ప్రసంగించిన తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ కమిషనర్ సి.పార్థసారధి కళాకారులు, కళాభిమానులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచిస్తూ ఇందుకు చొరవ తీసుకుంటున్న శ్రీనివాస్‌ను అభినందించారు. తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ, తెలంగాణ సంగీత నాటక అకాడమీ, సౌత్ జోన్ కల్చరల్ సెంటర్, కేంద్ర సాం స్కృతిక మంత్రిత్వ శాఖ, కర్ణాటక ప్రభుత్వ కన్నడ, సాంస్కృతికశాఖ, అభిన య థియేటర్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రతీరోజూ రాత్రి 6గంటల నుండి రవీంద్రభారతి ప్రధాన మందిరంలో జాతీయస్థాయిలో పేరెన్నికగన్న నాటకాలు ప్రదర్శింపబడతాయని, నాటకోత్సవాలను తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక, క్రీడాశాఖల మంత్రి డా. వి.శ్రీనివాస్‌గౌడ్ ప్రారంభిస్తారని, 11న చోమనగుడి కన్నడ, మరాఠీ చిన్నారి కళాకరులచే చత్రి పిల్లల నాటిక; 12న శర్మస్థల ఒడిస్సా, హక్కు తెలుగు నాటిక; 13న తోఫా స్వప్నపక్షి మరాఠీ నాటిక, జోయమోటి అస్సామీస్ నాటకంలు ప్రదర్శింపబడతాయని, అనంతరం జరిగే ముగింపోత్సవానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి తదితర ప్రముఖులు హాజరై ప్రదర్శనల్లో పాల్గొన్న కళాకారులను ఘనంగా సత్కరిస్తారని అభినయ శ్రీనివాస్ తెలిపారు.




బహుభాషా నాటకోత్సవాల పత్రికను ఆవిష్కరిస్తున్న సి.పార్థసారథి, అభినయ శ్రీనివాస్ తదితరులు

# 24 గంటలు కరెంటు నిరూపిస్తే ఎంపికి రాజీనామా చేస్తా

## బతకలేని తెలంగాణ చేస్తున్నారు: కోమటిరెడ్డి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** కాంగ్రెస్ పార్టీలో ఎలాంటి అసంతృప్తులు లేవని అందరం కలిసి పని చేస్తాం పార్టీని అధికారంలోకి తీసుకవస్తామని భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు. నాలుగు కోట్ల ప్రజల కోసం తెలంగాణ ఇస్తే నాలుగు కుటుంబాలు మాత్రమే బాగుపడ్డాయన్నారు. సోనియాగాంధీయే ప్రత్యేక తెలంగాణ ఇచ్చిందని స్వయన సిఎం కెసిఆర్ చెప్పారని గుర్తు చేశారు. సిఎం కెసిఆర్ అమలు చేస్తున్న దళిత బంధు, బీసీ బంధు, గృహాలక్ష్మీ తదితర పథకాలు బీఆర్ఎస్ నాయకులకు, కార్యకర్తలకే అందుతున్నాయి తప్ప అర్హులైన నిరుపేదలకు ఇవ్వడం లేదన్నారు. సిఎం కెసిఆర్ సంక్షేమ పథకాల పేరిట అమలు చేస్తున్న బంద్‌లన్ని అయన దుకాణం బంద్ చేయడానికేనని ఎద్దేవ చేశారు. సిఎం కెసిఆర్‌ను నమ్మె రోజులు పోయాయని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చితీరుతుందన్నారు. మూడు గంటల కరెంటు కావాలా 24 గంటల కరెంటు కావాలని మంత్రి హరీష్‌రావు నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారు..వ్యవసాయ రంగానికి 24 గంటలు కాదు 15 గంటలు త్రీ ఫేజ్ కరెంటు ఇస్తున్నట్లు నిరూపిస్తే ఎంపి పదవికి రాజీనామా చేస్తానని నిరూపించకుంటే సిఎంతో పాటు మంత్రి హరీష్‌రావు రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కల్వకుంట్ల కుటుంబానికి నోర్లు ఉన్నాయ్ వారిది వారే గొప్పలు చెప్పుకుంటున్నారని మండిపడ్డారు. బంగారు తెలంగాణ పేరు మీద బతకలేని తెలంగాణ చేస్తున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ మాత్రం బతుకు దేరువు తెలంగాణ కావాలని కోరుకుటుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో 70 వేల పోస్టులు ఖాళీ ఉంటే మొక్కుబడిగా 5 వేల పై చిలుకు ఉద్యోగలకు నోటిఫికేషన్ జారీ చేయడం ఏమిటని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ఈనెల 17న తుక్కుగూడ కొ ంగర్‌కల్‌లో చరిత్ర సృష్టించేలా భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు.

# జి20 సదస్సు పూర్తి షెడ్యూలు ఇదే..

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 8:** భారత్ అధ్యక్షతన రెండురోజులపాటు జరిగే జి20 కూటమి సదస్సు శనివారం అట్టహాసంగా ప్రారంభం అవుతుంది. రెండురోజుల షెడ్యూలును భారత విదేశాంగశాఖప్రకటించింది. అగ్ర రాజ్యాల అధినేతలు అందరూ హాజరు అవుతున్న ఈ రెండురోజుల సదస్సులో కీలక అంశాలపై చర్చలుజరుపుతారు.

ఉదయం9.30 నుంచి 10.30 గంటలవరకూ జి20 దేశాల నాయకులు సదస్సు జరిగే భారత్‌మండపం వద్దకు చేరుకుంటారు. వసుదైవ కుటుంబం థీమ్‌తో ఈసదస్సు జరుగుతున్నది. అర్జెంటీనా, ఆస్ట్రేలియా, బ్రెజిల్, కెనడా, చైనా, ఫ్రాన్స్, జర్మనీ, ఇండియా, ఇండోనేసియా, ఇటలీ, జపాన్, మెక్సికో, దక్షిణకొరియా, రష్యా, సౌదీ అరేబియా, దక్షిణాఫ్రికా, టర్కీ, బ్రిటన్, అమెరికా, యూరోపియన్ యూనియన్లు పాల్గొంటాయి. అజెండాపరంగా ప్రపంచ ఆర్థికవ్యవస్థ, క్రిప్టోకరెన్సీ ఇతర సంబంధిత అంశాలు.

ప్రధానిమోడీతోపాటు భారత్‌మండపంలోని లెవెల్2 వద్ద అందరితోకలిసి ఫోటోసెషన్ ఉంటుంది.

10.30 నుంచి 13.30 వరకూ: ఒకే పుడమి సదస్సు లెవెల్2 హాలులోనే జరుగుతుంది.

భోజన విరామం

13.30నుంచి 15.00 వరకూ: భారత మండపంలోనే ద్వైపాక్షిక సమావేశాలు

1500నుంచి 1645వరకూ ఒకే కుటుంబం సదస్సు భారత మండపంలోని లెవెల్2 హాలులో జరుగుతుంది.

ఆ తర్వాత అతిథులందరూ హోటళ్లకు చేరుకుంటారు

రాత్రి 8.00నుంచి 9.15వరకూ విందులో చర్చలు సంప్రదింపులు

21.10నుంచి 21.45 వరకూ భారత్ మండపం లెవెల్2 హాలులోనే ప్రతినిధులబృందం నాయకులు, దేశాధినేతలు లీడర్స్ లాంజ్‌లో సమావేశం అవుతారు.

ఆ తర్వాత సౌత్ లేదా పశ్చిమ ప్లాజానుంచి హోటళ్లకు వెళ్లిపోతారు.

అలాగే పదవ తేదీ జి20 సదస్సు వివరాలు చూస్తే

ఉదయం 8.15నుంచి 900 వరకూ: నాయకులు ప్రతినిధులు అందరూ వారి వారికాన్వాయ్‌లలో రాజ్‌ఘాట్‌కు చేరుకుంటారు.

పీస్‌వాల్‌పై సంతకాలుచేస్తారు. రాజ్‌ఘాట్‌లోని లీడర్స్ లాంజ్‌వద్ద ఏర్పాటుచేసిన పీస్‌వాల్‌పై నేతల సంతకాలుంటాయి.

9.00నుంచి 9.20 వరకూ మహాత్మాగాంధీ సమాధి వద్ద నివాళులర్పిస్తారు. మహాత్మాగాంధీ ప్రీతిపాత్రమైన పాటలు ఆలపిస్తారు. అక్కడినుంచి నేరుగా

భారత్ మండపం వద్దకు చేరుకుంటారు.

10.15నుంచి 10.28 వరకూ సౌత్‌ప్లాజాలో మొక్కలు నాటే కార్యక్రమం ఉంటుంది.

10.30 నుంచి 12.30 గంటలవరకూ : మూడోసెషన్ ఒకే భవిష్యత్తు సదస్సు ఉంటుంది. భారత్ మండపంలోని లెవెల్‌టు హాలులోనే జరుగుతుంది.

ఆ తర్వాత న్యూఢిల్లీ లీడర్స్ డిక్లరేషన్ తీర్మానం ఆమోదిస్తారు.

# జి-20 కూటమిలో ఆఫ్రికా యూనియన్ చేరడం ఖాయం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 8:** భారత్ అధ్యక్షతన జరిగే జి20సమావేశాల్లో కూటమి విస్తరణ ఖరారయింది. ఢిల్లీ శివార్లలోని ఒక రిసార్టులో జి20 దేశాల షెర్పాల సమావేశంలోఆఫ్రికా యూనియన్‌కు సభ్యత్వం ఇచ్చేందుకు ఒక అంగీకారం కుదిరినట్లు తెలుస్తోంది. కాకపోతే ఆఫ్రికా యూనియన్‌చేరిక తర్వాత జి20 గ్రూపు పేరును జి21గా మారుస్తారాలేదా అన్నది తెలియరాలేదు. తాజాగా దీనిపై ప్రకటన వెలువడితే మాత్రం జీ20లో పేద దేశాలకు ప్రాతినిధ్యం ఇచ్చినట్లవుతుంది. భారత్ అధ్యక్షతన ఈ గ్రూపుపై చెరగని ముద్రవేసినట్లవుతుంది. జీ20 దేశాల అగ్రనేతలవ్యక్తిగతప్రతినిధులు మధ్యాహ్నం వరకూ చర్చలుజరిపారు. తర్వాత ఢిల్లీలోని ప్రధాన వేదికవద్దకు వెళ్లనున్నారు. అక్కడ కూడా ఢిల్లీ డిక్లరేషన్‌పై ఒ అవగాహనకు వచ్చేందుకు చర్చలుజరపనున్నారు.

ఇప్పటివరకూ సంయుక్తప్రకటన లేకుండా ఏ ఒక్క జి20 సదస్సు ముగిసిన సందర్భంలేదు. ఈ నేపథ్యంలో భారత అధికారులు సభ్యదేశాలమధ్య ఉన్న అభిప్రాయబేధాలను తొలగించేందుకు కృషిచేస్తున్నారు. ఆదివారం సాయంత్రం సదస్సు ముగిసేసమయానికి ఒక అవగాహనకు రావచ్చని భారత్ అంచనావేస్తోంది.

ముఖ్యంగా ఢిల్లీ డిక్లరేషన్‌కు సంబంధించిన రెండు పేరాల్లోని భౌగోళిక రాజకీయాంశాలపైనే చిక్కుముడులున్నాయి. ఈ పేరాల్లో ఒకటి గత ఏడాది జి20 బాలిసదస్సు డాక్యుమెంట్‌లో ఉంచారు. కానీ ఈసారి మాత్రంచైనా, రష్యాలు దీనిపై తీవ్ర అభ్యంతరం చెపుతున్నాయి. ఇక్కప్రధాన వివాదం మొత్తం పేరా ఆరుపైనే ఉంది.ఉక్రెయిన్‌పై రష్యా చేపట్టినయ ఉద్ధం ఖండిస్తూ ఐక్యరాజ్యసమితిలోప్రవేశపెట్టిన తీర్మానాన్ని ప్రస్తావించాలని ఒక వర్గం పట్టుబడుతుండగా మరో వర్గం దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఈ క్రమంలో 55 సభ్యులతోకూడిన ఆఫ్రికా కూటమి చేరికపైనే రష్యా, చైనా సహా అన్ని దేశాలు ఏకతాటిపైకి వచ్చాయి. ఎవరికి వారు ఇది తమ ఘనతేనని చెప్పుకునే ప్రయత్నాలుచేస్తున్నాయి. చైనా విదేశాంగ శాఖప్రతినిధి మావో నింగ్‌మాట్లాడుతూ ఆఫ్రికా యూనియన్ చేరికప్రతిపాదనకు తొలుత మద్దతు ఇచ్చింది తామేనని అన్నారు.




# తుక్కుగూడలో 17న విజయభేరి

## డిజిపిని కలిసి అనుమతి కోరిన కాంగ్రెస్

**హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** విజయభేరి సభను తుక్కుగూడలో విజయవంతం చేసే దిశగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కసరత్తు ప్రారంభించింది. బహిరంగసభకు భద్రత కల్పించడంతో పాటు పోలీసు అనుమతి కోసం డిజిపిని కాంగ్రెస్ నాయకులు కలిసి అభ్యర్థించింది. తెలంగాణ శాసనసభ ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ కాంగ్రెస్ పార్టీ రాజకీయ కార్యకలాపాలను ఉధృతం చేస్తున్నది. సెప్టెంబర్ 17న విజయభేరి బహిరంగసభ ను తుక్కుగూడలో నిర్వహించేందుకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి ప్రాథమికంగా నిర్ణయించింది. ఈనెల 16,17న హైదరాబాద్‌లో సిడబ్ల్యుసి సమావేశాలు హోటల్ తాజ్‌లో జరుగుతున్నాయి. ఈ సమావేశాలకు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే, సోనియా గాంధీ,రాహూల్‌గాంధీ,ప్రియాంక గాంధీ, ఇతర ప్రముఖ జాతీయ కాంగ్రెస్ నాయకులు రానున్నారు. అనంతరం బహిరంగసభను తుక్కుగూడలో నిర్వహించనున్నారు. కాంగ్రెస్ సిడబ్ల్యుసి సమావేశం, బహిరంగసభ వుండటంతో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, మాజీ పిసిసి అధ్యక్షుడు వి.హనుమంతరావు, వర్కింగ్ ప్రసిడెంట్ అంజన్‌కుమార్ యాదవ్, మాజీ కేంద్ర మంత్రి బలరామ్ నాయక్, సీనియర్ నాయకుడు మల్లురవి, వేంనరేందర్,హర్క వేణుగోపాల్,చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, రాములు నాయక్ రాజయ్య, మాజీ మంత్రి ప్రసాద్, అనిల్ యాదవ్‌లు డిజిపి ఆఫీసుకు వెళ్ళి లాంఛనంగా అనుమతిని కోరారు. ప్రత్యేక భద్రతా రక్షణలో వున్న నాయకులు అత్యధికులు వస్తుండటంతో వారి రక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని డిజిపి అంజన్‌కుమార్‌ను టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి కోరారు.

# 13,300 ఇళ్లు

≫ అడుగుల విస్తీర్ణంలో పక్కా ఇల్లు నిర్మాణం చేసి ఇచ్చే కార్యక్రమంలో దేశంలోని ఏ రాష్ట్రంలో లేదన్నారు. హైదరాబాద్ నగరంలో ఒక్కోక్క ఇల్లు రూ.50లక్షలు విలువ చేస్తుందని, దీన్ని పేదలకు అందిస్తున్నామన్నారు. హైదరాబాద్‌లో నిర్మాణం చేస్తున్న లక్ష డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం విలువ రూ.9,100కోట్లు అని వివరించారు. దీని మార్కెట్ విలువ రూ.50వేల కోట్లు అన్నారు. హైదరాబాద్‌నగరంలో పేద ప్రజలకు సుమారు రూ.50వేల కోట్ల రూపాయలకు పైగా విలువైన డబుల్ బెడ్ రూం ఇండ్లను ఉచితంగా అందిస్తున్న ప్రభుత్వం తమది అన్నారు. ఇంత పెద్ద కార్యక్రమాన్ని జిహెచ్ఎంసి అధికారులు కష్టపడి పూర్తిచేస్తున్నారని, వారికి అభినందనలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. లబ్దిదారులను ఎంపిక చేసే పూర్తి బాధ్యతను ప్రభుత్వం అధికారులకే అప్పగించిందని మంత్రి కెటిఆర్ తెలిపారు. దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులందరి వివరాలతో కంప్యూటర్ ఆధారిత డ్రా తీసి లబ్దిదారులను ఎంపిక చేస్తున్నట్లు చెప్పారు. లబ్దిదారులు ఎలాంటి ఆందోళన చెందాల్సి న అవసరం లేదన్నారు. అత్యంత పారదర్శకంగా అర్హులైన పేదలకు మాత్రమే డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అందిస్తున్నట్లు ప్రకటించారు. ఇటీవల మొదటి దశలో 11,700 ఇండ్లను ఎలాంటి ఇబ్బందులు లేకుండా పేదలకు అందించామని, ఎంపిక ప్రక్రియను అత్యంత పారదర్శకంగా మీడియా ముందు నిర్వహిస్తున్నామని, అవతకవలు జరిగితే పూర్తిస్థాయి బాధ్యత అధికారులదేనన్నారు. తప్పు చేసిన అధికారులను ప్రభుత్వ ఉద్యోగం నుంచి తీసి వేసే స్థాయిలో కఠిన చర్యలు ఉంటాయని మంత్రి హెచ్చరించారు. ఈనెల 21వ తేదిన రెండవ దశలో దాదాపు అంత్యంత పారదర్శకంగా అర్హులైన పేదలకు మాత్రమే అందిస్తున్నామన్నారు. డబుల్ బెడ్ రూం ఇండ్ల ఎంపిక ప్రక్రియలో ఎవరి ప్రమేయం లేదన్నారు. అర్హులైన లబ్దిదారుల ఎంపికలో ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు ప్రమేయం ఏ మాత్రం లేదన్నారు. ఎంపిక ప్రక్రియను అత్యంత పారదర్శకంగా మీడియా ముందు నిర్వహిస్తున్నామన్నారు. డుబల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణంలో అవతకవలు జరిగితే పూర్తిస్థాయి బాధ్యత అధికారులదే పునరుద్ఘాటించారు.

నగరంలో గృహాలక్ష్మి పథకం త్వరలో ప్రారంభం అవుతుందని, ఈ కార్యక్రమానికి మార్పులు చేర్పులుచేయాలని ముఖ్యమంత్రిని కోరగా, వారు సూచించిన మార్పులకు ముఖ్యమంత్రి సూచన ప్రాయంగా అంగీకరించారన్నారు. హైదరాబాద్ నగరంలో నోటరీ ప్రాపర్టీ అంశంలోనూ త్వరలో పూర్తిమార్గదర్శకాలు వస్తాయన్నారు. 58,59 జిఓల ద్వారా పెద్ద ఎత్తున ప్రజలకు ఉపశమనం కలిగిందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తరువాత డబుల్ బెడ్ రూం ఇంటి నిర్మాణం, పట్టాల క్రమబద్దీకరణ, నోటరీ ఆస్తుల అంశం వంటి కార్యక్రమాల ద్వారా కనీసం 15 నుంచి 20 వేల మందికి లబ్ది జరుగుతుందన్నారు.

# బలార్ష అడవిలో రెండు పులికూనలు మృతి

**హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** మహారాష్ట్రలోని బలార్ష అడవిలో గురువారం నాడు గస్తీలో వున్న అటవీ శాఖ సిబ్బందికి బాగా నీరసించిన ఒక పులి కూనతో పాటు సమీపంలోనే చనిపోయిన మరో రెండు పులి పిల్లలు కనిపించాయి. స్థానిక అటవీ శాఖ అధికారిణి శ్వేత తెలిపిన వివరాల ప్రకారం కడమనా ఉప క్షేత్రంలో గస్తీ తిరుగుతున్న ఉద్యోగులకు కదలలేని స్థితిలో వున్న ఐదు నెలల వయస్సున్న ఒక పులి పిల్ల కనిపించింది. దీనిని చంద్రాపూర్‌లోని తాడోబా అభయారణ్యాల వన్యజీవి ఉపచార కేంద్రానికి తరలించారు. దీనిని కాపాడేందుకు వెటర్నరీ వైద్యులు ప్రయత్నిస్తున్నారు. ఈ పులి కూన లభించిన ప్రాంతానికి కిలోమీటర్ దూరంలో రెండు పులి పిల్లల కళేబరాలు కనిపించాయి. వీటికి అటవీ శాఖ అధికారులు పంచనామ నిర్వహించారు. కళేబరాలను పరీక్షల కోసం తరలించామని, ఫలితాల వచ్చిన తరువాత వాటి మృతికి గల కారణాలు వెల్లడిస్తామని అటవీ శాఖ అధికారిణి శ్వేత తెలిపారు.



అటవీ శాఖ అధికారులకు చిక్కిన పులి కూన

### మహారాష్ట్రలో వరుసగా మరణిస్తున్న పులులు

ఇదిలావుండగా మహారాష్ట్రలో ఈ ఏడాది ఇప్పటి వరకు 29 పులులు మరణించినట్లు అటవీ శాఖ అధికారుల గణాంకాలు చెబుతున్నాయి. ఇందులో కొన్ని వేటగాళ్ల ఉచ్చులో పడి చనిపోతుండగా ఇంకొన్ని వృధాప్య కారణా లతో మరణిస్తున్నాయి. మరికొన్ని పరస్పరం జరిగిన పోట్లాటలో మృత్యువాత పడుతున్నాయి. ఇతర రాష్ట్రాల తో పోలిస్తే అత్యధిక పులులున్న రాష్ట్రాలలో ఒకటిగా పేరున్న మహారాష్ట్రలో వాటి మరణాలు కూడా ఎక్కువగా నే వున్నాయని, ఇది పర్యావరణ పరంగా ఆందోళన కలిగించే అంశమని జంతు ప్రేమికులు అంటున్నారు.

# ఫిజియోథెరపిస్ట్ పరీక్షల వెయిటేజీ, సర్వీస్ మార్కుల మెరిట్ లిస్టు విడుదల

## తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్

**హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వైద్య విధాన పరిషత్‌లోని ఫిజియోథెరపిస్ట్ నియామకాల కోసం మే 11న నిర్వహించిన పరీక్షలకు సంబంధించి క్వాలిఫికేషన్ వెయిటేజీ మరియు సర్వీస్ వెయిటేజీ మార్కులను అభ్యర్థులకు కలిపి మెరిట్ లిస్టును ప్రకటిం చినట్టు తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) తెలిపింది. ఇందుకు సంబంధించిన మెరిట్ లిస్టును కమిషన్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్టు ప్రకటించారు. అభ్యర్థులు తమకు ఉన్న అభ్యంతరాలను ఈ నెల 11 నుంచి 13 వరకు సాయంత్రం 5 గంటల వరకు నమోదు చేయాలని సూచించారు.

# ప్రభుత్వం అమలుచేస్తున్న ఇసుక పాలసీ దేశంలో బెస్ట్

## మంత్రి డా.మహేందర్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో అమలు పరుస్తున్న ఇసుక పాలసీ దేశంలోని బెస్ట్ అని, ఇతర రాష్ట్రాలు అనుసరించే విధంగా ఉన్నాయని మంత్రి డా.పట్నం మహేందర్‌రెడ్డి అన్నార. గనులు, భూగర్భ వనరుల శాఖపై ఉన్నతాధికారులతో సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, గనుల శాఖ డైరక్టర్ క్యాత్యాయని, టిఎస్ఎండిసి ఎండి మల్సూర్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో అమలులో ఉన్న మైనింగ్, క్వారీ లీజులు, రెవెన్యూ వసూలు, అంశాలతో పాటు ప్రభుత్వ నిర్దేశించిన లక్ష్యం ఎంత వరకు నెరవేరిందని తెలుసుకున్నారు. ప్రభుత్వం ఇటీవల తీసుకుని వచ్చిన ఖనిజ బ్లాక్‌ల వేలంలో భాగంగా వేలం వేయడానికి పొందిన పర్యావరణ అనుమతులతో పాటు స్థాపన, ఆపరేషన్ కోసం పొందిన అనుమతులపై ఆరా తీసి పనులు వేగవంతం చేయాలన్నారు. రాష్ట్రంలో 2014 సంవత్రం నుంచి ఇప్పటి వరకు సాధించిన విజయాలు ప్రగతికి తోడ్పాటుగా ఉంటాయన్నారు. గనుల శాఖలో దేశంలోనే అద్వితీయ ప్రగతి సాధించడం అభినందనీయమన్నారు.

# నేడు గాంధీభవన్‌లో భట్టి పాదయాత్ర పుస్తక ఆవిష్కరణ

**హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** తెలంగాణ శాసనసభ పక్షనేత భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర డైరీ పుస్తకావిష్కరణ శనివారం ఉదయం 9 గంటలకు గాంధీ భవన్‌లో ఏఐసిసి జనరల్ సెక్రటరీ మాణిక్ రావ్‌ఠాక్రే ఆవిష్కరిస్తారు. మాజీ మంత్రి ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, శ్రీరామ్‌భట్ల శరత్, ప్రెస్ అకాడమి మాజీ చైర్మన్ తిరుమలగిరి సురేందర్ ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.

# యూరియా కోసం రైతులకు తప్పని తిప్పలు

**హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబరు 8:** యూరియా కోసం రైతన్నలు ఉదయం నుంచే పీఏసీఎస్ కొత్తపల్లి సొసైటీ కార్యాలయం ముందు బారులు తీరుతూ ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల కురిసన వర్షాలతో ఒక్కసారిగా యూరియాకు డిమాండ్ పెరిగింది. మార్క్‌ఫెడ్ సంస్థ రైతులకు డిమాండ్‌కు అనుగుణంగా యూరియా సరఫరా చేయాలని అలా కాకుండా వ్యాగిన్లు సకాలంలో రాకపోవడం వల్ల అందజేయలేకపోతున్నట్లు తెలిసింది. శుక్రవారం పీఏసీఎస్ కొత్తపల్లి పరిధిలోని 356 మంది రైతులకు 1110 బస్తాలు అందించినట్లు సొసైటీ అధికారులు తెలిపారు.

### కాళోజీ జయంతి సందర్భంగా

# సిఎం తెలంగాణ భాషా దినోత్సవ శుభాకాంక్షలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 8:** పద్మ విభూషణ్,ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా.. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరావు తెలంగాణ భాషా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ భాషా సాహిత్యానికి కాళోజీ చేసిన సేవలను సిఎం కెసిఆర్ స్మరించుకున్నారు. తెలంగాణ భాషకు అస్తిత్వ స్పృహను పెంచడంలో కాళోజీది కీలక పాత్ర అని సిఎం అన్నారు. సామాజిక సమస్యలను అన్యాయాలను తట్టుకోలేక ప్రజల కోసం తన గొడవను కవిత్వం ద్వారా సున్నితంగా ఆవిష్కరించిన కాళోజీ స్పూర్తి, తెలంగాణ సాధనలో,ప్రగతిలో ఇమిడి ఉన్నదని సిఎం కెసిఆర్ తెలిపారు. తెలంగాణ భాషా సాహిత్య రంగాల్లో కృషి చేస్తున్న కవులు రచయితలను గుర్తించి వారికి కాళోజీ పేరున ప్రతి యేటా పురస్కారాలను అందిస్తూ ప్రభుత్వం గౌరవించుకుంటున్నదని సిఎం అన్నారు. ప్రతి ఏటా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించే కాళోజీ పురస్కారాన్ని ఈ సంవత్స రానికిగాను అందుకుంటున్న ప్రముఖ కవి జయరాజుకు సిఎం కెసిఆర్ మరోసారి అభినందనలు తెలిపారు.

# హోంగార్డుల వెతలకు ఫుల్‌స్టాప్ పడేదెన్నడు?

**హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలో హోంగార్డులకు మంచిరోజులు వచ్చాయన్న సర్కారు ప్రకటన ఆచరణలో భిన్నంగా కనిపిస్తోంది. హోంగార్డులపై సిఎం కెసిఆర్ ఔదార్యం చూపడంతో పాటు వేతనాలు పెంచి ఉదారంగా వరాలు ఇచ్చినా చాలా విషయాల్లో ఉన్నతాధికారులు ఇదంతా జాన్తానై...అంటూ వ్యవహరి స్తుండడంతో వేల సంఖ్యలో వున్న హోంగార్డులు ఏళ్ల తరబడి సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్నారు. వేతనాలు ఆలస్యంగా రావడం, పై అధికారుల వేధింపుల కారణంగా సిటీ పోలీసు విభాగంలో పనిచేస్తున్న రవీందర్ అనే హోంగార్డు ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకుని ఆత్మహత్యకు పాల్పడడం రాష్ట్ర వ్యాప్తంగా స ంచలనం రేపగా ఈ ఘటన హోంగార్డుల విభాగంలో నెలకొన్న అనేక ఇబ్బందులకు మరోసారి తెరపైకి తెచ్చింది.

**సిటీ హోంగార్డు రవీందర్ ఆత్మహత్యకు దారితీసిన కారణాలు అనేకం**

**సమస్యలను పరిష్కరించే నాథుడెవరు?**

దేవుడు వరమిచ్చినా పూజారి కనికరించడం లేదంటే ఇదే కాబోలు. ఓవైపు ప్రభుత్వం అన్ని విభాగాల ఉద్యోగులకు కోరిన వరాలతో పాటు కోరనివి కూడా ఇచ్చేస్తూ అందరిని ఆనందంలో ముంచెత్తుతుంటే పోలీసు శాఖలో మాత్రం మరో రకంగా కొనసాగుతుండడం విశేషం. పోలీసు శాఖకు అనుబంధంగా పనిచేస్తున్న 18 వేల పై చిలుకు హోంగార్డులు తమ సమస్యలపై చాలా కాలంగా పోరాడడంతో నాలుగేళ్ల క్రితం సిఎం కెసిఆర్ వీరిపై వరాల జల్లు కురిపించడం తెలిసిందే. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక పోలీసులకు సర్కారు అనేక వరాలు ప్రకటించినా హోంగార్డుల విషయంలో ఆలస్యమయ్యింది. దీనిపై హోంగార్డులు ఏడాది పాటు పోరాటం చేయడం గ మనార్హం. అప్పట్లో హోంగార్డులు ఏకంగా సచివాలయాన్ని ముట్టడించి కలకలం రేపారు. ఈ సందర్భంగా పోలీసులతో బాహాబాహీకి దిగడం మరింత సంచలనం రేపి ంది. తమ ఉద్యోగాలను క్రమబద్దీకరించాలని వారు కోరారు. పదేళ్ల సర్వీసు వున్న వారిని కానిస్టేబుళ్లుగా ప్రమోట్ చేయాలని, వేతనాలు భారీగా పెంచాలని, మహిళా హోంగార్డులకు మరిన్ని వసతులు ఇవ్వాలని వారు కోరారు. అయితే హోంగార్డుల పోరాటాన్ని సర్కారు కఠినంగా అణచివేయడంతో పాటు ఆందోళనలో పాల్గొన్న హో ంగార్డులో చాలా మందిపై వేటు వేసింది. క్రమశిక్షణ గల విభాగంలో వుంటూ ఇలా చేయడం ఏమిటనీ నిలదీసింది. దీని తరువాత హోంగార్డులు సర్కారుపై పోరును కొంత ఆపి చర్చల ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. ఇదే సమయంలో హోంగార్డులు ఆందోళన చేయవద్దని వారి సమస్యలను సానుకూలంగా పరిష్కరిస్తామని కార్మిక నా యకుడు కూడా అయిన అప్పటి హోం మంత్రి నాయిని నరసింహ రెడ్డి హామీ ఇచ్చారు. మొత్తం మీద హోంగార్డుల ఆందోళనలతో దిగివచ్చిన సర్కారు వారి సమస్యల పై సానుకూలంగా స్పందించి జీతభత్యాలతో పాటు అనేక వసతులను కల్పించేందుకు ముందుకు వచ్చింది. హోంగార్డుల వేతనాలను 12 వేల రూపాయల నుంచి 20 వేల రూపాయలకు పెంచడంతో పాటు ఏటా వెయ్యి రూపాయల ఇంక్రిమెంట్ ఇచ్చేందుకు అంగీకరించింది. ఇదే సమయంలో విధి నిర్వహణలో చనిపోయిన హోంగార్డు ల కుటుంబీకుల్లో ఒకరికి ఉద్యోగం ఇచ్చేందుకు కూడా సర్కారు అంగీకరించింది. హోంగార్డులందరికి కోరిన ప్రాంతంలో డబుల్ బెడ్ రూంల కేటాయింపు, మరిన్ని సం క్షేమ పథకాలను ప్రకటించింది. సర్కారు ఇలా హోంగార్డులపై ఔదార్యం చూపి వరాలు ప్రకటించగా క్షేత్ర స్థాయిలో మాత్రం దీనికి పూర్తిగా వ్యతిరేకంగా జరుగుతున్నా యి. ముఖ్యంగా విధి నిర్వహణలో వుంటూ చనిపోయిన హోంగార్డుల కుటుంబీకుల్లో ఒకరికి ఉద్యోగం రావాల్సి వుండగా ఇందులో చాలా మందికి ఉద్యోగాలు రావడం లేదని బాధితులు చెబుతున్నారు. ఇదే సమయంలో ఉన్నతాధికారుల వద్ద పనిచేస్తున్న హోంగార్డులకు వేధింపులు తప్పడం లేదు. ఇంట్లో వంట పనులు మొదలుకుని తోట పనులు, పెంట పనులు అన్నింటిని చేయాల్సి వస్తోందని హోంగార్డులు వాపోతున్నారు. ఈ విషయంలో ఏమైనా మాట్లాడితే బూతులు తిట్టడం, కొన్నిసార్లు చేయి చేసుకోవడం వంటి ఘటనలు జరుగుతున్నాయని వారంటున్నారు. ఇక ఇతర విభాగాలలో డిప్యూటేషన్‌పై వెళ్లిన వారు తిరిగి విధుల్లో చేరితే చాలామందిని వెయిటింగ్ లో వుంచడంపైనా విమర్శలు వున్నాయి. ఇక గతంలో అనేకానేక కారణాల వల్ల ఉద్యోగాల నుంచి సస్పెండ్ లేదా డిస్మిస్ అయిన వారు కోర్టులను, ట్రిబ్యునల్‌ను ఆశ్ర యించి తిరిగి ఉద్యో గాలు లభించేలా ఉత్తర్వులు తెచ్చినా వాటిని ఉన్నతాధికారులు అమలు చేయడం లేదని బాధితులు వాపోతున్నారు. గతంలో తమ ఉద్యోగాలు పోవడానికి తమ తప్పిదం ఏమీ లేకున్నా తప్పనిసరి కోర్టుట్టు, ట్రిబ్యునల్‌ను ఆశ్రయించామని, అయినా తమకు న్యాయం జరగడం లేదని పలువురు హోంగార్డులు వాపోయారు. ఉద్యోగాలు పోగొట్టుకుని హైకోర్టు, ట్రిబ్యునల్ నుంచి ఉద్యోగాలు పొందేలా ఆదేశాలు తెచ్చుకున్న పలువురు హోంగార్డులు, విధి నిర్వహణలో వుంటూ చనిపోయిన హోంగార్డుల కుటుంబీకులకు న్యాయం చేయాలని మంత్రులు, ఎం.ఎల్.ఎలు కొందరు ఉన్నతాధికారులకు లేఖలు రాసినా ఎలాంటి ప్రయోజనం కలగడం లేద ని అభియోగాలున్నాయి. మంత్రులు, ఎం.ఎల్.ఎలు సిఫార్సు చేసిన హోంగార్డులంతటా ఆర్థికంగా తీవ్ర ఇబ్బందుల్లో వున్న వారు కావడం గమనార్హం. ఈ విషయంలో మంత్రులు, ఎం.ఎల్.ఎలు సైతం ఉన్నతాధికారుల వ్యవహారంపై తీవ్ర అసంతృప్తితో వున్నారని సమాచారం. హోంగార్డుల ఉద్యోగాలను పర్మినెంట్ చేయడం కుదరని ప నే అయినా పరిష్కారానికి వీలుండే ఇతర సమస్యల విషయంలోనూ ఉన్నతాధికారులు ఇష్టానుసారం వ్యవహరిస్తుండడం గమనార్హం.

### ట్రైకమిషనరేట్ మినహా మిగతా చోట్ల వేతనాలు ప్రతీ నెల ఆలస్యమే

ఇదిలావుండగా హోంగార్డులకు సర్కారు ప్రస్తుతం 28 వేల రూపాయల వరకు వేతనం ఇస్తోంది. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఇది చాలా ఎక్కువే అయినా ఈ వేతనా లు హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్లను మినహాయించి రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలో ప్రతీనెల వేతనాలు అందడం లేదు. ట్రై కమిషనరేట్లలో మొద టి వారంలోనే వేతనాలు అందుతున్నా ఇతర చోట్ల రెండు లేదా మూడు నెలలకు ఒకసారి మాత్రమే వేతనాలు అందుతున్నాయని హోంగార్డులు అంటున్నారు. వేతనం ఆలస్యం అయిన విషయమై అడిగినందుకు హోంగార్డు రవీందర్‌ను షా..ఇనాయత్ గంజ్ ఏఎస్ఐతో పాటు హెడ్ కానిస్టేబుల్ తిట్టడంతో మనస్తాపం చెందిన రవీందర్ ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపగా హోంగార్డుల ఇబ్బందులు మరోసారి తెరపైకి వచ్చాయి. పై స్థాయిలో అంతా సవ్యంగానే వున్నా క్షేత్రస్థాయిలో అంతా అయోమయంగా గజిబిజిగా వుండడం విశేషం. రవీందర్ ఆత్మహత్య తరువాతైన హోంగార్డుల సమస్యలను సర్కారు పరిష్కరిస్తుందో...? లేదో...? చూడాలి.


# గణేశ నిమజ్జనం.. గతేడాది ఉత్తర్వులే కొనసాగుతాయి

## ప్లాస్టర్ విగ్రహాలను హుస్సేన్‌సాగర్‌లో నిమజ్జనం చేయొద్దు: హైకోర్టు స్పష్టీకరణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 8:** ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్(పీఓపీ)తో తయారు చేసిన వినాయక విగ్రహాలకు హుస్సే న్ సాగర్‌లో నిమజ్జనం చేయొద్దని గతేడాది తెలంగాణ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ ఏడాది వినాయక చవితి వేడుకల్లోనూ అవే ఉత్తర్వులు కొనసాగుతాయని హైకోర్టు స్పష్టం చేసింది. పీఓపీ విగ్రహాలను తాత్కాలికంగా ఏర్పాటు చేసిన కొలనుల్లోనే నిమజ్జనం చేయాలని గతేడాది ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులు ఇంకా అమల్లోనే ఉన్నాయని ధర్మాసనం పేర్కొంది.

పీఓపీతో తయారు చేసిన విగ్రహాలపై నిషేధం ఎత్తివేయాలని తయారీదారులు దాఖలు చేసిన పిటీషన్‌పై ఉన్నత న్యాయస్థానం శుక్రవారం విచారణ చేపట్టింది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి(పీసీబీ) నిబంధనలు కొట్టివేయాలని పిటీషన్‌లో కోరారు. మరోవైపు గతేడాది కోర్టు జారీ చేసిన ఆదేశాలను ఉల్లంఘించి హుస్సే న్‌సాగర్‌లో పీఓపీతో తయారు చేసిన వినాయక విగ్రహాలను నిమజ్జనం చేశారని న్యాయవాది వేణుమాధవ్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఆధారాలతో కోర్టు ధిక్కరణ పిటీషన్ వేస్తే తగిన చర్యలు తీసుకుంటామని ధర్మాసనం పేర్కొంది. పీఓపీ విగ్రహాల తయారీపై నిషేధం ఎత్తివేయాలన్న పిటీషన్‌పై విచారణ సెప్టెంబర్ 25కి వాయిదా వేసింది.

## 'గద్దర్-2' ఆల్‌టైమ్ రికార్డుకు దగ్గరలో..



బాలీవుడ్ సీనియర్ నటుడు సన్నీడియోల్, ఉత్కర్ష్ శర్మ, అమీషా పటేల్ ప్రధాన పాత్రల్లో నటించిన తాజా మాస్ యాక్షన్ డ్రామా 'గద్దర్-2'. అనిల్ శర్మ గ్రాండ్‌గా తెరకెక్కించిన ఈ చిత్రం ఇటీవల ఆడియెన్స్ ముందుకు వచ్చి పెద్ద సక్సెస్ ను అందుకుంది.. మిథూన్ సంగీతం అందించారు. ఈమూవీని జీస్టూడియోస్‌తో కలిసి అనిల్ శర్మ ప్రొడక్షన్స్, ఎంఎం మూవీస్‌తో కలిసి అనిల్ శర్మ స్వయంగా భారీ బడ్జెట్‌తో నిర్మించారు.. విషయం ఏంటంటే.. ఇప్పటికే ఈచిత్రం రూ.510 కోట్ల నెట్ కలెక్షన్స్‌ను రాబట్టింది.. మరో రూ.15 కోట్లు రాబడితే. ఈ మూవీ ఆల్‌టైం రికార్డు అందుకోనుందని మేకర్స్ పేర్కొన్నారు..

## 'రూల్స్ రంజన్' ట్రైలర్ రిలీజ్

టాలీవుడ్ యంగ్ టాలెం టెడ్ హీరో కిరణ్ అబ్బవరం హీరోగా యంగ్ బ్యూటీ నేహాశెట్టి హీరో యిన్‌గా నటించిన చిత్రం 'రూల్స్ రంజన్'..దర్శకుడు రథినం కృష్ణ తెరకెక్కించారు. మొదటి నుంచి మంచి బజ్ ఉన్న ఈచిత్రం నుంచి మేకర్స్ లేటెస్టుగా సినిమా ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. ఈ ట్రైలర్ పుల్ ఫన్ మోడ్‌లో ఉంది.. నటుడు వెన్నెల కిశోర్, కిరణ్ అబ్బవరం టైమింగ్‌లు సాలిడ్‌గా పేలా యి. కిరణ్ గత చిత్రాతో పోలిస్తే ఇది




కొంచెం సెటిల్డ్‌గా ఉన్నట్టు అన్పిస్తోంది. మాస్ ఎలిమెంట్స్ ను తగ్గించి కిరణ్ నుంచి ఫుల్ ఫన్‌తోఈసినిమాను మేకర్స్ ప్లాన్ చేసినట్టు ఈ ట్రైలర్ చూస్తే తెలుస్తోంది.. అలాగే హీరో యిన్ నేహాశెట్టి తన గ్లామ్‌తోపాటుగా కిరణ్ అబ్బవరంతో మంచి కెమిస్ట్రీ కూడ కనబర్చింది.. అమ్రీష్ ఇచ్చిన మ్యూజిక్ కూడ ఈసినిమాకు పర్ఫెక్ట్‌గా ఉందని తెలుస్తోంది.. ఇలా మొత్తానికి ఈ రూల్స్ రంజన్ ఈ సెప్టెంబర్ 28న ఫన్ ట్రీట్ ఇవ్వబోతోంది.. ఈచిత్రానికి స్టార్ లైట్ ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మాణం వహించింది. ప్రముఖ నిర్మాత ఏఎం రత్నం సమర్పణలో ఈచిత్రాన్ని విడుదల చేస్తున్నారు.

## సెన్సార్ పూర్తిచేసుకున్న 'మార్క్ ఆంటోనీ'


కోలీవుడ్ హీరోలు విశాల్, ఎస్‌జే సూర్య ప్రధాన పాత్రల్లో నటించిన తాజా చిత్రం 'మార్క్ అంటోనీ'.. అధిక్ రవిచంద్రన్ దర్శకత్వం వహించారు. ఈచిత్రం తమిళ, తెలుగు భాష ల్లో సెప్టెంబర్ 15న థియేటర్లలో విడుదలకు రెడీ అయ్యంఇ.. తాజా సమాచారం ప్రకారం ఈచిత్రం సెన్సార్ కార్యక్రమాలు పూర్తిచేసుకుని యుబైఎ సర్టిఫికెట్ అందుకుంది.. 150 నిముషాల రన్‌టైం కలిగియుందీ చిత్రం. ఎస్. వినోద్‌కుమార్ నిర్మిస్తున్న ఈసినిమాలో రీతూ



వర్మ హీరోయిన్‌గా నటిస్తోంది.. సునీల్, సెల్వారాఘవన్, రీతూ, అభినయ, కింగ్స్, ఎంజి మహేంద్రన్ తదితరులు కీలకపాత్రల్లో నటిస్తున్నారు.. మార్క్‌ఆంటోనీ చిత్రానికి జివి ప్రకాష్‌కుమార్ సంగీతం అందిస్తున్నారు ఈచిత్రం విడుదల కోసం ప్రేక్షకులు ఎంతగానో వెయిట్ చేస్తున్నారు.

## టీవీ ప్రీమియర్‌కు రెడీ

యంగ్ హీరో కిరణ్ అబ్బవరం కెరీర్‌లోతొలిసారిగా రవికిరణ్ రచన, దర్శకత్వంలో తెరకెక్కిన 'రాజావారు రాణిగారు' ప్రశంసలు అందుకుంది.. 2019లో ఈచిత్రం థియేటర్లలో విడుదలైంది. నాలుగేళ్ల తర్వాత ఈచిత్రం బుల్లితెరపైకి రాబోతోంది.. వరల్డ్



టెలివిజన్ ప్రీమియర్‌గా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. సెప్టెంబర్ 10న సాయంత్రం 6.30 గంటలకు ఈటీవిలో ప్రసారం కానుందని తెలిపారు. రహస్య గోరక్ హీరోయిన్‌గా నటించింది.. రాజ్‌కుమార్ కసిరెడ్డి, యజుర్వేద్ గుర్రం ఇతర కీలకపాత్రల్లో నటించారు.. ఎస్ఎల్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రూపొందిన ఈచిత్రానికి జైక్రిష్ సంగీతం అందించారు.




## రికార్డు: 'శ్రీమంతుడు' 200 ఎం వ్యూస్

సూపర్‌స్టార్ మహేష్‌బాబు హోల్సమ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'శ్రీమంతుడు'.. 8 ఏళ్ల క్రితం 2015లో విడుదలై భారీ బ్లాక్‌బస్టర్ విజయం అందుకుంది.. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై కొరటాల శివ దర్శకత్వం వహించారు.. బాక్సాఫీసు వద్ద నాన్-బాహుబలి హిట్‌గా నిలిచింది. శ్రీమంతుడు ఇపుడుమరో అరుదైన ఘనత సాధించింది.యూట్యూబ్‌లో 200 ఎం ప్లస్ వ్యూస్ సాధించిన తొలి తెలుగు చిత్రంగా రికార్డు నమోదు చేసింది. యూట్యూబ్‌లో హయ్యస్ట్ వ్యూస్‌తోపాటు అత్యధికంగా ఇష్టపడిన తెలుగు చిత్రంగా నిలిచింది. ఈచిత్రం గ్రామ దత్తత నేపథ్యంలో అలరించింది... తండ్రి జన్మించిన గ్రామాన్ని దత్తత తీసుకున్న అదర్శవంతమైన యువ కుడి కథ . ఈసినిమా గ్రామాల ప్రాముఖ్యత, మానవీయ విలువలకు దర్పణంగా నిలి చింది.. మైత్రీ మూవీ మేకర్స్‌కు తొలి ప్రొడక్షన్ వెంచర్‌గా గుర్తింపు తెచ్చుకున్న ఈచిత్రంలో శృతిహాసన్ హీరోయిన్‌గా నటించింది.. మైత్రీ మూవీ మేకర్స్ ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్న మంచి సిని మాలతో టాలీవుడ్‌లో ప్రముఖ నిర్మాణ సంస్థగా ఉంది. ఈచిత్రానికి దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందించారు . ఈచిత్రం పలు అవార్డులను దక్కించుకున్న సంగతి విదితమే.

## గ్లామర్ ట్రీట్!



అందాల భామ మౌనీరాయ్.. మొదట హిందీ సీరియల్స్‌తో తన కెరీర్‌ను స్టార్ట్ చేసి అందరికీ పరిచయం అయ్యింది. 'నాగిని' సీరియల్‌లో ఆమె అందానికి అందరూ ఒకింత ఫిదా అయ్యారు. ఈక్రేజ్‌తో ఆమె సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చింది.. రణవీర్, ఆలియాభట్ నటించిన 'బ్రహ్మాస్త్ర' మొదటి భాగంలో ఏకంగా విలన్‌గా మెప్పించింది.. అందమైన విలన్‌ను చూసి అభిమానులు దాసోహ మన్నారు. ఈ మూవీ తో ఉత్తరాది ప్రేక్షకులకు మాత్రమే దక్షిణాదిన కూడ అభిమానులను సంపాదించుకుంది. ఇదిలా ఉంటే, అమ్మడు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ అనే సంగతి తెలిసిందే.. ఎప్పటికపుడు సోషల్ మీడియాలో లేటెస్ట్ ఫొటోలను షేర్ చేస్తూ వస్తోంది... తాజాగా బ్లాక్ కలర్ డ్రెస్ లో తళుక్కున మెరిసింది. ఈ ఫొటోలు ఇపుడు వైరల్ అవుతున్నాయి.

## 'నేనే సరోజ' ఉరఫ్ కారంచాయ్

గర్ల్స్ సేవ్ గర్ల్స్ కాన్సెప్ట్ ఆధారంగా రచయిత డాక్టర్ సదానంద్ శారద ఎస్-3 క్రియేషన్స్ పతాకంపై శ్రీమాన్ గుమ్మడవెల్లి దర్శకత్వంలో నిర్మించిన చిత్రం నేనే సరోజ ఉరఫ్ కారం చాయ్.. శాన్వి మేఘన, కౌశిక్‌బాబు, జంటగా నటించారు. ఈచిత్రం టీజర్‌ను ఎమ్మెల్యే ముఠా



గోపాల్ లాంచ్ చేశారు.. కార్యక్రమంలో రచయిత, నిర్మాత డాక్టర్ సందానంద్ శారద, దర్శకుడు శ్రీమాన్ గుమ్మడవెల్లి, సంగీత దర్శకుడు రమేష్ ముక్కెర తదితరులు పాల్గొన్నారు. మేకర్స్ మాట్లాడుతూ, కుటుంబ సమేతంగా చూసే చిత్రమన్నారు.. శాన్వి మేఘన వీరోచిత పోరాటాలు ప్రత్యేకంగాఉంటాయన్నారు. సెన్సార్ పూర్తయిందని యు సర్టిఫికెట్ అందుకుందన్నారు.

## కోలీవుడ్ నటుడు, దర్శకుడు మారిముత్తు ఆకస్మిక మృతి



కోలీవుడ్ ప్రముఖ నటుడు, ప్రముఖ దర్శ కుడు జి.మారిముత్తు (57) ఆకస్మికంగా మృతి చెం దారు.. గుండెపోటుతో ఆయన మృతిచెందినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు.. దర్శకుడిగా, నటుడిగా కోలీవుడ్‌లో ముత్తు తన దైన ముద్ర వేసుకున్నారు. దాదాపు 100 చిత్రాల్లో నటించారు.. రీసెంట్‌గా సూపర్‌స్టార్ రజనీకాంత్ మూవీ 'జైలర్'లో ముత్తు కీలక పాత్రలో నటించారు.మారి ముత్తుకు సినిమాల్లో రావటానికి చాలా కష్టపడ్డారు.. ఆయనకు చిన్న తనం నుంచి సినిమాల్లో నటించాలనే కోరిక ఉండేది. ఇంట్లోవాళ్లు అంగీకరించక పోయినా చెప్పకుండా వచ్చి ఇండస్ట్రీలో స్థానాన్ని పదిలపర్చు కున్నారు. చిన్న చిన్న పాత్రలతో కెరీర్ స్టార్ట్‌చేశారు.. ఆ తర్వాత డైరెక్టర్‌గా కూడ రాణించారు. పలు సినిమాలకు దర్శకత్వం వహిం చారు. మణిరత్నం, వసంత్, ఎస్‌జే సూర్య వంటి దిగ్గజ దర్శకుల వద్ద పనిచేశారు.. 'కన్నుమ్ కన్నుమ్' సినిమాతో దర్శకుడిగా పరిచయం అయ్యారు. మారి ముత్తు మృతిపట్ల ఇండస్ట్రీలో విషాదం నెలకొంది.. పలువురు సినీ ప్రముఖులు సంతాపం తెలిపారు.

## 'స్కంద' సెన్సార్ కంప్లీట్

రామ్ పోతినేని తాజా యాక్షన్ ఎంటర్‌టైనర్ 'స్కంద'.. ఈచిత్రంపై అభిమానులతోపాటు ఆడియెన్స్‌లో మొదటి నుంచి భారీ అంచనాలు ఏర్పడ్డాయి.. బోయపాటి శ్రీను భారీస్థాయిలో తెరకెక్కిస్తున్న ఈచిత్రంలో శ్రీలీల హీరోయిన్‌గా నటించింది.. థమన్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన ప్రచార చిత్రాలు ఆడియెన్స్‌ను ఆకట్టుకుని మూవీపై హైప్ మరింత పెంచేశాయి. శ్రీనివాసా సిల్వర్‌స్క్రీన్ పతాకంపై శ్రీనివాస చిట్టూరి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నాయి... ఈచిత్రం



సెప్టెంబర్ 28న పలు భాషల ఆడియెన్స్ ముందుకు రానుంది.. తాజాగా స్కంద చిత్రం సెన్సార్ పూర్తిచేసుకుని యుబైఎ సర్టిఫికెట్ అందుకుంది.. తొలిసారిగా స్కంద మూవీతో పాన్‌ఇండియా స్థాయిలో రామ్ ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు.


**ట్రైలర్‌కు 50 మిలియన్ వ్యూస్:**

రామ్ నటించిన స్కంద మూవీకి సంబంధించిన ట్రైలర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది.. ట్రైలర్ ప్రస్తుతం యూట్యూబ్‌లో50 మిలియన్ వ్యూస్‌తో ట్రెండింగ్‌లో దూసుకుపోతోంది..

## క్రిష్‌చే 'ద్రోహి' ఫస్ట్‌లుక్ లాంచ్

సందీప్ కుమార్ బొడ్డపాటి, దీప్తి వర్మ జంటగా గుడ్ ఫెల్లోస్ మీడియా ప్రొడక్షన్స్, సఫైరస్ మీడియా, వెడ్‌నెస్‌డే ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం ద్రోహి. క్రైమ్ థ్రిల్లర్‌గా రూపొందుతోంది.. విజయ్ పెందుర్తి దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకాంత్‌రెడ్డి, విజయ్ పెందుర్తి, రాజశేఖర్.ఆర్ నిర్మాతలు.. ఈచిత్రాన్ని ఈనెలలోనే విడుదల చేయటానికి





సన్నాహాలు చేస్తున్నారు. ఈచిత్రం ఫస్ట్‌లుక్‌ను ప్రముఖ దర్శకుడు క్రిష్ జాగర్లమూడి విడుదల చేశారు. క్రిష్ మాట్లాడుతూ, సినిమాకు సంబం ధించిన లుక్స్, గ్లింప్స్ చూశానని, చాలా ప్రామిసింగ్‌గా ఉన్నాయన్నారు.. చక్కని తారాగణం ఈ రంగంలో నిలదొక్కుకోవాలని ఆశిస్తు న్నానని అన్నారు. దర్శక నిర్మాతలు మాట్లాడుతూ, ఇదే నెలలో సినిమాను విడుదల చేస్తామన్నారు.

## రామలక్ష్మణ్‌లచే ఆధ్యాత్మిక గురుసమ్మేళనం



బ్రహ్మర్షి పితామహ పత్రీజీ దివ్యస్ఫూర్తితో వసుధైక ఫౌండేషన్ వార్షికోత్సవం సందర్భంగా ధ్యానయోగం రామలక్ష్మణ్‌ల ఆధ్యా త్మిక గురుసమ్మేళనం వైభవంగా జరిగింది. ప్రముఖ ఆధ్యా త్మిక గురువులు సదానంద గిరి గురూజీ, ప్రభాకర్ గురూజీ, బోలేనాథ్ గురూజీ, లక్షణానంద గురూజీ, భిక్షమయ్య గురూజీ, సూర్య నారాయణ గురూజీ పాల్గొని దివ్య ప్రవచనం చేశారు.. చిత్ర పరిశ్రమకు చెందిన రచయిత,నటుడు, దర్శకుడు తనికెళ్ల భరణి, నటుడు రాజారవీంద్ర తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆధ్యాత్మిక గురువులు, ఆధ్యాత్మిక ప్రముఖుల రామ్‌లక్ష్మణ్‌లు ఘనం గా సత్కరించారు. పరిణితీ పత్రిజీ, విజయ్‌భాస్కర్‌రెడ్డి, మారం శివప్రసాద్, విక్రమాదిత్య, రాంబాబు, వసుధైక ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## 'కోటబొమ్మాళి పిఎస్' సాంగ్ రిలీజ్ డేట్

గీతా ఆర్ట్స్2 సంస్థ, జీఏ2 పిక్చర్స్ బ్యానర్ ద్వారా హిట్ సినిమాలు నిర్మించగా, కొన్ని అన్ని భాషల్లో సినిమాలను కూడ తెలుగులో రిలీజ్ చేసి సక్సెస్ అందుకున్నారు. తాజాగా మల యాళ సూపర్‌హిట్ మూవీ నాయా ట్టు కి రీమేక్‌గా కోట బొమ్మాళి పిఎస్ పేరుతో తెలుగులో విడుదల చేస్తున్నారు.. ఈసినిమాకు నిర్మాత లుగా బన్నీవాస్, విద్యా కొప్పినీడి వ్యవహరిస్తున్నారు... శ్రీకాంత్ మేక ప్రధాన పాత్రలో నటిస్తునాననరు. ఈసినిమాలో వరలక్ష్మిశరత్‌కుమార్ ప్రత్యేక పాత్రలో నటిసు_్తన్నారు. రాహుల్ విజయ్, శివాని రాజశేఖర్ కీలకపాత్రలు పోషిస్తున్నారు.. ఇప్ప టికే విడుదలైన మోషన్ పోస్టర్ ప్రేక్షకుల్లో ఆసక్తిని పెం చింది.. ఈచిత్రం నుంచి మాస్సీ శ్రీకా కుళం ఫోక్లోర్ ఫస్ట్ సింగిల్‌ను ఈనెల 11న విడుదల అవుతుందని ప్రకటించారు. ఇంట్రెస్టింగ్ పోస్టర్‌తో అప్‌డేట్ ఇచ్చారు.. తేజ మార్ని ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు.





# శనగపిండితో ఆరోగ్య ప్రయోజనాలు..

- శనగపిండిలో గ్లూటెన్ ఉండదు కాబట్టి చాలారకాల అలర్జీలను కలిగించదు.
- శనగల గ్లైసిమిక్ విలువ తక్కువ. కాబట్టి శనగపిండి వల్ల అంత త్వరగా బరువు పెరగదు. స్థూలకాయం కూడా త్వరగా రాదు.
- శనపిండిలో తక్కువ గ్లైసీమిక్ విలువ కారణంగా డయాబెటిస్ రోగులకు ఇందెంతో మంచిది. అందుకే డయాబేటిస్ ఉన్నవారు గోధుమ కంటే దీనితో చేసిన పరోటాలూ, రోటీలు తీసుకోవడం మేలు.
- శనగల్లో నీటిలో కరిగే పీచు ఉండటం వల్ల శనగపిండి వాడేవారి గుండె ఆరోగ్యం దీర్ఘకాలం పాటు బాగుంటుంది. శనగపిండి రక్తపోటును కూడా అదుపులో ఉంచుతుంది.
- . రక్తహీనతను నివారిస్తుంది. దెర్మటైటిస్ హెర్పిటోఫార్మిస్, కొన్ని రకాల ఆటోఇమ్యూన్‌వ్యాధులు, స్కీరోసిస్, ఆటిజమ్, ఏడిహెచ్‌డీ వంటి వాటిని నివారిస్తుంది.
- శనగపిండిలో గ్రోత్ హార్మోన్స్ ఎక్కువ. అందుకే ఎదిగే పిల్లలకు దీనితో తయారు చేసిన పదార్థాలు పెట్టడం మంచిది. ఇందులోని ఫాస్ఫరస్ వల్ల ఎదిగే పిల్లల ఎముకలు బాగా గట్టిపడతాయి.
- ఇందులో ఫోలేట్ ఎక్కువగా ఉండటం వల్ల కాబోయే తల్లులు, ప్రెగ్నెన్సీ ప్లాన్ చేసుకున్న మహిళలూ దీని వాడటం మేలు. ఇది ఎర్రరక్తకణాలనూ పెంపొందిస్తుంది.

**ఈ జాగ్రత్త పాటించాలి మరి...**
శనగపిండి కాస్త కడుపు ఉబ్బరం కలిగిస్తుంది. అందుకే మల్టీ గ్రెయిన్స్ ఆటాతో కలిపి తీసుకుంటే ఈ పొట్ట ఉబ్బరం వంటివి తగ్గుతాయి. శనపిండిలో ఉండే ఈ ఒక్క ప్రతికూల అంశం కారణంగా దానితో కలిగే అనేక ప్రయోజనాలను వదులుకోవడం సరికాదు. ❑

# చెత్తను బంగారంగా మార్చడమే..

**అసలు పేరు వాణీమూర్తి.. అభిమానులంతా 'వామ్ రాణీ' అని ఇష్టంగా పిలుచుకుంటారు. అంటే పురుగుల రాణీ అని అదేం పేరు అనుకుంటున్నారా? 60 ఏళ్ల వయసులో ఇన్‌స్టాగ్రామ్‌లో మూడులక్షల మంది అభి మానులని సంపాదించుకున్న ఈమె ప్రత్యే కత.. చెత్తను బంగారంగా మార్చడమే. మీరూ ఆ బంగారం గురించి తెలుసుకోవాలంటే వాణీమూర్తి చెబుతున్న 'చెత్త' పాఠాల గురించి చదివేయాల్సిందే?**



చారులోకి రెండు టొమాటోలు కావాలన్నా.. తాలింపులోకి గుప్పెడు కరివేపాకు అవసరమున్నా ఫ్రిజ్ తెరవడమో, రైతు బజారుకి పరుగు పెట్టడమో చేయరామె. చక్కగా మిద్దెపైకి వెళ్లి కావాల్సిన కాయగూరలు తెచ్చుకుని తాజాగా వండుకుంటారు. రసాయనాలు చల్లకుండా సేంద్రియ ఎరువులతో పెరిగిన మిద్దెపంట ఏమో. వంట ఘుమఘుమలు రెండిళ్ల అవతలికి రావాల్సిందే! అదేమంత గొప్ప.. మాకు మిద్దె పంటలున్నాయి అంటారా? నిజమే కానీ.. వాణీమూర్తి ఈ సేంద్రియ సంగతులని సామాజిక మాధ్యమాల ద్వారా దేశవ్యాప్తంగా యువతకి చేరుస్తున్నారు. అందుకే ఆమె ఇన్‌స్టా అభిమానుల్లో 70 శాతం మంది 30 ఏళ్లలోపు యువతే. అర్బన్ ఫార్మర్ కంపోస్టింగ్ గురు, ఛేంజ్‌మేకర్, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్‌గా తెలిసిన వాణీ మూర్తి బెంగళూరులో నివాసం ఉంటారు. మల్లేశ్వరంలోని ఆమె ఇల్లు మిద్దె పంటలకేకాదు. పురుగు, పుట్రా అన్నింటికీ ఆవాసమే. ఆ తోటకి రక్షణగా కంచెలుగానీ, నెట్‌గానీ ఉండవు. మాది ఉమ్మడి కుటుంబం ఆ బాధ్యతలతో క్షణం తీరిక లేకుండా సగం జీవితం గడిపేశా. నలభై ఏళ్ల తర్వాతే నాకు కాస్త తీరిక చిక్కింది. అప్పుడే ప్రముఖ గైనకాలజిస్ట్, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ నిపుణురాలు మీనాక్షీభరత్ పరిచయమయ్యారు. ఆమె ప్రభావం నాపై పడింది. ఆ స్ఫూర్తితో రసాయన, ప్లాస్టిక్ రహిత ప్రపంచంవైపు కొత్తగా అడుగులు వేయడం ప్రారంభించా. మా పెరట్లో పండే కూరగాయలు, పండ్లు తినడానికి..కోతులు, కాకులు, రకరకాల పక్షులూ వస్తుంటాయి. వాటిని నేను ఎదిరించను అదిలించను. అవి తింటే నాకే నష్టం లేదు. ఇక మొక్కలకి పట్టే పురుగులంటారా! మా పిల్లలు ఎలానూ పెద్దవాళ్లయ్యారు. ప్రస్తుతం ఈ పురుగులతోనే కాలం గడుపుతున్నా. మీరు కుక్కలూ, పిల్లుల్ని పెంచుకున్నట్టుగా నేను వాన పాముల్ని, పురుగుల్నీ పెంచుకుంటూ. అవే బంగారం లాంటి ఎరువుని ఇస్తాయి. అని నవ్వుతూ అంటారు వాణి. చెత్తతో సులభంగా ఎరువుని తయారు చేసుకునే నైపుణ్యాలకి, ర్యాప్ పాటలని జోడించి ఆసక్తికరమైన రీల్స్ ద్వారా వివరిస్తారు. ఇలా దేశవ్యాప్తంగా ఉన్న యువతకి తన సేంద్రియ పాఠాలని తేలిగ్గా చేరువ చెయ్యగలుగుతున్నారామె.


**అందుకే పురుగులు రాణి..** మన దేశంలో ప్రతి రోజూ 42 మిలియన్ టన్నుల చెత్త వృథా అవుతోంది. ఇందులో 90 శాతాన్ని ఎరువుగా మార్చుకోవచ్చు. ఆకలి చావుల్లేకుండా చేయగలిగే సంజీవని ఈ ఎరువు. వంటింటి వ్యర్థాలను డీకంపోజ్ చేయగలిగే నైపుణ్యాలు తెలిసి ఉంటే ఇంట్లోనే బంగారంలాంటి ఎరువుని తయారుచేసుకోవచ్చు. అంటారు వాణి. వానపాముల సాయంతో చేసే వర్మీ కంపోస్ట్. జపనీస్ పద్ధతిలో చేసే బొకాషీ, ఎరోబిక్ కంపోస్ట్ విధానాలని వీడియోల ద్వారా నేర్పిస్తున్నారు. సాలిడ్ వేస్ట్‌మేనేజ్‌మెంట్ రౌండ్ టేబుల్ సంస్థని స్థాపించి పద్నాలుగేళ్లుగా వర్క్‌షాపులు నిర్వహిస్తూ వేలమందికి కంపోస్టింగ్ విధానాలపై అవగాహన తీసుకొచ్చారు. ఓసారి మాకు దగ్గర్లోని మావల్లిపుర ల్యాండ్ ఫిల్లింగ్‌ని చేశా. పెద్ద కొండల ఉంది కనీసం మా ఇంటి చెత్తనయినా వేరుచేసి ఎరువుగా మార్చాలి. ఆ కంతలో మా ఇంటి చెత్త చేరకూడదు. అనుకున్నా. అలా ప్రారంభమైంది కంపోస్టింగ్‌పై ఆసక్తి తర్వాత.. స్నేహితులతో కలిసి 'ఉయ్ కేర్ ఫర్ మల్లేశ్వరం' ప్రారంభమైది కంపోస్టింగ్‌పై ఆసక్తి తర్వాత.. స్నేహితులతో కలిసి 'ఉయ్ కేర్ ఫర్ మల్లేశ్వరం' ప్రారంభించి అందరి ఇళ్లలో కంపోస్టింగ్‌ని ప్రోత్సహించా. అలా నాకు తోడుగా వందలమంది ఈ బాటపట్టారు. తర్వాత బెంగళూరు, హైదరాబాద్ వంటి నగరాల్లోనూ సత్యాగ్రహ పేరుతోఏ కంపోస్టింగ్‌న ప్రోత్సహిస్తున్నాం. ప్లాస్టిక్ రహిత పెళ్లిళ్లు, వేడుకల్లో స్టీల్ పళ్లాలు. గ్లాసులని వాడటం కూడా అజెండాలో లక్ష్యాలే' అనే వాణి టెడెక్స్ స్పీకర్‌గానూ లక్షలమందిని ప్రభావితం చేస్తున్నారు. ఈ కృషికే డిస్నీ హాట్‌స్టాటర్, నేషనల్ జియోగ్రఫిక్ ఛానెళుల.. వన్ ఫర్ ఛేంజ్ పేరుతో ఆమె పై ఆసక్తి కరమైన లఘు చిత్రాన్ని నిర్మంచాయి. ❑


# బ్లవుజులకి మయూర సొగసులు..




శ్రావణమాస వస్త్రాలు, పండుగలు , వేడుకల్లో ఆడపడుచుల పట్టుచీరల సందడి మొదలయి పోతుంది. అలాగని చీర అందంగా ఉంటే సరిపోదు వాటిపైకి ధరించే బ్లవుజులూ అంతే ఆకర్షణీయంగా ఉండానలుకుంటోంది ఈతరం. వీరిని మెప్పించేందుకే సిల్కు దారాలతో సింగారించుకున్న నెమళ్ల రవికలపై అందంగా అమరిపోతున్నాయి. ఈ బ్లవుజుల్ని శుభకార్యాల వేళ ధరిస్తే మగువ మయూరంలా మెరిసిపోవడం ఖాయం. మీరూ ఓ సారి చూసి ప్రయత్నించండి..





**చెలి చిట్కా**
గదిలో తేమ, పెయింగ్ వాసనలు పోవాలంటే అరగంట పాటు కొవ్వొత్తిని వెలిగించాలి. ❑

## ఆరోగ్య భాగ్యం

# పిల్లల్లో చర్మ వ్యాధులు-3



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి

**బాక్టీరియల్ ఇన్ఫెక్షన్స్ వల్ల వచ్చే చర్మ వ్యాధులు :**

**స్కార్‌లెట్ ఫీవర్:** గ్రూప్ ఎ స్ట్రెప్టోకాకస్ ఇన్ఫెక్షన్ వల్ల స్ట్రెప్‌త్రోట్, స్కార్‌లెట్ ఫీవర్ 2-8 సంవత్సరాల పిల్లల్లో వస్తుంది. జ్వరం, గొంతునొప్పి, తలనొప్పి వచ్చి ఛాతీ, మెడపై ఎర్రటి రాష్ వచ్చి శరీరమంతటా వ్యాప్తిస్తుంది. రాష్ గరుకుగాసాండ్ పేపర్‌లాగా ఉంటుంది. ఇది సన్ బర్న్ లాగా ఉండే అంటువ్యాధి.

**ఇంపెటెగో:** గ్రూప్ ఎ స్ట్రెప్టో, స్టఫలోకాకస్ వల్ల అపరిశుభ్రత వల్ల 2-5 పిల్లల్లో కన్పించే అంటువ్యాధి, రాష్, నీటి పొక్కులు వచ్చి పక్కులు కడతాయి. ముక్కు నోరు, గడ్డం పై వచ్చే ఇంపెటెగో వల్ల ఇరిటేషన్ ఉంటుంది.

**ఫంగల్ ఇన్ఫెక్షన్స్ వల్ల వచ్చే చర్మవ్యాధులు:**

**తామర :** ఎర్రటి, గుండ్రటి పాచెస్ గరుకుగా ఉండే అంచులతో శరీరంపై ఎక్కడైనా రావచ్చు. ఇవి దురద, నొప్పిగా ఉండి కొద్దిగా ఉబ్బివాపుతో 4-10 సంవత్సరాల పిల్లల్లో కన్పించే అంటువ్యాధి.

**టీనియా ఇన్ఫెక్షన్ :** కాండిడయాసిస్ వల్ల తల, కాళ్ళు గోళ్ళు, గజ్జలపై 6-15 సంవత్సరాల పిల్లల్లో కన్పించే అంటువ్యాధి.

**గజ్జి:** చిన్న ఎర్రటిగుల్లలు గుంపులుగా చర్మం ముడతలున్న వ్రేళ్ళు కాళ్ళ సంధులు, అరికాళ్ళు, చేతులపై మెట్స్ వల్ల వచ్చే అంటువ్యాధి దురదకి గోక్కోవడం వల్ల శరీర మంతటా వ్యాపించి ఒకరి నుంచి మరొకరి వ్యాపిస్తుంది. ఇది స్కూల్స్, హాస్టల్స్, జనసమర్ధ్యమేళ, మురికి ప్రాంతాల్లోని పిల్లల్లో ఎక్కువగా కన్పిస్తుంది.

**టితింగ్ రాష్:** పండ్లు వచ్చేటప్పుడు చిగుళ్ళ ఇరిటేషన్ వల్ల పిల్లలు ఛాతీపై వచ్చి చర్మంపై చిన్న చిన్న ఎర్రటి పొక్కులు వచ్చి పోతుంటాయి.

**కెరటోసిస్ :** 2 సెం.మిలో వుండే పింక్ లేదా గోధుమ వర్ణం పాచెస్ చేతులు, ముఖం, మెడ, తలపై వచ్చి పొట్టు లేచి పక్కులు కడతాయి.

**దద్దులు:** దీన్నే అర్టికేరియా, హైవ్స్ అంటారు. వైరల్, ఫంగల్ పారిసైటిక్ ఇన్ఫెక్షన్స్ వల్ల ఎలర్జీ ఆహారం, మందులు, కెమికల్స్ చల్లని వాతావరణం, స్ట్రెస్ వంటి రియాక్షన్ వల్ల దురదలు ఎర్రగా, చిన్నగా గుండ్రంగా దద్దుర్లుంటాయి. తాకినా నొప్పి ఉంటాయి కొందరిలో మైల్డ్‌గా ఉంటే మరికొందరిలో ఎక్కువగా కొద్ది రోజులు, వారాలుంటాయి.

**బొబ్బలు :** 1 సెం.మి. సైజులో ఒకటి లేదా గుంపులుగా నీటి ద్రవంతో నిండిన బొబ్బలు శరీరంపై ఎక్కడైనా రావచ్చు. సెకండరీ ఇన్ఫెక్షన్ వల్ల బొబ్బలు చీము పడతాయి. నీటిని పగులకొట్టరాదు. ఇవి వాటంతట అవే అణిగి పోయి పొట్టులేచి లేదా పక్కులు కట్టి రాలిపోతుంటాయి.

**పులిపిర్లు :** రోగనిరోధక శక్తి ఉన్న పిల్లల్లో హెచ్‌పివి వైరస్ వల్ల చేతులు వ్రేళ్లు, ముఖ్యం, పాదాలు, మెకాళ్ళు,జననేంద్రియాలు వంటి శరీరంలోని అనేక ప్రాంతాల్లో వస్తాయి.ఇవిచూడడానికి ఎబ్బెట్టగా ఉంటాయి. కొన్ని పులిపిర్లు నొప్పిని, కల్గిస్తాయి. బర్త్ మార్క్స్ లేదా పుట్టు మచ్చలు

**ఎర్రటి బర్త్ మార్క్స్:** రక్త కేశ నాళికలతో చేరి ఒకటి లేదా అంత కన్నాఎక్కువగా ఉండవచ్చు.

**స్ట్రాబెర్రీ హీమంజి యోమా :** ఎర్రటి స్పాంజీ ముక్కల వంటి రక్త గడ్డలుగా ముఖం, తలపై చర్మం, వీపు, ఛాతీపై ఉంటాయి. కొన్ని ఎర్రగా, చిన్నగా గట్టిగా ఉంటాయి. కొన్నిసార్లు వాటంతట అవే తగ్గిపోతాయి.

**కావర్నస్ హీమోంజి యోమా :** మెత్తగా చర్మంలోపలి డార్క్ కలకిలో ఉండి వాటంతట అవే తగ్గిపోతాయి. ఇవి రక్తంతో కూడి ఉంటాయి.

**పోర్ట్ వైన్ స్టయిన్స్ :** వ్యాకోచించిన రక్త కేశ నాళికలున్న ఎర్రటి పింక్ కలర్‌లో ముఖంపై రకరకాల ఆకృతుల్లో ఉంటాయి. చికిత్స తీసుకోకపోతే పర్మనెంట్‌గా, దట్టంగా, డార్క్ కలర్‌లోకి మారుతాయి.

**సాల్మన్ పాచెస్ :** వీటినే సోర్క్ బైట్స్, ఎంజెల్స్ అని అంటారు. ఇవి చిన్న రక్తనాళాలతో నుదురు, కనురెప్పలు, పై పెదవులు, కనుబొమ్మలు, మెడ వెనుక వస్తాయి.



**పిగ్మెంటేషన్ మచ్చలు మంగోలియన్ స్పాట్స్ :** నీలి వర్ణంలో మచ్చలు చంటి పిల్లల పిరుదులు, వీపు క్రింది భాగంలో, కొన్ని సార్లు ఛాతీ, చేతుల్లో ఉండి దానంతట అదే తగ్గిపోతుంది.

**పిగ్మెంటెడ్ నీవె :** వీటినే మోల్స్ అంటారు. బ్రెన్ లేదా బ్లాక్ కలర్‌లో చర్మంపై ఒకటి లేదా గుంపులుగా అనేకం ఉండవచ్చు. ❑

## ఆధ్యాత్మికం

# హే కృష్ణా ముకుందా



శ్రీకృష్ణుడు సాక్షాత్తు శ్రీ మన్నారాయణుడు. దుష్టులను శిక్షించడానికి ఆయా కాలాలలో అతనుఎత్తిన అవతారాలలో శ్రీకృష్ణావతారం ఒకటి. శ్రీకృష్ణుడు జగానికి ఆద్యుడు. భారత దేశంలోనే కాక చాలా దేశాలలో కూడా శ్రీకృష్ణ మందారాలు ఉన్నాయి. శ్రీకృష్ణుని కొలిస్తే ఓ ఆనిర్వచనియమైన ఆనందం కలుగుతుంది. సకల కళా వల్లభుడు శ్రీకృష్ణుడు. 1966లో అమెరికా దేశంలో ఇస్కాన్ మందిరాన్ని శ్రీ ప్రభు పాద దాస్ గారు స్థాపించారు. నేడు ప్రపంచ వ్యాప్తంగా 108 ఇస్కాన్ దేవాలయాలు ఉన్నాయి. ఇస్కాన్ అనగా, ఇంటర్నేషనల్ సొసైటీ ఫర్ కృష్ణా కాన్షియస్ నెస్ అని అర్థం శ్రీకృష్ణుని గురించి చెప్పాలంటే ఒక ఉద్ గ్రంధమే అవుతుంది. చాలామంది వేలాది మంది భార్యలు ఉన్నారు అని చెబుతారు. వేలాది మంది అతన్ని కోరి వచ్చినవారే కాని శ్రీకృష్ణుడు ఎవరిని మోహించలేదు. చర పట్టు లేదు మోసగించ లేదు. స్వాతహాగా అతన్ని ఆరాధించి భార్యలు అయిన వారు ఉన్నారు. రుక్మిణి ఆ విధంగానే భార్య అయింది. రుక్మిణి హృదయంలో ఎప్పుడు శ్రీ కృష్ణుడు ఉండేవాడు. ఆమె చాలా ఆరాధనగా శ్రీకృష్ణుని ప్రేమించింది. అతని భార్యగా కావాలి అనుకుంది. అలా ఇష్ట సఖిలలో ఒకరిగా రుక్మిణి స్థానం పదిలం. పసి తనంలో శ్రీకృష్ణుని లీలలు ఇన్నీ, అన్నీ కావు. చూడముచ్చటగా ఉండటం, అందమైన వచ్చస్సు, చెరగని చిరు నవ్వు శ్రీ కృష్ణుని సొంతం. బుడి, బుడి అడుగులు వేస్తూ రేపల్లె అంతా కలియ తిరిగే వాడు. కృష్ణుని అల్లరి అంతా, ఇంతా కాదు. వెన్న దొంగ అని అందరూ పిలిచే వారు. అందుకే ఉట్టి పై వెన్న కుండ ఉంచే వారు. కృష్ణుడు తెలివిగా తన పరివారంతో వెళ్ళి, వారి వీపుపై ఎక్కి వెన్న ఉట్టి అందుకుని తనివితీరా తల ఆడిస్తూ తాను అరగించి తన మిత్రులకు ఇచ్చే వాడు. అలా ప్రతి ఇంటిలో వెన్న లేకుండా పాయింది. వెన్న పోవడం చూసి అమ్మలక్కలు లబో దిబో అనేవారు. వాళ్లందరిని శ్రీ కృష్ణుడు నవ్వుతూ వెన్నలాంటి లాభలే వచ్చి పడ్డాయట. అలా రేపల్లెలో అందరి వాడైనాడు గోపాలుడు. కురు పాండవులకు ఇద్దరికీ కావాల్సిన వ్యక్తి శ్రీ కృష్ణుడు అడుగు పెట్టిన ప్రతి ఇంటికి వెన్నలాంటి లాభలే వచ్చి పడ్డాయట. అలా రేపల్లెలో అందరి వాడైనాడు గోపాలుడు. కురు పాండవులకు ఇద్దరికీ కావాల్సిన వ్యక్తి శ్రీకృష్ణుడు. కృష్ణునికి అర్జునుడంటే ఇష్టం. ఆయన సోదరుడు బాలరాముడికి దుర్యోధనుడు అంటే మహా ఇష్టం. అలా అన్న దమ్ములు ఇద్దరు చెరో పక్షం ఉండవలసి వచ్చింది. పాండవులకు అసొంతం శ్రీకృష్ణుడు అండగా ఉన్నాడు. కృష్ణుడి అండనే లేకపోతే పాండవులు ఏపాటి వారో అందరికీ తెలుసు. అయినా పాండవులు శ్రీకృష్ణుని ఎన్నడూ తులనాడ లేదు. పైగా ఆయన అంటే మంచి భక్తి, విధేయత ఉంది. వాళ్ళు కృష్ణుని ఆరాధించారు. ధర్మజుడు రాజసూయాగం చేసినప్పుడు అగ్రాధిపత్యం ఎవరికీ ఇవ్వాలి అని ఆలోచనలలో ఉండగా మీ అందరికీ ఆప్తుడు. మాకు ఇష్టమైన వాడు శ్రీకృష్ణునికే ఎస్ అధిపత్యం అని అందరూ చెప్పారు. ఇది కౌరవులకు ఇష్టం లేదు. పైకి ఏమీ అనకుండా గుంబనంగా ఉన్నారు. అందరి మాట గౌరవించి పాండవులు శ్రీ కృష్ణునికి అధిపత్యం ఇస్తున్న తరుణంలో, అదే సమయంలో శిశుపాలుడు శ్రీకృష్ణుని తులనాడటం, కృష్ణుడు ఆనాడు తన అత్తకు ఇచ్చిన మాట నెరవేర్చడం, శిశుపాలుని వధించటం అంతా కృష్ణలీలే. హే ముకుందా అని పిలువగానే కరుణించే ప్రదాత శ్రీకృష్ణుడు.

- కనుమ ఎల్లారెడ్డి.

# జలుబుకు చెక్ చెప్పేద్దాం..

వర్షాకాలం కదా.. చిరుజల్లులూ, జడివానలూ కురుస్తూనే ఉంటాయి. గొడుగులూ రెయిన్‌కోట్‌లూ సంచి లోంచి తీసేలోపే కాస్తయినా తడుస్తుంటాం. ఆ మాత్రానికే తమకేదో పిలుపు అందినట్టుగా జలుబూ జ్వరం వచ్చిపడతాయి. ఎంత విసుగ్గా, అసహనంగా ఉంటుందో కదూ! అందుకే పడిశం పది రోగాల పెట్టు అన్నారు. ఇక సైనసైటిస్ గనుక ఉంటే చెప్పాల్సిందే ముంది? కాస్త చల్లటి గాలి సోకినాముక్కు మూసుకుపోయి నానా యాతనగా ఉంటుంది. ఈ సమస్య నుంచి ఉపశవనం కోసం భుజంగాసనాన్ని ప్రయత్నించండి.



**ఎలా చేయాలంటే..** భుజంగమంటే పాము, పాములా శరీర ముందు భాగాన్ని పైకి లేపడమే భుజంగాసనం. బోర్లా పడుకుని రెండు అరచేతులూ ఉదరభాగానికి పక్కన అనించి ఉంచాలి. రెండు కాళ్లనూ దగ్గరగా పెట్టుకోవాలి. కదిలించకూడదు. మెల్లగా శ్వాస తీసుకుంటూ తలను పైకి లేపాలి. ఒకేసారి కాకుండా కొద్దికొద్దిగా వెనక్కి వంగాలి. కొన్ని క్షణాలు ఆగి మెల్లగా శ్వాస వదులుతూ నుదుటి భాగాన్ని కిందికి పెట్టాలి. భుజాలను, తలను ఎంత వరకూ లేపగలి గితే అంతవరకే పైకి లేపి వీలైనంత వెనక్కి వంగేందుకు ప్రయత్నించాలి. ఈ స్థితిలో 5 నుంచి 10 క్షణాల వరకూ ఉండి, శ్వాస వదులుతూ ముందుకు రావాలి. ఇలా 3 నుంచి 6 సార్లు జాగ్రత్తగా చేయాలి.

**ఇవీ లాభాలు..**
- ఊపిరితిత్తులు బలపడ తాయి. ఉబ్బసం, సైన సైటిస్ సమస్యతో బాధపడుతున్న వారికి ఉపశమనం కలుగుతుంది.
- శరీరం సరళంగా వంగుతుంది. భుజాలు, నడుము, వెన్నెముక, పొత్తికడుపు భాగాలు ఉత్తేజితమవు తాయి. అధిక కొవ్వు తగ్గుతుంది.
- రక్త సరఫరా సవ్యంగా ఉంటుంది. జీర్ణప్రక్రియ మెరుగవుతుంది. నెలసరి సమస్యలు, మానసిక ఒత్తిడి నుంచి బయటపడొచ్చు. ❑

# నువ్వుల బొబ్బట్లు



**కావలసినవి :** తెల్లనువ్వులు : 2 కప్పులు, బెల్లం తురుము : 2 కప్పులు, యాలకులపొడి : ఒకటిన్నర టీస్పూన్లు, జాజిపువ్వు పొడి : పావుటీస్పూను, మైదా పిండి : ఒకటిన్నర కప్పులు, నూను లేదా నెయ్యి: వేయించడానికి సరిపడా, ఉప్పు: చిటికెడు.

**తయారుచేసే విధానం :** మైదాపిండిలో ఉప్పు, కొద్ది నెయ్యి వేసి కలపాలి. తరవాత తగినన్ని నీళ్లపోసి, పూరీపిండిలా కలిపి తడిబట్ట కప్పి ఉంచాలి. బాణలిలో నువ్వులు వేసి బంగారు వర్ణంలోకి వచ్చేవరకూ వేయించాలి. చల్లారిన తరవాత బెల్లం తురుము వేసి రెండూ కలిపి మిక్సీలో వేసి మెత్తగా చేయాలి. లేదా రోట్లో దంచినా మంచిదే. తరవాత యాల కులపొడి, జాజిపువ్వు పొడి కూడా కలిపి ఉంచాలి. మైదా పిండిని చిన్న ఉండలగా చేసుకోవాలి. ఒక ఉండని పూరీ లా వత్తి అందులో నువ్వుల మిశ్రమం పెట్టి బొబ్బట్లు మాదిరిగా వత్తాలి. ఇలాగే అన్నీ చేసు కుని నూనె లేదా నెయ్యి వేస్తూ పెనంమీద కాల్చి తీయాలి. ❑



## వన్డే వరల్డ్ కప్‌కు ఐసిసి అంపైర్ల ఎంపిక

**న్యూఢిల్లీ:** భారత్ ఆతిథ్యంలో వచ్చేనెల ఐదునుంచి జరిగే వన్డేప్రపంచకప్‌కోసం అంపైర్లను కూడా ఐసిసి ప్రకటించింది. ఈసారి 16మందిఅంపైర్లను ప్రకటించింది. నలుగురు మ్యాచ్ రిఫరీలుగా ఉంటారు. ఐసిసి అంపైర్స్ఎమిరేట్స్ ఎలైట్‌ప్యానెల్‌లో మొత్తం 12 మందితోపాటు ఐసిసి ఎమర్జింగ్ అంపైర్‌ప్యాన్‌లోని నలుగురుసభ్యులను ప్రపంచకప్‌కు అంపైర్లుగా తీసుకుంది. ఈ 16 మందిలో భారత్‌నుంచి నితిన్ మీనన్ ఒక్కరే చోటుసంపాదించారు. భారత మాజీ క్రికెటర్ జవగళ్ శ్రీనాథ్‌తో జెఫ్‌క్రోవ్, ఆండీ పైక్రాఫ్ట్, రిచీరిచర్డ్సన్,మ్యాచ్‌రిఫరీలుగా ఉంటారు. ఇంగ్లండ్ న్యూజిలాండ్ జట్లమధ్యజరిగే ప్రపంచకప్ ఆరంభపోరులో నితిన్‌మీనన్, కుమారధర్మసేన ఆన్‌ఫీల్డ్ అంపైర్లుగాను, పాల్ విల్సన్ థర్డ్ అంపైర్‌గాను, నాలుగో అంపైర్‌గా సైకత్, జవగళ్‌శ్రీనాథ్‌లు మ్యాచ్ రిఫరీగా వ్యవహరిస్తారు.

# ఛాంపియన్స్ ట్రోఫీ మేమే నిర్వహిస్తాం!

## జైషాకు పాక్ మాజీ ఆల్‌రౌండర్ కౌంటర్



**న్యూఢిల్లీ:** ఆసియా కప్‌ను హైబ్రిడ్‌విధానంలో పాకిస్థాన్, శ్రీలంక దేశాల్లో నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే.భద్రత కారణాలపై పాక్‌లో మ్యాచ్‌లు ఆడబోమని బిసిసిఐ స్పష్టంచేసింది. యుఎఇలోకొన్ని మ్యాచ్‌లు నిర్వహించాలని భావించినా చివరకు పాకిస్థాన్‌లో నాలుగుమ్యాచ్‌లు, మిగిలిన 9 మ్యాచ్‌లు శ్రీలంకలో ఆడాలన్న షెడ్యూలు ఖరారయింది. భారీ వర్షాలు శ్రీలంకలో కురుస్తుండటంతో మ్యాచ్‌లకు అంతరాయం కలుగుతోంది. సూపర్‌ఫోర్ మ్యాచ్‌లతోపాటు ఫైనల్‌మ్యాచ్‌కు వర్షం ముప్పు ఉన్నట్లు తెలుస్తోంది. దీనితో బిసిసిఐ తీరువల్లనే ఈపరిస్థితి అంటూ విమర్శలు వచ్చాయి. దీనిపై బిసిసిఐ కార్యదర్శి ఎసిసి అధ్యక్షుడు జైషా స్పందించారు. యుఎఇలోని వేడి వాతావరణంలో వన్డే మ్యాచ్‌లు ఆడేందుకు జట్లు నిరాకరించడంతోనే ఆసియాకప్‌కోసం శ్రీలంకను ఎంపికచేసినట్లు చెప్పారు. పాక్‌లో ఆర్థికసంక్షోభం, భద్రతను దృష్టిలో ఉంచుకుని మీడియాప్రసార హక్కులుపొందిన వాణిజ్య హక్కుదారులు టోర్నీ మొత్తం పాకిస్థాన్‌లో నిర్వహించేందుకు వెనుకాడారని అన్నారు. జైషా ఇచ్చిన వివరణపై పాక్ మాజీ ఆల్‌రౌండర్ షాహిద్ ఆఫ్రిది స్పందించాడు.

పాక్‌లో పర్యాటక ఆటగాళ్లభద్రతపై ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరంలేదన్నాడు. గత ఆరేళ్లలో ఏజట్టు ఎప్పుడు పర్యటించిందన్న వివరాలు పోస్టుచేస్తూ 2025 ఛాంపియన్స్ ట్రోఫీకి ఆతిథ్యం ఇవ్వడానికి పాకిస్థాన్ సిద్ధంగా ఉందని, ఈవిషయంలో జైషాకు బిసిసిఐకి ఎలాంటి అనుమానాలు అవసరం లేదని ట్వీట్‌చేసాడు. షెడ్యూలుప్రకారం 2025 ఐసిసి ఛాంపియన్స్‌ట్రోఫీకి పాకిస్థాన్ ఆతిథ్యం ఇవ్వాల్సి ఉంది. ఇక ఆసియాకప్ సూపర్‌ఫోర్‌మ్యాచ్‌లోభాగంగా పదిన భారత్ పాక్ మధ్య మ్యాచ్‌జరగనుంది. మ్యాచ్‌కు వర్షంముప్పు పొంచి ఉండటంతో మరుసటిరోజును కూడా రిజర్వ్‌డేగా ప్రకటించారు.



# సచిన్‌కు గోల్డెన్ టికెట్

**న్యూఢిల్లీ:** భారత్ వేదికగా వచ్చేనెల ఐదునుంచి ప్రారంభం అవుతున్న వన్డే వరల్డ్‌కప్ మ్యాచ్‌లు వీక్షించేందుకు టికెట్లు కొనుగోళ్లు అంటేనే భారీ డిమాండ్ ఏర్పడింది. అయితే వన్డే వరల్డ్‌కప్‌ను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బిసిసిఐ పరంగా కొంతమంది ప్రముఖులకు గోల్డెన్ టికెట్లు జారీచేస్తోంది. బిగ్‌బీ అమితాబ్‌బచ్చన్‌కు గోల్డెన్ టికెట్ అందించిన బిసిసిఐ ఇపుడు క్రికెట్ దిగ్గజం, దేవుడుగా భావించే సచిన్ టెండూల్కర్‌కు కూడా గోల్డెన్ టికెట్ అందించింది. బిసిసిఐ చీఫ్ సెక్రటరీ జైషా సచిన్‌కు ఈ టికెట్‌ను అందచేసారు. ఈటికెట్లు పొందినవారికి విఐపి యాక్సెస్‌తో మ్యాచ్‌లు చూసే వెసులుబాటు ఉంది. సుమారు 20 ఏళ్లపాటు భారత్ తరపున క్రికెట్ ఆడిన సచిన్‌ను బిసిసిఐ గోల్డెన్ టికెట్‌తో సత్కరించింది. గోల్డెన్ టికెట్స్ ఫర్ ఇండియా ఐకాన్స్ ప్రోగ్రామంలో భాగంగా బిసిసిఐ గౌరవ కార్యదర్శి చైషా భారత రత్న సచిన్ టెండూల్కర్‌కు గోల్డెన్ టికెట్ అందించినట్లు బిసిసిఐ ట్వీట్‌చేసింది. దేశంలోని పది స్టేడియంలలో జరిగే వన్డే వరల్డ్‌కప్ టోర్నీకి సర్వం సిద్ధంచేసారు. 46 రోజులపాటుజరిగే 48 మ్యాచ్‌లు ఇపుడు క్రికెట్‌ఫ్యాన్స్‌కు కీలకం అయ్యాయి.

# ఐపిఎల్‌లోకి మళ్లీ మిచెల్‌స్టార్క్ రీఎంట్రీ!



**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియా స్టార్‌పేసర్ మిచెల్ స్టార్క్ ఎట్టకేలకు తన నిర్ణయం మార్చుకున్నాడు. కొన్ని సీజన్లు ఉద్దేశ్యపూర్వకంగానే ఐపిఎల్‌కు దూరంగా ఉన్న ఈ ఎడమచేతి పేసర్ తన నిర్ణయం మార్చుకుని ఐపిఎల్ 2024లో పాల్గొంటానని వెల్లడించాడు. ఇందుకోసం ఈ ఏడాది చివరిలోనిర్వహించే వేలంలో పాల్గొంటానని స్టార్క్ స్వయంగా వెల్లడించాడు. ఐపిఎల్‌లో అత్యధిక ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న జట్లలో ఒకటిగా ఉన్న ఆర్సీబీ తరపున 2014, 2015 సీజన్లలో ఆడిన స్టార్క్ రెండుసీజన్లలోను 276 మ్యాచ్‌లు ఆడాడు. 34 వికెట్లుతీసాడు. గాయం కారణంగా ఐపిఎల్ 2016 సీజన్ ఆడలేదు. అంతర్జాతీయ షెడ్యూలు వలత్ల 2017లో ఐపిఎల్ ఆడకూడదని స్టార్క్ నిర్ణయించుకున్నాడు. 2018లో వేలంలోకి రాగా కెకెఆర్ ఆతడిని సొంతంచేసకుంది. గాయం కారణంగా ఆసీజన్‌కు స్టార్క్ దూరం అయ్యాడు. అప్పటినుంచి మళ్లీ వేలానికి రాలేదు. జాతీయ జట్టే ముఖ్యమని అందుకే ఐపిఎల్ ఆడటంలేదని చెప్పాడు. స్వదేశంలో జరిగిన బిగ్‌బాష్‌లీగ్‌సహా ఇతర ఏటి20లీగ్‌లలోకూడా ఆడలేదు. కేవలం ఆస్ట్రేలియా జట్టుకే పరిమితం అయిన స్టార్క్ ఈసారి ఐపిఎల్‌కు వస్తానని చెప్పాడు. 2024 జూన్‌లో అమెరికా, వెస్టిండీస్ సంయుక్త ఆధ్వర్యంలో టి20ప్రపంచకప్ ప్రారంభం అవుతోంది. అందుకు సన్నాహకంగా ఐపిఎల్ 2024ను వాడాలని స్టార్క్ చెప్పాడు. ఎనిమిదేళ్ల తర్వాత ఐపిఎల్‌లోకి అందుకోసమే మళ్లీ రీ ఎంట్రీ ఇస్తున్నాడు.





# క్రిస్‌గేల్ రికార్డుపై రోహిత్ ఫోకస్

**న్యూఢిల్లీ:** వెస్టిండీస్ దిగ్గజం క్రిస్‌గేల్ రికార్డు తాను బద్దలుకొడితే బావుంటుందని టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ అన్నాడు. ఇలాంటి విషయాలపై తాను ఎక్కువ ఆలోచించనని అన్నాడు. 2007లో అంతర్జాతీయ క్రికెట్‌లో అడుగుపెట్టిన ఈముంబయి బ్యాటర్ ఒకప్పుడు జట్టులో చోటుకోసం ఎదురు చూసేవాడు. మాజీ కెప్టెన్ ధోనీచొరవతో ఓపెనర్‌గా ప్రమోట్ అయిన రోహిత్ హిట్‌మ్యాన్‌గా మారిపోయాడు. అద్భుత ఆటతీరుతో అంచలంచెలుగా ఎదిగి ఏకంగా టీమిండియా కెప్టెన్ అయ్యాడు. వన్డేల్లో ఎవరికీ సాధ్యంకాని రీతిలో మూడు డబుల్ సెంచరీలు బాది చరిత్రసృష్టించాడు. సిక్సర్లపరంగా కూడా టీమిండియా బ్యాటర్లందరికంటే ముందున్నాడు. టెస్టు, వన్డే, టి20 ఫార్మాట్లలో వరుసగా 77,280,182 సిక్స్‌లుబాదాడు. ఇపుడు అంతర్జాతీయ రికార్డుపై కన్నేసాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక సిక్సర్లుబాదిన బ్యాటర్‌గా విండీస్ క్రికెటర్ క్రిస్‌గేల్ తన పేరిట ప్రపంచరికార్డురాసుకున్నాడు. 483 మ్యాచ్‌లలో యూనివర్సల్ బాస్ ఏకంగా 553 సవిక్స్‌లుబాదాడు. కాగా క్రిస్‌గేల్ రికార్డును అధిగమించేందుకు రోహిత్‌కేవలం 15సిక్స్‌ల దూరంలోఉన్నాడు. రోహిత్ తన తాజా ఇంటర్వ్యూలో ఇది సాధ్యమైతే అరుదైన రికార్డుగా మిగిలిపోతుంది. అయినా క్రిస్‌గేల్ రికార్డును బద్దలు కొడతానని అస్సలు అనుకోలేదు. ఇలాంటి వాటి గురించి ఆలోచించడమే ఫన్నీగా ఉంటుందని అన్నాడు. ఇప్పటివరకూ చూస్తే 539 సిక్సర్లతో రెండోస్థానంలోనే రోహిత్ కొనసాగుతున్నాడు.



# ట్రంప్‌తో కలిసి ధోనీ గోల్ఫ్

**న్యూయార్క్:** అమెరికా పర్యటనలో యుఎస్ ఓపెన్ టోర్నీని సన్నిహితులతోకలిసి ప్రత్యక్షంగా పాల్గొని వీక్షించిన మాజీ కెప్టెన్ ఎంఎస్‌ధోనీ తాజాగా అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ ఆహ్వానంతో ఆయన గోల్ఫ్‌క్లబ్‌లోట్రంప్‌తో కలిసి గోల్స్ ఆడారు. ట్రంప్‌కు సొంతంగా ఉన్న నేషనల్ గోల్ఫ్‌క్లబ్ బెడ్మినిస్టర్‌లో ఇరువురూ గోల్ఫ్‌లో పాల్గొన్నారు. ధోనీ ట్రప్ గోల్ఫ్ ఆడుతున్న విడియోను వాణిజ్యవేత్త సంఘ్వీ ఇన్‌స్టాగ్రామ్‌స్టోరీగా పోస్టుచేసారు. దుబాయ్‌లో వ్యాపారాలుచేస్తున్న సంఘ్వీకూడా ధోనీ, ట్రంప్‌తో కలిసి ఫోటోదిగారు. ధోనీతో కలిసి బోలెడన్ని ఫోటోలు దిగిన సంఘ్వీ వాటిని ఇన్‌స్టాలో అప్‌లోడ్‌చేసారు. ట్రంప్‌ను కలవడానికిముందు రోజు ధోనీయ ఉఎస్ ఓపెన్‌మ్యాచ్ చూసారు. అమెరికా ఓపెన్ టెన్నిస్‌లో కార్లోస్ అల్కరాజ్, అలెగ్జాండర్ జ్వెరేవ్‌మధ్యజరిగిన క్వార్టర్‌ఫైనల్స్‌మ్యాచ్ ఆసాంతం ధోనీ వీక్షించాడు. ధోనీ అమెరికాలో ఉన్న సమాచారం తెలిసిన మాజీ అధ్యక్షుడు ట్రంప్ ధోనీని ఆహ్వానించారు. ఈమేరకు ట్రంప్ గోల్ఫ్ కోర్టులోనే ఇరువురు కలిసి కొంతసేపు ఆడారు.

# నగదు నిల్వల నిష్పత్తి దశలవారీ తొలగింపు: ఆర్‌బిఐ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 8:** పెరుగుతున్న నగదు నిల్వల నిష్పత్తిని దశలవారీగా నిలిపివేస్తున్నట్లు ఆర్‌బిఐ ప్రకటించింది. వచ్చే ఒక నెలలో పెరుగుతున్న నగదు నిల్వల నిష్పత్తి దశలవారీగా తగ్గించనున్నట్లు పేర్కొంది. 'సమీక్షలో, ఐ-సిఆర్‌ఆర్‌ని దశలవారీగా నిలిపివేయాలని నిర్ణయించబడింది' అని ఆర్‌బిఐ ఒక ప్రకటనలో తెలిపింది. సమీక్ష తర్వాత పెరుగుతున్న నగదు నిల్వల నిష్పత్తిని దశలవారీగా ఉపసంహాకరించుకోవాలని నిర్ణయించినట్లు ఆర్‌బిఐ వివరించింది. రూ.2వేల నోటు ఉపసంహారణ ప్రకటన తర్వాత, బ్యాంకుల వద్దనగదు పెరిగింది. దీనిని తగ్గించేందుకు ఆగస్టు 10, 2023న ద్రవ్య విధానాన్ని ప్రకటిస్తూ, ఆర్‌బిఐ గవర్నర్ బ్యాంకులు 10 శాతం పెరిగిన నగదు నిల్వల నిష్పత్తిని కొనసాగించాలని నిబంధన పెట్టారు. ప్రస్తుత, అభివృద్ధి చెందుతున్న లిక్విడిటీ పరిస్థితుల అంచనా ఆధారంగా, ఐ-సిఆర్‌ఆర్ కింద జప్తు చేయబడిన మొత్తాలను దశలవారీగా విడుదల చేయాలని నిర్ణయించారు. తద్వారా సిస్టమ్ లిక్విడిటీ ఆకస్మిక మార్పులకు గురికాకుండా ఉంటాయని చెప్పింది. ఆర్‌బిఐ సెప్టెంబరు 9న నిర్వహించే ఐ-సిఆర్‌ఆర్ కొనసాగిస్తారు. దీన్నీ అక్టోబరు 7న విడుదల చేయనున్నట్లు సెంట్రల్ బ్యాంకు తెలిపింది. ఇంక్రిమెంటల్ క్యాష్ రిజర్వ్ రేషియో కింద డిపాజిట్ చేసిన మొత్తాన్ని దశలవారీగా విడుదల చేస్తామని ఆర్‌బిఐ తెలిపింది. ఆగస్టు 10, 2023న జరిగిన ఆర్‌బిఐ ద్రవ్య విధాన సమావేశంలో, బ్యాంకులకు 10శాతం పెరుగుతున్న నగదు నిల్వల నిష్పత్తిని పక్కన పెట్టాలని ఆర్‌బిఐఆదేశించింది. అయితే ఇప్పుడు పండుగల సీజన్ కావడంతో నగదుకు డిమాండ్ పెరుగుతోంది. అటువంటి పరిస్థితిలో బ్యాంకులు దానిని వెనక్కి తీసుకోవాలని నిరంతరం అభ్యర్థిస్తున్నాయి. పండుగ సీజన్‌లో బ్యాంకులు గరిష్టంగా రుణాలు ఇవ్వడానికి వీలుగా, పెరుగుతున్న నగదు నిల్వల నిష్పత్తి నిర్ణయాన్ని ఉపసంహారించుకోవాలని ఆర్‌బిఐ నిర్ణయించింది.



## తప్పనిసరి హాల్‌మార్కింగ్ మరింత విస్తరణ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 8:** బంగారు నగలకు హాల్‌మార్కింగ్ తప్పనిసరి చేస్తూ తీసుకున్న నిర్ణయాన్ని మరిన్ని జిల్లాలకు కేంద్రం వర్తింప చేసింది. మూడో దశలో భాగంగా 16 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల పరిధిలోని 55 జిల్లాల్లో కొత్తగా అమల్లోకి తీసుకొచ్చింది. ఎపి నుంచి 5, తెలంగాణలో 4 జిల్లాలు తాజాగా ఈ జాబితాలో చేరాయి. బంగారం స్వచ్ఛతను సూచించే హాల్‌మార్కింగ్‌ను 2021 జూన్ 16 వరకు స్వచ్ఛందంగా అమలు చేయాలని సూచించింది. ఆ తర్వాత నుంచి దశలవారీగా అమలు చేస్తూ వస్తోంది. మూడో దశతో దేశవ్యాప్తంగా 343 జిల్లాల్లో తప్పనిసరి నిబంధన అమల్లోకి వచ్చినట్లయింది. ఈ మేరకు కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ నోటిఫికేషన్ జారీచేసింది. 2021 జూన్ 23న తొలుత 256 జిల్లాల్లో బంగారు ఆభరణాలకు హాల్‌మార్కింగ్ తప్పనిసరి నిబంధనను కేంద్రం తీసుకొచ్చింది. 2022 ఏప్రిల్ 4 నుంచి రెండో ఫేజ్‌లో భాగంగా 32 జిల్లాలను, తాజాగా 55 జిల్లాల్లో హాల్ మార్కింగ్‌ను తప్పనిసరి చేశారు. హాల్‌మార్కింగ్‌కు నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తున్న బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ఈ నిబంధనను సమర్థంగా అమలు చేస్తోం దని, రోజుకు సగటున 4 లక్షల బంగారు ఆభరణాలకు హాల్‌మార్కింగ్ జరుగుతోందని కేంద్రం తెలిపింది. రిజిస్టర్డ్ జ్యుయెల్లర్స్ సంఖ్యతో పాటు పరీక్ష, హాల్ మార్కింగ్ కేంద్రాల సంఖ్య కూడా పెరిగిందని పేర్కొంది. బిఐఎస్ కేర్ యాప్ ద్వారా వినియోగదారులు ఆభరణాల స్వచ్ఛతను ఆభరణంపై ఉండే హెచ్‌యుఐడి ఎంటర్ చేసి తనఖీ చేసుకోవచ్చని తెలిపింది. బిఐఎస్ కేర్ యాప్ డౌన్‌లోడ్స్ కూడా 2021-22లో 2.3 లక్షలుగా ఉండగా, ప్రస్తుతం ఆర్థిక సంవత్సరానికి 12.4 లక్షలకు చేరినట్లు వెల్లడించింది.



## భారీగా పెరిగిన చమురు ధరలు


**ముంబై, సెప్టెంబరు 8:** గత కొంత కాలంగా తగ్గుతూ వస్తున్న చమురు ధర ప్రస్తుతం భారీగా పెరుగుతోంది. గత సెషన్‌లో ఒక శాతానికిపైగా పెరిగి 10 నెలల గరిష్టస్థాయికి చేరుకుంది. ఫ్రంట్-మంత్ బ్రెంట్ ఫ్యూచర్స్ ఆరు నెలల్లో ధరల కంటే బ్యారెల్ 4.13 డాలర్ల వద్ద తొమ్మిది నెలల గరిష్టస్థాయికి చేరుకుంది. సౌదీ అరేబియా, రష్యా తమ చమురు ఉత్పత్తిని సంవత్సరం చివరి వరకు పొడిగించాయి. బ్రెంట్ ముడి చమురు ధర వారంలోనే సుమారు 6.5 శాతం వరకు పెరిగింది. రష్యా కొద్ది నెలలుగా ఎగుమతుల్లో స్వచ్ఛంద కోత విధిస్తోంది. ఒపెక్ ప్లస్ తాజా నిర్ణయంతో మంగళవారం తొలిసారిగా బ్యారెల్ ముడి చమురు ధర 90 డాలర్ల ఎగువకు చేరింది. మార్కెట్ పరిస్థితులను బట్టి కోతలను పెంచడం లేదా ఉత్పత్తిని పెంచడం కోసం సౌదీ అరేబియా, రష్యా రెండు దేశాలు తమ నిర్ణయాలు నెలవారీగా సమీక్షించుకుంటున్నాయి. సౌదీ అరేబియా, రష్యా సంయుక్తంగా 1.3 ఎంబిపిఎస్ స్వచ్ఛంద కోతను విధిస్తున్నాయి. రష్యా భారత్‌కు ఎగుమతి చేసే ముడి చమురుపై రాయితీ ఇవ్వడం కూడా తగ్గిస్తోంది. ప్రస్తుత మార్కెట్ ధర బ్యారెల్ చమురుకు 86డాలర్లుగా డబ్ల్యూటిఐ క్రూడాయిల్ అక్టోబరులో 84.50డాలర్లు, రెసిస్టెన్స్ 88-90 డాలర్ల వద్ద ఉంటుందని బిఎన్‌పి పరిబాస్ ఇమ్రాన్ చెప్పారు. చమురు ధర పెరగడంతో చమురును ఎక్కువగా దిగుమతి చేసుకుంటున్న దేశాలకు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంది. ముఖ్యంగా భారత్‌లో పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగే అవకాశం ఉంది.




# వాణిజ్యం

## ఆపిల్‌కు రెండు రోజుల్లో రూ.16 లక్షల కోట్లు ఆవిరి!

**వాషింగ్టన్, సెప్టెంబరు 8:** అమెరికా టెక్ దిగ్గజం ఆపిల్‌కు చైనా సెగ గట్టిగానే తాకింది. ఈ సంస్థ షేర్లు కేవలం రెండు రోజుల్లో 200 బిలియన్ డాలర్లు అంటే రూ.16.63 లక్షల కోట్లు మేరకు విలువ కోల్పోయాయి. ఇది కంపెనీ మొత్తం విలువలో సుమారు ఆరు శాతానికి సమానం. ఆపిల్‌కు ఉన్న అతిపెద్ద మార్కెట్లలో చైనా కూడా ఒకటి. ఆ సంస్థ మొత్తం ఆదాయంలో 18శాతం ఇక్కడి నుంచే వస్తుంది. దీంతోపాటు ఆపిల్ ఫోన్ల ఉత్పత్తి సంస్థ ఫాక్స్‌కాన్‌కు చైనాలో అతిపెద్ద తయారీ యూనిట్ ఉంది. వాల్‌స్ట్రీట్‌లో అతిపెద్ద మార్కెట్ విలువ ఉన్న కంపెనీల్లో ఆపిల్ కూడా ఒకటి. దీని మార్కెట్ విలువ 2.8 లక్షల కోట్ల డాలర్లు. ఇటీవల చైనాలో ప్రభుత్వ ఉద్యోగులు ఎవరూ ఆఫీసు పనులకు ఆపిల్ ఐఫోన్లు సహా ఇతర ఏ విదేశీ బ్రాండ్ ఫోన్లూ వాడొద్దని సూచించినట్లు వాల్‌స్ట్రీట్ జర్నల్ బాంబు పేల్చింది. ఇక ప్రభుత్వ ఆధీనంలోని కంపెనీల ఉద్యోగులు కూడా ఆపిల్ ఫోన్లను తీసుకురాకూడదని ఆదేశించే అవకాశం ఉందంటూ ఆ మర్నాడే బ్లూమ్‌బెర్గ్ వెల్లడించింది. సెప్టెంబరు 12న ఐఫోన్-15 విడుదలకు ముందు వచ్చిన ఈ కథనాలు ఆపిల్ పెట్టుబడిదారుల్లో భయాల్ని రేకెత్తించాయి. చైనా మాత్రం ఈ కథనాలపై ఎటువంటి వ్యాఖ్యలు చేయలేదు.



బీజింగ్-వాషింగ్టన్ మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితిలో తాజా కథనాలు ఆజ్యం పోశాయి. ఈ యేడాది అమెరికా తన మిత్రదేశాలైన జపాన్, నెదర్లాండ్స్‌తో కలిసి చైనాకు చిప్ టెక్నాలజీ ఎగుమతులను నియంత్రించింది. దీనికి ప్రతిగా చైనా నుంచి పశ్చిమ దేశాల సెమీకండక్టర్ పరిశ్రమకు సరఫరా అయ్యే రెండు కీలక పదార్థాల ఎగుమతులను చైనా నిలువరించింది. దీంతోపాటు దేశీయ చిప్ పరిశ్రమను బలోపేతం చేయడానికి ఏకంగా 40 బిలియన్ డాలర్లను బీజింగ్ కేటాయించింది. అంతేకాకుండా ఇటీవల చైనాకు చెందిన హువావే సంస్థ అత్యాధునిక మేట్ 60 ప్రో ఫోన్‌ను ఆవిష్కరించింది. దీనిలో చైనాకు చెందిన ఎస్ఎంఐసి తయారు చేసిన 5జి కిరిన్ 9000ఎస్ ప్రాససర్‌ను వాడింది.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, సెప్టెంబరు 8:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం కూడా లాభాల్లోనే ముగిసాయి. దాదాపు ఈ వారం మొత్తం సూచీలు సానుకూలంగానే కదలాడాయి. అంతర్జాతీయ మార్కెట్లలో ప్రతికూల సంకేతాలు ఉన్నప్పటికీ, మన సూచీలురాణించడం విశేషం. రూపాయి పతనం, ముడి చమురు ధరలు కలవర పెడుతున్నా సూచీలు మాత్రం లాభాల్లోనే కొనసాగాయి. చివరికి సెన్సెక్స్ 333.35 పాయింట్లు పెరిగి 66,598.91 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 92.90 పాయింట్లు పెరిగి 19,819.95 పాయింట్ల వద్ద స్థిరపడింది. మార్కెట్లు ముగిసే సమయానికి డాలరుతో మారకంలో రూపాయి రూ.82.97 వద్ద నిలిచింది. ఎన్‌టిపిసి, టాటా మోటార్స్, ఎల్అండ్‌టి, బజాజ్ ఫిన్‌సర్వ్, భారతీఎయిర్‌టెల్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, రిలయన్స్ ఇండస్ట్రీస్, టైటాన్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఐసిఐసిఐబ్యాంకు, హెచ్‌సిఎల్ టెక్నాలజీ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఐటిసి, అల్ట్రాటెక్ సిమెంట్స్, టెక్ మహీంద్రా, టాటా స్టీల్, విప్రో, టిసిఎస్, జెఎస్ డబ్ల్యూ స్టీల్, ఏసియన్ పెయింట్స్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ల్యాండ్‌మార్క్ కార్స్ తమ డీలర్‌షిప్ నెట్‌వర్క్‌కు ఎంఅండ్ఎంను కూడా చేర్చింది. దీంతో ఈ షేరు శుక్రవారం 12.53 శాతం పెరిగి రూ.815 వద్ద నిలిచింది. భారత్‌లో ఏఐ అభివృద్ధికి రిలయన్స్ ఇండస్ట్రీస్ న్విడియాతో భాగస్వామ్యం కుదుర్చుకొంది. రిలయన్స్ షేరు శుక్రవారం 0.78 శాతం పెరిగి రూ.2,451 వద్ద నిలిచింది. క్యాటరింగ్ కాంట్రాక్ట్‌ను రైల్వేలు ఐఆర్‌సిటిసికి అప్పగించాయి. ఐఆర్‌సిటిసి షేరు 2.50 శాతం పెరిగి రూ.724.90 వద్ద నిలిచింది.




## సెమీకండక్టర్ తయారీలోకి రిలయన్స్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 8:** బిలియనీర్ ముఖేష్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ సెమీకండక్టర్ తయారీలోకి అడుగుపెట్టనుంది. అందుకోసం ఇప్పటికే ప్రయత్నాలు ప్రారంభించినట్లు తెలుస్తోంది. రిలయన్స్ నిర్ణయంతో దేశీయంగా పెరుగుతున్న చిప్‌ల డిమాండ్‌ను, సరఫరా అవసరాలను తీర్చగలదని ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న ఇద్దరు వ్యక్తులు తెలిపారు. సెమీకండక్టర్ తయారీ కోసం టెక్నాలజీ సహకారంలో భాగంగా విదేశీ కంపెనీతో ప్రారంభ చర్చలు జరిపినట్లు ఒకరు పేర్కొన్నారు. ఈ రంగంలో పెట్టుబడులు పెట్టే ఉద్దేశం ఉన్నప్పటికీ, ఎప్పటిలోగా అనేది సంస్థ నిర్ణం తీసుకోలేదని, ఇంకా దీనిపై సరైన స్పష్టత కోసం కొంత సమయం పడుతుందన్నారు. ఈ వ్యవహారానికి సంబంధించి రిలయన్స్ సంస్థ అధికారికంగా స్పందించాల్సి ఉంది. భారత్‌ను ప్రపంచానికి సెమీకండక్టర్లను అందించే కేంద్రంగా మార్చాలని కోరుకుంటున్నట్లు భారత ప్రధానిమోడీ ఒక ప్రకటనలో చెప్పిన విషయంవిదితమే. 2021లో మొదటగా దీని కోసం ప్రభుత్వం చర్యలు మొదలు పెట్టినప్పటికీ సవాళ్లు ఎదురయ్యాయి. ఆ తర్వాత దేశీయ వేదాంత, తైవాన్‌కు చెందిన ఫాక్స్‌కాన్‌లు జాయింట్ వెంచర్ ఏర్పాటు చేసినప్పటికీ ఆ తర్వాత ఇది రద్దయింది. ప్రస్తుతానికి దేశంలో చిప్‌ల తయారీ కేంద్రాలు లేవు. ఒకవేళ రిలయన్స్ సంస్థ ఈ విభాగంలోకి అడుగుపెడితే టెలికం, ఎలక్ట్రానిక్ పరికరాల వ్యాపారాలను ప్రభావితం చేయగలదని, అనేక ప్రయోజనాలు ఉంటాయని పరిశ్రమ వర్గాలు పేర్కొన్నాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.